మెస్సీయా రాజ్య సువార్త సునాదములు

MESSIAH KINGDOM GOSPEL SONGS

మత్తయి సువార్త 24 : 14 → Mathews 24 : 14

ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను,

ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు

మీ హృదయములలో ప్రభువుని గూర్చి

పాడుచు కీర్తించుడి.

ఎఫేసీ 5 : 19 → కొలస్సీ 3 : 16 – 17

మెస్సీయా రాజ్య సువార్త సంఘము

ఏడిద - 533234

మండపేట మండలం, తూ || గో || జిల్లా

పాస్టర్. యస్. జోసఫ్

సెల్ : 9866704437



యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

ద్వితీయో 6 : 4 అపో. కా 10 : 36 మార్కు 12 : 29

దేవుడు ఒక్కడే, మధ్యవర్తియు ఒక్కడే. ఆయనే క్రీస్తు యేసు అను నరుడు.

ఈయన ద్వారానే అందరికీ విమోచన.

1 తిమోతి 2 : 5

నాకు ముందుగా ఎవరును లేరు, తర్వాత ఎవడును ఉండడు.

నేను నేనే యెహోవాను,

నేను తప్ప వేరొక రక్షకుడు లేడు.

ప్రకటించిన వాడను (తండ్రిని),

రక్షించిన వాడను (కుమారుడను)

గ్రహింపజేసిన వాడను (పరిశుద్ధాత్మను) నేనే.

(అనగా ఒక్కడే.. ముగ్గురు కాదు.)

యెషయా 43 : 10 – 12

మొదటి వాడను, కడపటి వాడను, జీవించు వాడను మృతుడ నైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై ఉన్నాను. (ఒక్కడే)

ప్రకటన 1 : 8, 18.

యేసుక్రీస్తు సర్వాధికారియైన దేవుడై ఉండి,

నిరంతరము స్తోత్రార్హుడై ఉన్నాడు.

రోమా 9 : 5.

మెస్సీయా రాజ్య సువార్త సునాదములు

పాటల పట్టిక

14. క్రీస్తు ఒక్కడే మహా గురువు

15. క్రొత్త జన్మ ద్వారా క్రొత్త రాజ్యము

16. కృపా కాలము తిరిగిరాని కాలము

గ

17. గురి కలిగి జీవించు

18. గెలిచింది యేసయ్య ప్రేమ

చ

19. చిత్ర చిత్రాల వాడే సాతాను

ధ

20. ధర్మశాస్త్రమందు దేవుడొక్కడే

21. దేవుని వాక్యము దీపమై యుండెను

న

22. నరరూపి ఆయెను

23. నల్ల దానినని చిన్న చూపులేలనయ్య

24. నా ప్రాణ ప్రియునిపై ఆనుకుని

25. నిన్ను విడువను ఎడబాయను

ప

26. పరిశుద్ధులకు ఒక్కసారే

27. పండుగలెందుకయ్యా

28. పాపులారా రండి

29. పేతురును యోహానును

బ

ప్రత్యేక పాటల పట్టిక

అ

ఆ

64. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త

ఇ

65. ఇదిగో దేవుని గొర్రెపిల్ల

66. ఇది రక్షణ కృపకాలం

67. ఇదిగో మీ రాజు ఏతెంచుచున్నాడు

68. ఇయ్యాల ఇంట్ల (ట్లో)

ఈ

69. ఈ లోకంలో జీవించెదను

70. ఈ స్తుతి నీకే

71. ఈ జీవితా ఈత

ఉ

72. ఉజ్జీవమునిమ్ము ఓ దేవా

73. ఉపవాస ప్రార్థనలో

ఎ

74. ఎవరైనా ఉన్నారా

75. ఎక్కడెక్కడో పుట్టి

76. ఎంతో అందమైన

77. ఎలాంటి వాడవైనా

78. ఎన్న శక్యము కాని

79. ఎంత మంచి నామం

80. ఎన్ని తలచినా

ఏ

81. ఏ సాటిలేని

82. ఏ పాపమెరుగని

83. ఏది నీ సాక్ష్యము

84. ఏ గుంపులో నుంటివో

85. ఏం చేసానయ్యా నీకోసం

ఒ

86. ఒక్కడే యేసు ఒక్కడే

ఓ

87. ఓ ... వధువు సంఘమా

88. ఓ సంఘమా సర్వాంగమా

89. ఓ తల్లి కన్ననూ

క

90. కలవంటిది

91. కళ్యాణం కమనీయం

92. కన్నీటి లోయలలో పోవునప్పుడెల్లా

93. కళ్ళు తెరిచి చూడు

94. కదలకుందువు

95. కల్వరి ప్రేమను

96. కల్వరి గిరిలోన

97. కాలం సమయం

98. క్రీస్తులో జీవించిన నాకు

99. క్రీస్తు రాకడ సమీపము

ధ

న

137. నిన్నే నిన్నే నే కొలుతునయ్యా
138. నిన్ను పోలిన వారెవ్వరు
139. నీ రాక సమీపమంచు
140. నీకంటే నమ్మదగిన
141. నీ వాక్యమే నన్ను బ్రతికించెను
142. నీకసాధ్యమైనది ఏముంది
143. నీ మందిరమై నేనుండగా
144. నీ నీడలోన నను దాచి
145. నీ కన్నా లోకాన
146. నీవు నాకు తోడుగా ఉంటే చాలును
147. నీతో సమమెవరు
148. నీ చిత్తం యేసునాథ
149. నీ చేతితో నన్ను పట్టుకో
150. నీవు చేసిన ఉపకారములకు
151. నీవుంటే నాకు చాలు యేసయ్య
152. నీ కృప లేని క్షణము
153. నీవు నా తోడు ఉన్నావయ్యా
154. నీ కొరకు సహనముతో
155. నూతన పరచుము దేవా
156. నే యేసుని వెలుగులో నడచెదను
157. నే యేసుని వెంబడింతునని
158. నే సాగెద యేసునితో
159. నేనంటే నీకెందుకో ఈ ప్రేమ

160. నేనెల్లప్పుడూ యేసయ్యను

ప

161. పరలోకము నా దేశము

162. పరదేశులమో ప్రియులారా

163. ప్రభువస్తే నీవెక్కడ ??

164. ప్రభు యేసు నా రక్షకా

165. ప్రకటింతును నీ సువార్తను

166. ప్రార్థనంటే దేవునితో

167. ప్రార్థన వలనే పయనము

168. పిల్లలను కన్నాడు

169. పిలుచుచున్నాడు

170. ప్రియా యేసు రాజును నే చూచిన

171. ప్రేమించేదన్ అధికముగా

172. పైలం కొడుకా

బ

173. బలమైన దేవుడు

174. బైబిలంటే తెలియాలి

భ

175. భయము లేదు దిగులు లేదు

176. భయము చెందకు భక్తుడా

మ

177. మహిమా స్వరూపి మన ప్రియ

178. మనసున్న మంచి దేవా

179. మంచి దేవుడు నా యేసయ్య

180. మంచి కాపరి మా ప్రభు యేసే

181. మహాఘనుడు మహోన్నతుడు

182. మార్పు చెందవా నీవు

183. మానవులందరూ ఒక్కటేనని

184. మెనే మెనే టెకేల్ ఉఫార్సీన్

185. మేలు చేయక నీవు ఉండలేవయ్యా

య

186. యవ్వనులారా నవ యవ్వన

187. యేసయ్య మాట జీవపు ఊట

188. యేసే నా పరిహారి

189. యేసు పరిశుద్ధ నామమునకు

190. యేసు మాతో నీవుండగా

191. యేసయ్య నీ నామము

192. యేసుతో ఠీవిగాను పోదుమా

193. యేసు లేనిదే నడువలేను

194. యేసయ్య నామం ప్రీతి గల నామం

195. యేసు సిలువను మోసి బ్రతుకుదున్

196. యేసయ్యా నా బలమా

197. యేసునందే రక్షణ మనకు

198. యేసుని పోలిన జీవితమే చాలు

199. యేసుని రాకడలో
200. యేసుని నామము నాకున్నది
201. యేసూ త్వరలో వచ్చుచుండె
202. యేసుప్రభూ నాకాశ్రయదుర్గము
203. యేసూ నీ కార్యములు ఎంతో గొప్పవి
204. యేసూ నీవే కావాలయ్యా
205. యేసు రాజుగా వచ్చుచున్నాడు
206. యుగములు మారిన జగమే మారిన
207. యుద్ధము యేసయ్యదే

ర

208. రమ్మూ నీ తరుణమిదే
209. రంగుల లోకం మాయ ప్రపంచం
210. రండి రండి యేసుని యొద్దకు
211. రాకడ సమయంలో
212. రాజా నీ సన్నిధిలోనే ఉంటానయ్య
213. రెండే రెండు మార్గాలు
214. రేయింబవళ్ళలో వెళ్లేటి త్రోవలో
215. రేయి పగలు నీ పాద సేవే

ల

216. లోయలెల్లా పూడ్చబడాలి
217. లోకమిడిచిన నిన్ను వెలివేసిన

వ

218. వస్తాడు వస్తాడు రాజ్యమేలగా
219. వాడిపోక ముందే నన్ను వాడుకో
220. వాదములేల అందరికీ దైవము
221. వినుమా సువార్తను
222. విడువని దేవుడ నీవే
223. వెండి బంగారాలకన్న మిన్న
224. వెళ్ళెదం శ్రేష్ట దేశం నిజము
225. వేకువనే లేచి యేసయ్య
226. వేటగాని ఊరిలో నుండి

శ

227. శక్తి చేత కాదనెను
228. శిలనైన నన్ను శిల్పివై
229. శ్రేష్టమైన నామం

స

230. సమర్పణ చేయుము ప్రభువునకు
231. సదాకాలము ఉన్నానని
232. సజీవుడేసుని రక్తములో
233. సర్వ కృపా నిధియైన ప్రభువా
234. సజీవమైన రాళ్లు
235. సర్వశక్తుడైన యేసు నాతో ఉండగా
236. సమయమిదే సమయమిదే
237. సర్వచిత్తంబు నీదేనయ్యా

హ

పల్లవులు

మెస్సీయా రాజ్య సువార్త సునాదములు

50 పాటల రచన, స్వరకల్పన: పాస్టర్ యస్. జోసఫ్

గానం : జె. షారోన్ రోజ్, యస్. దివ్య దర్శిని

సంగీతం : హోపీ జోసఫ్

1

యోహాను 4 : 24

ప : ఆరాధింతుము ప్రభు యేసువా - ఆనందింతుము క్రీస్తు ప్రభువా
అనుదినము అనుక్షణము - ఆత్మతో స్తుతియింతుమ్ ఓ దేవా

1. సర్వాధికారి నీవేనయా - సత్యస్వరూపి నీవేనయా
సకలైశ్వర్యము శాంతి సముద్రము - సదాకాలము నీవేనయా
||ఆరా ||

2. నిన్ను పోలిన వారెవరూ - నీకు సాటియు లేరెవరూ
నిరంతరము నిత్య జీవము - నిత్యుడగు తండ్రివి నీవేనయా
||ఆరా ||

3. పాపికి ఆశ్రయం నీవేనయా – ప్రాణదానము నీదేనయా
పునరుత్థానము పరలోకమార్గము - పరిశుద్ధాత్మ నీవేగదా
||ఆరా ||

2

హెబ్రీ 7 : 3 ; ప్రకటన 1 : 8

ప : ఆదియు అంతము లేని వాడా - అన్ని కాలములలో నున్నవాడా
ఆరాధింతుమ్ నీ ఘననామమున్ - అద్వితీయా ఓ మహాదేవా

1. ధర పరములలో నివసించువాడా - ధరణికి నీవే ఏతెంచినావా
దీనులకు దయ చూపించినావా - దోషములన్నియు బాపినావా

||ఆది||

2. పవిత్ర యెదలో నివసించువాడా - పాపులెల్లరిని క్షమియించినావా
పదివేలలో అతి సుందరుడా - ప్రస్తుతింతుమ్ నీ ఘన నామమున్

||ఆది||

3. రానైయుంటివి ఓ యేసు దేవా - రక్షణ నిచ్చి నడిపించినవా
రంజింప జేయుము నీ రాకకై - నీ రాజ్యము మా కోసగుమయా

||ఆది||

3

హెబ్రీ 2 : 7-11

ప : అసమాన దివ్య పురుషుడు
ఆదరించు మహాపురుషుడు

1 . కడుదీనుడై భువికి వచ్చినాడు - కడుపేదగా పెంచబడినవాడు
కల్వరిగిరిపైన ఉంచబడినవాడు – కరుణామయుడుగా
ఎంచబడినవాడు

||అసమాన||

2 . పాఠశాల విద్య అసలు లేనివాడు - పండితులందరినో ఓడించినాడు

పలువురిలో పాపిగా కనబడినాడు - పరిశుద్ధుడు పరమాత్ముడు
మహాపురుషుడు

||అసమాన||

3. ఏ ఘనతా ఏ సైన్యము లేనివాడు - ఎందరినో రాజులనొణకించినాడు
ఎన్నుకొని నమ్ముకొనుము నిజ దేవుడు - యేసుక్రీస్తే ఆ మహా దివ్య
పురుషుడు

||అసమాన||

4

యోహాను 1 : 1,4

ప : ఆదియందు వాక్యమైయున్నవాడు
అందరికీ రక్షకుడై వచ్చినాడు

1 . ఆద్యంత రహితుండు - ఆత్మ స్వరూపుండు
అఖిల జగమందుండు - ఓంకార రూపుండు
ఆలోచనకర్త - ఆశ్చర్యకరుడు - అరుదించే బలికై - ప్రభు యేసుడు

||ఆది||

2. వేదాల యందు - మరుగైయున్నవాడు - పాత నిబంధన యందు
ఉన్నవాడు అనువాడు - క్రొత్త నిబంధన యందు - శరీరధారియై –
మృతి నొంది తిరిగి లేచె క్రీస్తు యేసుడు

||ఆది||

3. సర్వ సృష్టినంతటిని కలుగజేసినవాడు – సర్వలోకమంతటను
పూజింపబడువాడు తండ్రి కుమారా - పరిశుద్ధాత్మ యేసుడే
యేసుక్రీస్తు నామమందే గొప్ప రక్షణ

||ఆది||

5

అపో.కా 2 : 1-4

ప : ఆది సంఘదినము పెంతెకోస్తు - ఆత్మతో నింపెను యేసుక్రీస్తు
అన్యభాషలుండెను - ఆ దినము – ఆనందముండెను అనుదినము
హల్లెలూయ - హల్లెలూయ-హల్లెలూయ (2 సార్లు)

1. బండ మీద కట్టబడెను ఆది సంఘము - భలే భలే బలపడెను ఆ సంఘము - బలముగా నిలబడెను శ్రమలో సంఘము - భద్రముగా స్థిరపడెను క్రీస్తు సంఘము

||ఆది||

2. యేసుక్రీస్తు సంఘమే ఆది సంఘము - అంత్యక్రీస్తు సంఘమే త్రిత్వ సంఘము - యేసుక్రీస్తు నామములో ఆది సంఘము - బాప్తీస్మమిచ్చె చూడు - అసలు సంఘము

||ఆది||

3. ఆది సంఘమే వధువు సంఘము - అపొస్తుల బోధలో ఎదుగు సంఘము - అత్యాసక్తితో ప్రార్థించు సంఘము - ఆత్మ విశ్వాసముతో సాగు సంఘము

||ఆది||

6

కీర్తన 81 : 7

ప : ఆపత్కాలమందు దేవుడు ఉత్తరమిచ్చును
అంత్య కాలమందు నీకు తోడై యుండును
ఉత్తరమిచ్చును ప్రభువు తోడైయుండును
యేసుక్రీస్తు నామమున మొఱ్ఱపెట్టగా

1. ఆదరించే దేవుడు దీనులందరినీ - ఆదుకొనే ప్రభువని నమ్మి
సాగుమా - దీనులందరిని దేవుడు పైకెత్తువాడూ
నమ్మి సాగుమా - ప్రభువు ప్రేమగలవాడు

||ఆపత్కాల||

2. అక్రమము విస్తరించి ప్రేమ చల్లారెన్ - అపవాది శోధనలు
అధికమాయెను - ప్రేమ చల్లారెన్ మొదటి ప్రేమ చల్లారెన్
మెలకువతో ప్రార్థించి సాగు సంఘమా

||ఆపత్కాల||

7

ప : ఇది యేసయ్య వలన కలిగిన కార్యం
మన కన్నులకెంతో ఆశ్చర్యం
మనమవుననిగానీ కాదని గానీ చెప్పజాలని ఘనకార్యం

1. ఎలియాజరే వచ్చాడు - వస్తువులెన్నో తెచ్చాడు
రిబ్కాకన్నీ ఇచ్చాడు - సిద్ధపరచుకొని వెళ్ళాడు

||ఇది||

2. (వధువా) నీవు వెళ్తావా – (వరుడు) ఎదురు చూస్తున్నాడు

ఇది వధువు సంఘు సాదృశ్యం - ఇంకెందుకు మరి ఆలస్యం

||ఇది||

8

నిర్గమ 3 : 14 ; యెషయా 7 : 14

ప : ఉన్నవాడను అనువాడను-మీకు తోడైయున్నవాడను

1. ఆదియు అంతమునైయున్నవాడను - నిన్న నేడు ఒకేరీతి ఉన్నవాడను - స్వస్థపరచు యెహోవానై యున్నవాడను - రక్షణిచ్చు - యేసుక్రీస్తునైనవాడను

||ఉన్న||

2. నేనే ఆయనని నమ్మనివారు - పాపములోనే యుండి చనిపోవుదురు - నేను తప్ప వేరొక దేవుడు లేడు - నన్ను పోలినవాడుఎవడును లేడు

||ఉన్న||

3. గర్భమందు రూపించిన వాడను నేనే - పాపులకై రక్తమిచ్చినవాడను నేనే - వరుడుగా సంఘముకై వచ్చువాడను రారాజై భూలోకమునేలువాడను

||ఉన్న||

9

లూకా 10 : 33-37

ప : ఎంత జాలి యేసయ్యా - నీకెంత జాలి నాపైన

వివరించగలనా నీదు ప్రేమ - నే తీర్చగలనా నీ ఋణము

యేసయ్యా నా మెస్సయ్యా (2 సార్లు)

1 . నా శోధన కాలములో - నా రోదన సమయములో
నా తల్లిదండ్రులు మరచినను నా బంధుమిత్రులు విడిచినను
నా ప్రక్కనే ఉండి నన్నోదార్చి నా - యేసయ్యా నా తండ్రివయ్యా
॥ఎంత॥

2. నా శ్రమల కాలములో నా పోరాట సమయములో
సాతాను నన్ను శోధించినను - శత్రువులు నన్ను ద్వేషించినను
నా ప్రక్కనే ఉండి నను కాపాడిన యేసయ్యా నా రక్షకా ॥ఎంత॥

10

(1 కొరింథీ 15:55)

ప : ఓ మరణమా నీ ముల్లెక్కడ-ఓ మరణమా నీ విజయమెక్కడ
నీ ముల్లు కోపము నీ ముల్లు శాపము-నీ ముల్లు పాపమే - ఓ మరణమా

1. నరులందరిని నీవు నడిపించితివి - నరజాతిని పాపముకై లోబరచితివి
నరులకు తోడుగా దేవుడొచ్చెను - నరరూపిగా బలియై నీ ముల్లు విరిచెను
||ఓ మరణమా॥

2. ప్రభుయేసే నీ ముల్లు విరిచి గెలిచెను - పాప మరణముల్ జయించి తిరిగిలేచెను - పరిశుద్ధుడు ప్రేమతో నరుని పిలిచెను - పాపులందరికీ నిత్య జీవమిచ్చెను

||ఓ మరణమా॥

3. అందరికీ యేసుక్రీస్తు దేవుడొక్కడే - అన్నిటికి యేసుక్రీస్తు నామమొక్కటే అంతటికాధారం విశ్వాసమొక్కటే - అది అపొస్తులుల బోధ ఒక్కటే

॥ఓ మరణమా||

11

పరమగీతం 2 : 2

ప : ఓ పావురపు సంఘుమా ఎక్కడున్నావే
బలురక్కసి చెట్లమధ్య చిక్కుకున్నావా
ప్రభు యేసుక్రీస్తు రాకడకై సిద్ధపడితివా

1. వల్లీ పద్మమై నీవు ఎదుగుచుంటివే - క్రీస్తు స్వరూపమై నీవు సాగుచుంటివా

॥ఓ పావురపు॥

2. నీ కొరకే క్రీస్తు తన ప్రాణమిచ్చెనే - త్యాగముతో క్రీస్తునే హత్తుకొంటివా

3. మాదిరిగా క్రీస్తు ఎన్నో శ్రమలు పొందెనే - ఓర్పుతో ప్రార్థించి ప్రేమింతువా

॥ఓ పావురపు॥

4. అంత్యకాల గురుతులెన్నో జరుగుచుండెనే - పరిశుద్ధాత్మ బలముతో సిద్ధపడితివా

॥ఓ పావురపు॥

12

మార్కు 1 : 15

ప :   కాలము సంపూర్ణమైనది - రాజ్యము సమీపమైనది

మారు మనస్సు పొందుటకై - సువార్తను నమ్ముడి

1. పరలోకరాజ్యము శాశ్వతము - పరలోకదేవుడు స్థాపించును

భూలోకరాజ్యముల్ గతియించును-గతియించును అతిత్వరితముగా

||కాలము||

2. శక్తితో వచ్చును ఆ రాజ్యము - శక్తి గల దేవుడు పాలించును

మాటల మూటలు ఈ రాజ్యముల్ మాయమగును అతి త్వరితముగా

||కాలము||

3. నీతి సమాధాన ఆనందము - ఆ రాజ్యమునకే ఆధారము

రాజులరాజు ప్రభుయేసుక్రీస్తు - పాలించును పరిపాలించును

||కాలము||

13

కీర్తన 66:1-6

ప : కార్యము నీదయ్యా. జగమంతా నీదయ్యా

విశ్వాసం మాదయ్యా - నీకసాధ్యమేదియు లేదయ్యా

1. నీవే మాకు ఆధారం - మోసావు మా భారం

నీవుంటే చాలును - చేరెదము ఆ తీరం

||కార్యము||

2 సాగరాలే పొంగినా - భయమేమి లేదులే

మాట సెలవిచ్చినా – అణగి పోవునన్నియు

||కార్యము||

3. రాజ్యాలే కదలినా - భక్తి పరుడు కదలడులే

యుద్ధాలే రేగినా - దిగివచ్చును మెస్సీయా

||కార్యము||

4. యేసు క్రీస్తు ప్రభువా – రక్షణాకాధారమా

పరిశుద్ధులంతా - మహిమలో చేరుదుమా

||కార్యము||

14

మత్తయి 23 : 10

ప : క్రీస్తు ఒక్కడే మహాగురువు - లేరెవరు సహా గురువు

అ: ప: అసతోమా సద్గమయా తమసోమా జ్యోతిర్గమయా

తమసోమా జ్యోతిర్గమయా-మృత్యోర్మా అమృతంగమయా

1. భూలోకములో గురువులని - పిలువబడిన వీరులందరు

సిలువయాగమైన క్రీస్తు ప్రభువుకు - సమము కాలేరు వీరెవరు

||అసతోమా||

2. వేదముల యందు స్థిరపడిన - వేదనల యందు మరణించిన

మృతిని గెల్చిన క్రీస్తు యేసుకు - సమము కాలేరు వేరవరూ

||అసతోమా||

3. పాపులందరికి రక్తమిచ్చిన - నమ్ము వారందరికి జీవమిచ్చిన

పరిశుద్ధుడైన క్రీస్తు గురువుకు - సమము కాలేరు నరులెవరు

||అసతోమా||

15

యోహాను 3 : 3-5

ప :   క్రొత్త జన్మ ద్వారా క్రొత్త రాజ్యము
క్రీస్తు యేసు ద్వారా నిత్య జీవము

1. పాప జన్మ ద్వారా అగ్నిగుండము - క్రీస్తు యేసు నిన్ను తప్పించు గండము
అగ్నిగుండము అదే మహాగండము - క్రొత్త జన్మ నిన్ను తప్పించు గండము
||క్రొత్త||

2. క్రీస్తు యేసు ద్వారా క్రొత్త జన్మము - సిల్వ రక్తం ద్వారా శుద్ధ జన్మము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము - క్రొత్త సృష్టిగా చేయు పవిత్ర రక్తము
||క్రొత్త||

6

2 పేతురు 3 : 8-13

ప :   కృపాకాలము తిరిగిరాని కాలము
అంత్య కాలము అంతమయ్యే కాలము - అన్నీ గతించి పోయేకాలము

1. క్రీస్తురాకడ త్వరలో వచ్చు కాలము - క్రీస్తు విరోధుల్ చెలరేగు కాలము
అన్నీ గతించి పోయే కాలము
||కృపా||

2. అక్రమము విస్తరించే అంత్యకాలము - అన్యాయము అవతరించే అంధకారము
అన్నీ నశించి పోయే కాలము
||కృపా||

3. పరిశుద్ధులు సిద్ధపడే చివరి కాలము - ప్రార్థనలో పోరాడే యుద్ధ కాలము
అన్నీ లయమై కాలి పోయే కాలము

॥కృపా॥

4. సత్య వాక్యమును విడిచే భ్రష్ట కాలము - కల్పనా కథల వైపు తిరుగు కాలము
అన్ని గతించి పోయేకాలము

॥కృపా॥

17

ఫిలిప్పీ 3 : 13-14

ప : గురి కలిగి జీవించు - గురి యొద్దకు పరుగెత్తు
గురిలేని జీవితము -వ్యర్థమే వ్యర్థము

1. గురిలేని జీవితము - దరిచేరని ప్రయాణము - ఉరి కొరకే ప్రయాసము
వ్యర్థమే వ్యర్థము - దరి చేర్చే నావికుడు - యేసు నాథుడుండగా
ధైర్యముతో సాగుమా - ధన్య మార్గమందునా

॥గురి॥

2. గురి కల్గిన జీవితము - బరిలోన పోరాటం - పరలోక ప్రయాణమే
ధన్యమే ధన్యము - ధరయందు శ్రమలందు - జయక్రీస్తు ఉండగా
మరణ భీతి లేకుండా - పందెములో పోరాడు

॥గురి॥

3. పరిశుద్ధ దేవుడు – ప్రభు యేసు రక్షకుడు - ప్రాణమిచ్చె మనకొరకై
నిత్యజీవమిచ్చుటకు వెనుదిరకు వెనుదిరకు - వెంట యేసు ఉండగా
జెట్టియైన సైనికుడా - పరిగిడుతూ పోరాడు

||గురి||

4. అంధకార శక్తులు - ఆవరించుచుండగా - ఆవేదన చెందుచు

అలమటించుచుండగా - భయపడకు భయపడకు -యేసు నీకు తోడుండా

దిగులెందుకు విశ్వాసీ - నడుపును పరిశుద్ధాత్మా

||గురి||

18

రోమా 5 : 8 & 8 : 1-2

ప : గెలిచింది యేసయ్య ప్రేమా - ఓడింది సాతాను సేన

జయ జెండా ఎత్తింది ప్రేమా - సిలువ సిలువని అరిచింది సేనా

1. పాపమును ఎదిరించి - పాపిని క్షమియించి

పుణ్యులుగా చేసింది ప్రేమా - ధన్యులుగా మార్చింది ప్రేమా

క్రీస్తు భక్తుల లో చేర్చింది ప్రేమా

||గెలిచింది||

2. లోకాన్ని ప్రేమించి - మరణాన్ని మింగేసి

జీవాన్ని తెచ్చింది ప్రేమా - నిత్యజీవాన్ని ఇచ్చింది ప్రేమా

ఆత్మ శక్తితో నింపింది ప్రేమా

||గెలిచింది||

3. దేవుడొక్కడేనని తెలిపి - నామమొక్కటేనని తెలిపి

సత్యాన్ని నేర్పింది ప్రేమా - యేసు నామమే దిక్కంది ప్రేమా

పరలోకమే గొప్పంది ప్రేమా

||గెలిచింది||

19

2 కొరింథీ 2 : 11,14 ;రోమా 16 : 20

ప : చిత్రా చిత్రాల వాడే సాతాను ఎంతో తంత్రాల వాడే

1. ఏదెనుకు వచ్చాడమ్మా - సర్పరూపం దాల్చాడమ్మా
   మాయమాటలు చెప్పాడమ్మా - నారి మనస్సు మార్చాడమ్మా
   చెట్టు ఫలము తినిపించెను - దైవ చిత్తమంతా చెడగొట్టెను

॥చిత్ర॥

2. సంఘానికి వచ్చాడమ్మా - సంస్థ రూపం దాల్చాడమ్మా
   బోధకులను మాయచేసి - డబ్బుకు దాసులు చేసాడమ్మా
   ఆచారములు నేర్పించెను - దైవవాక్యమును మరిపించెను

॥చిత్ర॥

3. లోకానికి వచ్చాడమ్మా - దేవత రూపం దాల్చాడమ్మా
   లోకులకు దర్శనమిచ్చి - విగ్రహపూజలు నేర్పాడమ్మా
   పండుగలెన్నో అలవర్చెను - సర్వలోకమును మోసగించెను

॥చిత్ర॥

4. అంత్యకాలమొచ్చిందమ్మా - లోకం అంతమవుతుందమ్మా
   దేవుడెవరో తెలుసుకొని - నమ్ముకుంటే మంచిదమ్మా
   యేసుక్రీస్తు గొప్ప దేవుడు - సాతానును ఓడించినాడు

॥చిత్ర॥

20

మార్కు 12 : 29 లూకా 10 : 25

ప : ధర్మశాస్త్రమందు దేవుడొక్కడే - ప్రధానమైన ఆజ్ఞ దేవుడొక్కడే
పూర్ణ ఆత్మతో పూర్ణ మనస్సుతో - పూర్ణ హృదయముతో - సేవింతుము

1. ధర్మశాస్త్రమందు దేవుడొక్కడే - రెండవ ఆజ్ఞ ప్రేమ ఒక్కటే
నిన్నువలె నీ పొరుగువారిని - ప్రేమించుము ఆదరించుము

||ధర్మ||

2. ధర్మశాస్త్రమంతయు నెరవేర్చుటకు - ఆ ప్రభువే లోకమునకు అరుదెంచెను
ప్రేమించెను ప్రాణమిచ్చెను - రక్షణిచ్చెను జీవమిచ్చెను

||ధర్మ||

3. పరమందు నివసించిన యెహోవాయే - ధరయందు నరుడాయెను
యేసుక్రీస్తుగా - పాపమంతయు కడిగి వేసెను - పరలోకవాసులుగా
సిద్ధపరచెను

||ధర్మ||

21

కీర్తనలు 119 : 105

ప : దేవుని వాక్యము దీపమైయుండెను
దినదినము సాగుము వాక్య వెలుగులో

1. అంధకార ఘడియలలో - అంత్యకాల దినములలో
అందుకో జీవ వాక్యమును - ఆదుకొనును అనుదినము

॥దేవుని॥

2. ఎదుగుము యేసుప్రేమలో - సాగుము సత్యమార్గములో
యేసుక్రీస్తే నిజదైవము-రక్షకుడుగా వెలసెను

॥దేవుని॥

22

1 తిమోతి 3 : 16

ప : నరరూపియాయెను సర్వాధికారియు - నరజాతికెల్లను రక్షకుడాయెను

1. సృష్టికర్త ఆయనే - యెహోవా ఆయనే
   యేసుక్రీస్తు నామమున – రక్షకుడాయెను

||నర||

2. దేవుడు ఒక్కడే - విశ్వాసమొక్కటే
   యేసుక్రీస్తు నామమున – బాప్తీస్మమొక్కటే

||నర||

3. రక్తమును కార్చెను - ఋణమంతయు తీర్చెను
   పాపమును చంపెను - మరణమును మ్రింగెను

||నర||

4. మార్గము ఆయనే - సత్యము ఆయనే
   యేసుక్రీస్తు తప్ప వేరే - దేవుడు లేడులే

||నర||

23

పరమగీతం 1 : 6 & 5 : 10

ప : నల్లదానినని చిన్న చూపులేలనయ్యా
ఎండ తగిలి నేను నల్లగా మారిపోతినయ్య
క్రీస్తు కొరకు నేను వింతగా నలిగిపోతినయ్య

1. నా ప్రియ యేసయ్య కరుణించాడు - నన్నెంతగానో ప్రేమించాడు
నన్ను విడువను అన్నాడు - తోడుగ ఉంటా నన్నాడు.

||నల్ల||

2. ధవళవర్ణుడు రత్నవర్ణుడు - నా ప్రియ యేసయ్య రక్తమిచ్చాడు
పదివేల మందిలో గుర్తింపవచ్చును - మరణించి తిరిగి లేచినవాడు

||నల్ల||

3. గ్రుడ్డివారిని, కుంటివారిని, మూగవారిని ఆదరిస్తాడు
చెవిటి వారినైన విడువడు తోడుగ ఉంటానన్నాడు

||నల్ల||

4. దూషకులైన హింసకులైన - పాపాత్ములైన క్షమియిస్తాడు
దోషమంతా కడిగివేస్తాడు - శుద్ధిచేసి వాడుకుంటాడు

||నల్ల||

24

పరమగీతం 8 : 5

ప : నా ప్రాణ ప్రియునిపై ఆనుకొని - అరణ్య మార్గమున పయనింతును
ఆహా..హా అనందమే - శ్రమల జీవితం ఆనందమే

1. క్రైస్తవ జీవితం ముళ్ళ బాటే - ఆ బాటలో నాకు ఆనందమే.
క్రీస్తేసు పయనించె ఆ బాటలో - పయనింతువా ఓ నిజ క్రైస్తవా

||ఆహా..హా ||

2. అరణ్య మార్గము ఈ లోకమే - అవమానాలెన్నో మన కోసమే
ప్రభుయేసు పయనించే ఆ బాటలో - పయనింతువా ఓ నిజ సంఘమా

||ఆహా..హా ||

3. శ్రమలు నిందలు ఆనందమే - విశ్వాస యాత్ర నా భాగ్యమే

ప్రభుయేసు నామములో నా రక్షణే - పరలోక స్వాస్థ్యము నా స్వంతమే

||ఆహా..హా ||

25

హెబ్రీ 13 : 5-6

ప : నిన్ను విడువను- ఎడబాయను -ఏ మాత్రము ఎప్పుడైనను

హల్లెలూయ (4 సార్లు)

1. పాపభారము మోయువారలు - మారు మనస్సు పొందరండని

పలికినావు – యేసుదేవా – పిలిచినావా - నన్ను జూచి

||నిన్ను||

2. కరువైనను కలతైనను – కష్టమైనను నిన్ను మరువను

పలికినావు – యేసుదేవా – పిలిచినావు - నన్ను జూచి

||నిన్ను||

3. నేను త్వరగా వచ్చుచున్నాను - మీరు త్వరగా సిద్ధపడుడని

పలికినావు – యేసుదేవా – పిలిచినావు - నన్ను జూచి

||నిన్ను||

26

యూదా 1 : 3

ప : పరిశుద్ధులకు ఒక్కసారే - అప్పగింపబడిన బోధకు నిలువుడి

ప్రార్థించుడి పోరాడుడి - ఈ సత్య పునాదిపై - మీరు నిలువుడి

1. అపొస్తలు ప్రవక్తలు - ఆత్మతో వేసిరి గొప్ప పునాది
వేయబడినది తప్ప వేరొకటి లేదు - ఈ పునాది ప్రభువైన యేసుక్రీస్తే

||పరి||

2. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయి - పెంతెకోస్తు దినమున తలరాయి
అపొస్తుల బోధలో సాగుమోయి - అదియే అందరికీ గీటురాయి

||పరి||

3. సత్యబోధ నెంతమాత్రం అమ్మివేయకు - సొమ్ము కొరకు త్రిత్వబోధలో
నిలువకు - మతశాఖ సంస్థలకు మద్దతివ్వకు - మేల్కొని లోబడుము
లేఖనాలకు

||పరి||

27

గలతీ 4 : 10

ప : పండుగలెందుకయ్యా - మీకంతా దండగేనయ్యా
పండుగ జేస్తే - పరలోకానికి పోయేదే లేదయ్యా

1. పండుగలెన్నో చేస్తారు - పాపాలెన్నో చేస్తారు
ప్రాణాలెన్నో తీస్తారు - పతనానికి గురియవుతారయ్యా

||పండుగ||

2. క్రిస్మస్ పండుగ ఎక్కడిదయ్యా - దసరా పండుగ ఎక్కడిదయ్యా
చందాలడుగుటకేనయ్యా - శాపము పొందెదవో అయ్యా

||పండుగ||

3. ఈస్టర్ ఎందుకయ్యా - సంక్రాంతి ఎందుకయ్యా
విసవిసలాడకుమయ్యా - ముసలం ముందుందయ్యా

||పండుగ||

4. గుడ్ ఫ్రైడే ఎక్కడిదయ్యా - దీపావళి ఎక్కడిదయ్యా
ఒళ్ళు కాల్చుకోకయ్యా – ఆత్మదీపమార్పకుమయ్యా

||పండుగ||

5. పరలోకానికి పోవాలంటే - మార్గము ఒకటే ఉందయ్యా
యేసుక్రీస్తు నిజదేవుడయా - నమ్మి రక్షణ పొందుమయా

||పండుగ||

6. కులమత బేధములేదయ్యా - పేదసాదలని లేదయ్యా
పాపము అందరికుందయ్యా - రక్తము ఇచ్చెను యేసయ్యా

||పండుగ||

28

మత్తయి 11 : 28

ప : పాపులారా రండి - పరిశుద్ధులుకండి
ప్రభుయేసు రక్తము - శుద్ధి చేయునండి

1. మారుమనస్సు పొందుడి బాప్తీస్మము పొందుడి - యేసుక్రీస్తు నామమందున
ఇదే గొప్ప రక్షణ వేరే మార్గము లేదుగా
తరుణమిదే రమ్ము ఓ సోదరా - సిద్ధపడి రమ్ము ఓ సోదరి

||పాపు||

2. ఆత్మను పొందుడి దీవెన నొందుడి - ఫలములను ఫలియించుడి
పరిశుద్ధులుగా ప్రవర్తించుడి
బుద్ధి కలిగి సిద్ధపడు ఓ సోదరా - శ్రద్ధకలిగి సిద్దపడు ఓ సోదరీ

||పాపు||

3. అంత్యకాలమండి ఆపత్కాలమండి - అన్నిటికి అంతమండి
గురుతులన్నియు నెరవేరుచుండెను
క్రీస్తురాక సమయమిదే ఓ సోదరా - ఎత్తబడు సమయమిదే ఓ సోదరీ

||పాపు||

29

మత్తయి 17 : 1-5

ప : పేతురును యోహానును యాకోబును
వెంటబెట్టుకొనెను ప్రభు యేసు

1. ప్రార్ధన చేయుటకు ఒక కొండయెక్కెను - ప్రార్ధించుచుండగా ముఖము మారెను
వస్త్రములు వెలుగు వలె ప్రకాశించెను - అతి తెల్లగ ధగధగ మెరిసెను

|| పేతురు||

2. మహిమతో వచ్చిరి మోషే ఏలియా - మాట్లాడుచుండిరి ప్రభుయేసుతో
మేల్కొని గాంచిరి ఉన్న శిష్యులు - మహిమ దర్శనమునకు
ఆశ్చర్యమొందెను

||పేతురు||

3. తెలియక మాట్లాడెను యేసు శిష్యుడు - తెలియజేయుటకు మేఘమొకటి
కమ్మెను - మేఘ స్తంభమై మేఘరూఢుడై - మహిమరూపుడై యేసు
మాట్లాడెను

|| పేతురు||

30

అపొ.కా 2 : 42

ప : బోధయే అపొస్తుల బోధ - సహవాసమే అపొస్తుల సహవాసము
పునాదియే అపొస్తుల పునాదియే - పోరాటమే అపొస్తుల పోరాటము

1. మారుమనస్సు పొందుకొని - పాపక్షమాపణ నిమిత్తము
   యేసుక్రీస్తు నామమున ముంచబడుటయే బాప్తీస్మము

॥బోధ॥

2. ఒక్కడే గదా దేవుడు - త్రిత్వమే గదా మోసము
   తండ్రి కుమార పరిశుద్ధాత్మయే - ప్రభువైన యేసుక్రీస్తు గదా

॥బోధ||

3. కుమారుని ఒప్పుకొనుటయే - తండ్రిని ఒప్పుకొనుట గదా
   యేసుక్రీస్తును ఎరుగుటయే - యెహోవాను ఎరుగుటయే గదా

॥బోధ॥

4. అపొస్తుల బోధనంగీకరించుటయే - క్రీస్తు బోధలో నిలిచియుండుట గదా
   సర్వసత్యమువారికే తెలియబడెను - అందుకే అపొస్తుల బోధ వినుమా

॥బోధ॥

31

యెషయా 45 : 22

ప : భూదిగంతముల నివాసులారా - నాపైపు చూచి రక్షణ పొందుడి

అ: ప: దేవుడను నేనే - మరి ఏ దేవుడు లేడు - నీతిపరుడను –
రక్షించువాడను

1. నాకు ముందుగా మరి ఏ దేవుడు లేడు - నా తరువాత ఇంకెవ్వరును లేరు
మొదటివాడను కడపటి వాడను - మరణించి లేచి జీవించువాడను

||దేవుడను||

2. ఇమ్మానుయేలునై తోడుగా వచ్చితిని - కన్యక గర్భాన శరీరం దాల్చితిని
ప్రకటించు తండ్రిని రక్షించు కుమారుడను - గ్రహింపజేయు పరిశుద్ధాత్మను నేనే

||దేవుడను||

3. పాపుల రక్షణకై గొర్రెపిల్లగా వచ్చితిని - సిలువయాగముకై నేను దీనుడనైతిని
తండ్రిలేడు తల్లిలేదు - వంశావళి లేని అల్ఫా ఓమెగను

||దేవుడను||

4. నా నామము ప్రభువైన యేసుక్రీస్తు - ఈ నామము నందు తప్ప రక్షణలేదు
నా నామమున ప్రతివాడు వంగవలెను - నా నామమున బాప్తీస్మము పొందవలెను

||దేవుడను||

32

కీర్తన 81 : 1 - 2

ప : మనకు బలమైయున్న మన దేవునికి – ఆనంద గానము చేయుడి
మనకు చేసిన గొప్ప కార్యములను బట్టి – ఉత్సాహ ధ్వనిని చేయుడి
కీర్తన ఎత్తుడి గిలక తప్పెట పట్టుడి - స్వరమండల సితార వాయించుడి

1. భక్తులు కూడుకొను సమాజములో - భూరధ్వనితో స్తోత్రగీతము పాడుడి
సీయోను జనులు యేసురాజును బట్టి – ఆనంద గానము చేసెదరు

॥మనకు॥

2. యౌవనులు కన్యలు వృద్ధులు బాలురు - ఎల్లప్పుడు ప్రభు నామమును
స్తుతియించుడి - సీయోను జనులు యేసురాజును బట్టి - ఆనంద గానము
చేసెదరు

॥మనకు॥

3. యేసుక్రీస్తు మహాదేవుడు - ప్రతివాని మోకాలు వంగితీరును
దేవతలందరు వట్టి విగ్రహములే - యేసుక్రీస్తు సాటిలేని మహాదేవుడు

॥మనకు॥

33

కీర్తనలు 21 : 5

ప : మహోన్నతమైన నాథుడా - యేసుక్రీస్తు దేవుడా
భూలోకమును నీ మాట ద్వారా - నిర్మించిన నాయకా

1. నీవే మా నాయకుడవు - మమ్ము నెప్పుడెడబాయవు
నీ స్వాస్థ్యమైన మమ్మున్ - ఆదరించి బ్రోవుమా

||మహో॥

2. సిలువపై కార్చిన రక్తము - హృదయాలు శుద్ధి చేయును
సిలువ ప్రేమ గొప్పది - ఆ సిలువే మార్గము

||మహో॥

3. నీవే మాకు జీవము - నీవే మాకు జ్యోతివి
నీ రాకకై మమ్ము్మలన్ - ఆయత్తపరచుమా

||మహో॥

34

పెళ్లి పాట

ప : మహోన్నతమైన నాథుడా - యేసుక్రీస్తు దేవుడా
ఏదేనులో తొలి పెండ్లిని - జరిగించినా తండ్రివి

1. వరుడు ఒంటరిగా నుండుట - మంచిది కాదని ఎంచితివి
ఆదిలో ఆదామవ్వలను - నీవేగా జతపరచితివి

||మహో॥

2. ఒంటరిగానున్న (వరుడు) కి - సాటియైన సహాయముగా
(వధువు) ని ఏర్పరచితివి - దీవించి నడిపించుమా

||మహో॥

3. పరిశుద్ధమైన వివాహముకై - సిద్ధపడిన వీరిద్దరినీ
ఈ నూతన దంపతులన్ - సంఘములో వెలిగించుమా

||మహో॥

35

యెషయా 49 : 15

ప : మరువకు మరువకు - విడువకు నన్ను విడువకు

1. పాప శాపముల్ తరుముచుండగా - మరణ భయము వెంటాడుచుండగా
పాతాళము నోరు తెరచి యుండగా - సాతాను వెదకుచు తిరుగుచుండగా

||మరువకు||

2. వ్యాది బాధలు ఆవరించగా - కష్ట నష్టముల్ వేధించగా
కరువు కఠినముగా కలుగగా - శత్రు సైన్యము చుట్టుముట్టగా

||మరువకు||

3. బంధువర్గము మరచియుండగా - స్నేహితులంతా విడచియుండగా
ఓ యేసుప్రభువా నీవు నాకుండగా - భయపడక నీతోనుందునుగా

||మరువకు||

36

కీర్తన **119 : 65 ; 34 : 4-6**

ప : మా యేసువా నీ వాగ్దానం ఇచ్చితివి
మా మొఱ్ఱలాలకించితివి-నీ దివ్య దర్శనమిచ్చితివి

1. ఈ దీనుడు మొఱ్ఱపెట్టగా - ఆలకించి ఉత్తరమిచ్చితివి
మా మొఱ్ఱలాలకించితివి - నీ దివ్య దర్శనమిచ్చితివి

||మా యేసు||

2. యేసుక్రీస్తు కొరకు ఎదురు చూచువారు - నూతన బలము పొందెదరు
పక్షిరాజు వలె వారందరు - రెక్కలు చాపి పైకెగిరెదరు

||మా యేసు||

3. పిన్నలనేమి పెద్దలనేమి – తనయందు భయభక్తులు గలవారిని
మిమ్మును మీ పిల్లలను - యేసయ్య ఆశీర్వదించునుగా

||మా యేసు||

37

అపొస్తులకా. 4:20

ప :	మేము కన్నవాటిని - మేము విన్నవాటిని
మీకు చెప్పకుండా ఉండలేమయ్యా

1. ఆదియందు ఉండెను - జీవవాక్యమే - శరీరధారి ఆయెను - క్రీస్తుయేసుడే

॥మేము ॥

2. దేవుడొక్కడే - విశ్వాసమొక్కటే - తండ్రి కుమార పరిశుద్ధాత్మ ఒక్కడే

॥మేము ॥

3. కాపరి ఆయనే - గొర్రె పిల్ల ఆయనే - దాసుడాయనే - యజమానుడాయనే

॥మేము ॥

4. మరి ఏ నామమున రక్షణ – పొందలేములే - యేసు క్రీస్తు నామములోనే
రక్షణ ఉందిలే

॥మేము ॥

5. పరలోకానికి మార్గము - యేసు ఒక్కడే - పరిశుద్ధులుగా ఎత్తబడే
సంఘము ఒక్కటే

॥మేము ||

38

కీర్తన 34 : 9

ప :	యేసుక్రీస్తునందలి భయభక్తులు
ఉంచువానికే మేలు కొదువుండదు

1. బ్రతుకగోరువాడు ఉన్నయెడల - భయభక్తులు కలిగియున్న యెడల
బ్రతుకుట క్రీస్తు కొరకైనయెడల - బ్రతికెదవు యేసుతో ఎల్లకాలము

||యేసు||

2. కాచుకొనుము పెదవులను నాలుకను - కపటమైన మాటలను
పలుకకుండను - కీడు చేయుట మాని మేలు చేయుము
సమాధానము వెదకి వెంటాడుము

||యేసు||

3. వధువు సంఘమెత్తబడే సమయమాయెను - వరుడేసు క్రీస్తుకై
కనిపెట్టుము - వాక్య వెలుగునందు సాగుచుండుము - విశ్వాస వీరుడపై
ఎదుర్కొనుము

||యేసు||

39

సామె 18 : 10 ; అపొ.కా 4 : 12

ప : యేసయ్య నామం అతి మనోహరం - అది ఎంతో గంభీరము
అది ఎంతో సత్యము - అది ఎంతో నిత్యము - అది ఎంతో నిత్యజీవము

1. ఆదియందు ఉండెను జీవవాక్యము - అదియే మనకు సత్యదైవము
ఆ వాక్యము శరీరధారియై - అవతరించె కృపా సత్యసంపూర్ణుడై

||యేసయ్య||

2. నశియించిన వారిని రక్షించుటకు - నాశనకూపము నుండి విడిపించుటకు
నా యేసునాధుడు బలియాగమై - నా పాప శాపముల్ తీసివేసెను

||యేసయ్య||

3. యేసయ్య నామము బలమైనది - యేసయ్య నామము ఘనమైనది
యేసయ్య నామము ఉన్నతమైనది - యేసయ్య నామము
పరిశుద్ధమైనది.

||యేసయ్య||

40

1 తిమోతి 1 : 15

ప : రక్షణ ఇచ్చాడు మన దేవుడు - లోక రక్షకుడై వచ్చాడు మహా దేవుడు

1. పాపము లేని పరిశుద్ధుడు - ప్రాణము పెట్టెను ప్రేమామయుడు
బలియాగమాయెను బలవంతుడు - బాపెను దోషము దివ్యముగా

|| రక్షణ ||

2. పరలోక దేశమే మన సొంతం - భూలోక దేశాలే మరి అంతం
శ్రమలనుభవించాలి మరి కొంచెం - ధైర్యముగా నిలవాలి ధన్యులుగా

|| రక్షణ ||

3. మారు మనస్సు నీకు కావాలిగా - యేసు నామాన్న రక్షణ పొందాలిగా
పరిశుద్ధాత్మతోనే నిండాలిగా - అపోస్తుల బోధలో సాగాలిగా

|| రక్షణ ||

పల్లవి

ప : లోకమునకు వెలుగైయున్నారు - మీరు లోకమునకు ఉప్పైయున్నారు

1. వెలుగు ప్రకాశించును - ఉప్పు సారమిచ్చును

2. వెలుగు త్రోవ చూపును - ఉప్పు రుచినిచ్చును

3. వెలుగు బ్రతుకు మార్చును - ఉప్పు భద్రపరచును

4. నిజమైన వెలుగు - యేసుక్రీస్తు ప్రభువే

వెలిగించును రండి – జనులారా రండి

బలపరచును రండి - యౌవనులారా రండి

42

ప్రకటన 22 : 12

ప : వచ్చుచుండే మెస్సీయా - వధువు సంఘము కొరకు
అ.ప. హోసన్నా హోసన్నా హల్లెలూయ (2)

1. ఏ రీతిగా ఎక్కిపోయెనో - ఆ రీతిగానే వచ్చును
మేఘములపై వచ్చును వధువు సంఘము కొరకు

॥హోసన్నా ॥

2. ఎవని క్రియల చొప్పున - ప్రతివాని జీతమునిచ్చుటకు
వచ్చుచుండే యేసయ్యా - వధువు సంఘము కొరకు

॥హోసన్నా ॥

3. అన్యాయము చేయువాడు - అన్యాయమే చేయనిమ్ము

పరిశుద్ధుడు ఇంకను - పరిశుద్ధముగనే ఉండనిమ్ము

॥హోసన్నా ॥

4. ఎవరు ఏమి విత్తునో - ఆ పంటనే కోయును

ఆత్మను బట్టి విత్తుము - జీవమను పంట కోయుదువు

॥హోసన్నా ॥

43

(పెళ్లి పాట) కీర్తన 45 : 10

ప : (వధువా) ఆలకించు – (వరుడా) ఆలోచించు

ఆలకించి ఆలోచించి - మీరు చెవి యొగ్గుడి

1. వివాహము అన్నిటిలో - ఘనమైనది అని తెలుసా

వీడకుండా మాదిరిగా - బ్రతకాలని తెలుసా

|| వధువా||

2. యేసుక్రీస్తు నీ రాజు - నీ సొగసును కోరినాడు

ఆయనే గురువు మీ దేవుడు - ఆయనకే స్తుతి చెల్లించుడి

||వధువా||

3. రాజనగరిలో (వధువు) సమాధానపురిలో (వరుడు)

సత్యవాక్యమందు సాగవలెను - క్రీస్తుతో ఏకమై ఏలవలెను

|| వధువా||

మత్తయి 19 : 4-5 & ప్రకటన 19 : 7-9

ప : (వధువు) సంఘు వివాహము - అందరికి ఆనందము
హల్లెలూయ హల్లెలూయ హల్లేలూయ - అందరికి ఆనందం హల్లేలూయ

1. ఆదిలో ఆదామవ్వలనూ - ఆదర్శముగా జతపరచెన్
అన్నిటి కంటే వివాహమున్ - ఘనముగా దేవుడు ఏర్పరచెన్...

|| వధువు||

2. దేవుడు కలిపిన సంబంధం - ధీటుగా నిలిచే అనుబంధం
శ్రమలలో వీడని ఈ బంధం - నిత్యము ఉండును ఆనందం

|| వధువు||

3. జంటగ ముందుకు సాగండి - ఒంటిగ ప్రార్ధన చేయండి
మెండుగ దీవెన పొందండి – మహిమా రాజ్యం చేరండి

|| వధువు||

45

రోమా 9 : 5

ప : సర్వాధికారియు యేసయ్యా - సర్వోన్నతుండు మెస్సీయ్యా
సకల జగతికి రాజయ్యా - సృష్టికర్త మనకయ్యా

1. పరమ పవిత్రుడు యేసయ్యా - పరలోకము నుండి వచ్చెనయ్యా
ప్రభు యేసుక్రీస్తు ఒక్కడే దేవుడు - ప్రక్కన వేరెవ్వరూ లేరయ్యా

|| సర్వాధి||

2. ఆదియందుండెను యేసయ్యా - మహిమ స్వరూపిగా తండ్రేనయ్యా

మానవరూపిగా కుమారుడై - ఆత్మరూపి పరిశుద్ధాత్మయ్యా

||సర్వాధి||

46

ప : స్వాగతం సుస్వాగతం

(వధువా) నీకే మా స్వాగతం - ఓ నవ వధువా నీకే మా స్వాగతం

1. భక్త వర్యులంతా కూడియున్నారు - బంధు మిత్రులంతా చేరియున్నారు
వరుడు (____) నీకై వేచియున్నాడు - త్వరగా రమ్ము మా సోదరీ

||స్వాగతం||

2. యేసు క్రీస్తు నామమున కూడియున్నాము
యేసు నాధుడు మన మధ్యనున్నాడు
ఆత్మరూపిగా అధ్యక్షుడు - ఆశీర్వదించును రమ్ము సోదరీ

||స్వాగతం||

47

మార్కు 16 : 15

ప : సువార్త చాటించుడి – ప్రభువార్త ప్రకటించుడి

సకల జనులకు యేసే దేవుడని - స్వరమెత్తి చాటించుడి

1. ఏ మతమైననూ - ఏ కులమైననూ - ఏ జాతైననూ - ఏ రంగైననూ
ప్రభు యేసుక్రీస్తునే నమ్మాలని

||సువార్త||

2. కేథలిక్కులైనను - ప్రొటస్టాంటులైననూ – పోపులైననూ - ఏ సంఘమైననూ
యేసు నామ రక్షణ పొందాలని

||సువార్త||

3. ధనికులైననూ – దరిద్రులైనను – సామంతులైననూ – సామాన్యులైననూ
నమ్మాలి యేసుక్రీస్తు నిజదేవుడని

||సువార్త||

48

ప : దుప్పి నీటి వాగుల కొరకు ఆశపడినట్లు
దేవుని కొరకు నా ప్రాణము తృష్ణగొన్నది

1. అందరికీ ఉపకారి - అంతటా నివసించువాడు
అద్వితీయ దేవుడు - ఆశ్చర్యకరుడు
అద్భుతాలు చేయు దేవుడు యేసు.

||దుప్పి||

2. పాపుల కొరకు దిగివచ్చి సిలువ మీద రక్తమిచ్చి
రోగుల కొరకు గాయాలొంది స్వస్థతనిచ్చెను
పరిశుద్ధులుగా చేయు దేవుడు క్రీస్తు

||దుప్పి||

49

ప :	ధనాపేక్ష కీడులకు మూలం - ధన వృద్ధి విలాసాలకు గాలం
ఏది నిత్యమో ఏది సత్యమో - ఎరిగి నీవు నడుచుకో ఓ సోదరా

1. కలిగిన దానితో నీవు తృప్తిపొందుమా - విడువడు ఎడబయడు ప్రభువెన్నడూ
అన్యాయపు సిరి కొరకు ఆశపడకుమా - రెక్కలొచ్చి ఎగిరిపోయే ధనము లాభమా

||ధనాపేక్ష||

2. ఉపకారము ధర్మము మరచిపోకుమా - అట్టి యాగములు దేవునికిష్టమైనవి
పరలోకపు నిత్య ధనము కూర్చుకొనుమా - నిత్యము దేవుడు నీకు తోడుండును

||ధనాపేక్ష||

50

ప :	నాకు వేరుగా ఉండి మీరు ఏమీ చేయలేరుగా
నేనుంటే మీకు లాభం లేదంటే మీకు నష్టం

1. నేనేగా మీకు నిజమైన ద్రాక్షవల్లినిగా
నాలో ఉంటే మీకు ఫలములే - లేదంటే ఎండిపోవునులే

||నాకు||

2. నేనేగా మీకు ద్వారం మార్గము సత్యమేగా
నాతో ఉంటే పరలోకం - లేదంటే నిత్య నరకం

||నాకు||

ప్రత్యేక పాటలు

51

ప: అతిక్రమములు దాచుకుమా - వర్ధిల్లవు నీవు సుమా
ఒప్పుకొనుమా వాటిని విడువమా - ప్రభు కనికరములు పొందుమా

1. ఆదాము చేసాడు పాపం - ఈ లోకానికి వచ్చింది శాపం
ఆకాను దాచాడు పాపం – రుచి చూసాడు దేవుని కోపం
పాపము చేయకు - శాపము నొందకు
పాపము దాచకు - శిక్షకు గురికాకు

||అతి||

2. యేసుని రక్తము - కార్చబడినది నీ కోసము
ప్రేమ గల హస్తము - చాప బడినది నీ కోసము
ఇదియే సమయము - యేసుని చేరుము
లేనియెడల - యేసుకు దూరము.

||అతి||

52

ప: ఆకాశమందైననూ భూమి మీదనైననూ
దేవతలనబడినవెన్నో ఉన్ననూ
మనకు ఒక్కడే దేవుడు - ఆయనే యేసుక్రీస్తు

1. క్రైస్తవ్యమంటే కృత్రిమము కాదురా - మనుషులు కల్పించిన మృత మతము
కాదురా - కుల దోష మత మౌఢ్య జాడ్యము నుండి - నిన్ను విడిపించి

దేవునితో సమాధానపరిచేదే క్రైస్తవ్యము - అదే కలువరి రుధిరం -
నీవవునన్నా కాదన్నా - యేసుక్రీస్తే అందరికీ ప్రభువు (2)

||ఆకాశ||

2. చట్టం శాస్త్రం గతులే మారవచ్చురా - మార్పు లేని వాడు మన యేసయ్యరా
సత్యమేదో నిత్యమేదో తెలియజేసిన - మృత్యుంజయుడైన
మహనీయుడాయనే - మహిలోన దేవుడే - నీవవునన్నా కాదన్నా -
యేసుక్రీస్తే అందరికీ ప్రభువు (2)

||ఆకాశ||

53

ప: ఆకాశ పక్షులను చూడండి - అవి విత్తవు అవి కోయవు
అవి గరిసెలలో కూర్చుకోవు

1. అనుదినము కావలసిన ఆహారము -అందజేయును వాటికి ఆ దేవుడు
కలిసికట్టుగా అవి ఎగిరిపోతాయి - కడుపు నింపుకొని మరల తిరిగి వస్తాయి

||ఆకాశ||

2. స్వార్థము వంచన వాటికుండదు - తోటి వారిని దోచుకునే మనసు ఉండదు
రేపటిని గూర్చి అవి చింత పడవు - పూట ఎలా గడపాలని బాధ ఉండదు

||ఆకాశ||

3. పక్షులను పోషించిన ఆ దేవుడు - మనుషులను పోషించుట
మరిచిపోవునా - సృష్టిలోనే మనిషి జన్మ శ్రేష్టమే కదా
యేసయ్య తోడుండగా ఎందుకు బాధ

||ఆకాశ||

54

ప : ఆధారం నీవేనయ్యా ఆధారం నీవేనయ్యా
కాలము మారిన కష్టాలే తీరిన కారణం నీవేనయ్యా
యేసయ్య - కారణం నీవేనయ్యా

1. లోకంలో ఎన్నో జయాలు - చూసాను నేనింతకాలం
అయినను ఎందుకో నెమ్మది లేదు - సమాధానం కొదువైనది
నెమ్మదినొంద

||ఆధారం||

2. ఐశ్వర్యం కొదువేమీ లేదు - కుటుంబంలో కలతేమీ లేదు
అయినను ఎందుకో నెమ్మది లేదు - సమాధానం కొదువైనది
నా స్థితి మార్చు

||ఆధారం||

3. నీ సేవకునిగా జీవించ - హృదయములో ఉన్న కోర్కెలను
హృదయమునిచ్చాను నెమ్మదినొందాను - సాక్షిగా జీవింతును –
హల్లేలూయ

||ఆధారం||

55

ప: ఆధారం నాకు ఆధారం - నాకు తోడు నీడైయున్ననీ కృపయే ఆధారం
ఆశ్రయము నాకు ఆశ్రయము - ఆపత్కాలమందు నాకు నీ నామం

ఆశ్రయము - తల్లి తండ్రి లేకున్నా - బంధు జనము రాకున్నా
లోకమంత ఒక్కటైన - బాధలన్ని బంధువులైన

1. బలహీన బంధంలో నేనుండగా - శ్రమల సంద్రంలో పడియుండగా
ఇరుకులో విశాలతను - కలిగించిన దేవా - నీ చల్లని ఒడిలో నన్ను
చేర్చగరావా

||ఆధారం||

2. దారిద్ర్యపు సుడి నుండి - ఐశ్వర్యపు తీరానికి - నీ స్వరమే నా వరమై -
నడిపించిన యేసయ్యా - విడువను ఎడబాయనని - పలికిన దేవా
నీ చల్లని ఒడిలో నన్ను చేర్చగరావా

||ఆధారం||

3. దిగులుపడిన వేళలలో దరిచేరిన దేవా - అవమానపు చీకటిలో బలమిచ్చిన
నా దేవా - చీకటిలో వెలుగుపై నడిచొచ్చిన నా దేవా
నీ చల్లని ఒడిలో నన్ను చేర్చగరావా

||ఆధారం||

56

ప: ఆశ్చర్యమే మహాద్భుతమే - ఆనంద సాగరము
ఎవరు మారినను మారనివాడు - నేడు నిరంతరం ఉన్న ప్రభువు

1. శోధనలు ప్రవాహము వలె పెరిగి - ప్రాణాన్ని కృంగజేయును
క్రీస్తేసే బండయై - నా పాదములకు - ఆధారమాయెనుగా

||ఆశ్చర్యమే||

2. భేదములు పలు విమతములు పెను - గాలి వలే వీచగా
విశ్వాస నావను - గురితప్పనియ్యక - యేసే లంగరాయెను
||ఆశ్చర్యమే||

3. నే నమ్మినవాడు - తన నేత్రములను - నా మీదనే నిలిపి
నిరీక్షణతోను - మహా ధైర్యంతోను - కాచే నేటి వరకు
||ఆశ్చర్యమే||

4. పూర్ణ శుద్ధి నొందిన పరిశుద్ధులు - పొందు బహుమతికి
ప్రత్యేక పరిచి - నన్నును చేర్చెను - ప్రియుని స్వాస్థ్యముగా
||ఆశ్చర్యమే||

5. ప్రభువుని రాకడ దినమున మనము - ప్రియుని వలె మారెదం
మృత్యువు దుఃఖము - కన్నీరు తొలగును - మహామహుని గాంచగా
||ఆశ్చర్యమే||

57

ప: ఆరాధనకు యోగ్యుడవు - అక్కరలన్నీ తీర్చెదవు
రెక్కల చాటున దాచితివే - శరణం యేసయ్య

అ: ప: శరణం శరణం శరణం - నీ పాదములే శరణం

1. యేసయ్య ఎవరయ్యా నీకు సాటి అయిన వారు
ఎన్నికలేని నన్ను నీవు ఎన్నిక చేశావు
ఎవరూ నాకు లేనప్పుడు నీవే తోడు తోడుగా

||ఆరాధనకు||

2. వేదనలో కుములుతూ ఉంటే కన్నీరు తుడిచితివే
వరదవలే నీ కృపయే పొంగి నన్నాదరించెనులే
ఎవరూ నాకు లేనప్పుడు నీవే తోడు తోడుగా

||ఆరాధనకు||

3. దుష్టులకు దూరముగా నన్ను వేరుపరచితివే
పాపములో పడకుండా నీ దరి చేర్చితివే
ఎవరూ నాకు లేనప్పుడు నీవే తోడు తోడుగా

||ఆరాధనకు||

58

ప: ఆ భోజన పంక్తిలో సీమోను ఇంటిలో
అభిషేకం చేసింది అత్తరుతో యేసయ్యను
కన్నీటితో పాదాలు కడిగింది - తన కురులతో పాదాలు తుడిచింది

అ: ప: సువాసన సువాసన - ఇల్లంతా సువాసన
ఆరాధన దైవారాధన - ఆత్మీయ ఆలాపన

1. జుంటితేనె ధారల కన్నా - మధురమైనదీ వాక్యం - ఆ వాక్యమే నను
బ్రతికించెను - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ఆరాధన
ఆరాధన దైవారాధన ఆత్మీయ ఆలాపన

||ఆ భోజన||

2. అహష్వేరోషు రాజు - మనసును మార్చినదీ - ఎస్తేరు ప్రార్ధనకు –

విజయమునిచ్చినదీ వాక్యం - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా
ఆరాధన - ఆరాధన దైవారాధన ఆత్మీయ ఆలాపన

||ఆ భోజన||

3. సింహాల నోళ్ళను - మూయించినదీ వాక్యం - దానియేలుకు ప్రార్ధనకు –
విడుదలనిచ్చినదీ వాక్యం - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా
ఆరాధన - ఆరాధన దైవారాధన ఆత్మీయ ఆలాపన

||ఆ భోజన||

59

1. ఆనందం - ఆనందం - దినదిన మానందం
యేసురాజు నా సొంతమాయెను - ఈ లోకమందు సొంతమాయెను
నా మదిలో సొంతమాయెను

ప॥ ఆ.... ఆనందమే పరమానందమే - ఇది మా గొప్పభాగ్యమే

2. తొలి బాల్యవయస్సులో నన్ను గుర్తించినాడు - దూరంపోయిన –
చేర్చుకొనెను - తన ప్రాణమును - నాకర్పించి
జీవం పొందుకొనుమని చెప్పెను

॥ఆ ఆ॥

3. ఏ స్థితిలోనైన – ప్రభుప్రేమతో - నన్ను విడువక కాపాడును
నన్ను నమ్మి ఇచ్చిన బాధ్యతను - ప్రభువచ్చువరకు కాచుకొందును

॥ఆ ఆ॥

4. ప్రభువచ్చు దినమున - తన చేయిచాచి ప్రేమతో పిలిచి చేర్చుకొనును

ప్రభుసమూహమందు – అచ్చటాయనతో - ఆడిపాడి - సంతోషించెదన్

||ఆ ఆ||

60

ప: ఆనందం మహానందం - నా ప్రియుని స్వరం మధురం
ముఖము మనోహరం - ప్రియుని ముఖము మనోహరం

1. నశియించిన పాపిని నాకు శాశ్వతమైన కృప జూపి
నాయేసుడెగా రక్షించెనుగా నా ప్రభువును నే సేవింతునుగా

||ఆనందం||

2. పేడుకతో విందుశాలకునన్ తోడుకు వెళ్ళును నా ప్రియుడు
కోరిన ఫలములు తినిపించునులె కూరిమితో నా ప్రియ ప్రభువు

||ఆనందం||

3. ఆనందభరితనై నేను - అతని నీడను కూర్చుందును
వాడబారనునే యేనాటికిని నేవరదుని బాడుచునుండెదను

||ఆనందం||

4. ఎంతో ప్రేమతో ప్రభు ప్రేమించె - వింతగ నను ప్రభుదీవించె
అంతము వరకు నే యేసుని చెంతనే నుందును ఆనందముతోను

||ఆనందం||

5. రాజగు యేసు వచ్చునుగా - రాజ్యమునాకు తెచ్చునుగా
రాజ్యమునందునే రాణినిగాను - రమ్యముగానే నుందునుగా

||ఆనందం||

61

ప:	ఆనందముగ-ఇంపయిన కానాన్-ఏగెదను - పరిశుద్ధ తండ్రి మోమున్
దర్శించెదన్ - అనుదినము అద్భుతముగ నన్నాదరించు
నాథుండు యేసు నాతో నుండును

1. బురద నుండి నన్ను లేవనెత్తి - నూతన హృదయము కలిగించెనే
కఠినమైన నా మనస్సును కరిగించిన కల్వరిని - గాంచి కృతజ్ఞతతో
పాడెదను

|| ఆనందముగా ||

2. యౌవ్వన ప్రాయమున యేసుని గాంచితిన్ - వాంఛతో నన్ను వెదకి వచ్చెన్
పనికి మాలిన నన్ను వెదకి రక్షించిన - ప్రభుయేసు ప్రేమను ఏమందును

||ఆనందముగా||

3. ప్రభుని చిత్తము చేయుటకు నిత్యము - ప్రతిష్ఠించితి నన్నర్పించితిన్
యేసుగాక వేరే ఆశ భువియందు లేదు - ఆయనే నిత్యము నా కాదరణ.

|| ఆనందముగా ||

4. నిన్ను వెంబడించి నీ సేవచేసి - నీ పాదములు చేర వాంఛించెదన్
ఇమ్ము దేవా ఈ దీనునికి మారని నీ కృపన్ - కరుణించుము నేను నీ
బానిసను.

|| ఆనందముగా ||

5. ఆదరించుచున్నవి నీ వాక్కులు నన్ను - ఆనందింపచేయున్ నీ
సముఖము - అనుదినము బలమునొంది నేను చేరుదును
ఆనంద సీయోనులో జీవించుటకు.

62

ప: ఆశ్చర్యమైన ప్రేమ – కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది - నన్ను జయించె నీ ప్రేమ (2)

1. పరమును వీడిన ప్రేమ - ధరలో పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి ఆదరించి సేదదీర్చి నిత్యజీవమిచ్చే.
||ఆశ్చర్యమైన||

2. పావన యేసుని ప్రేమ - సిలువలో పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి జీవమిచ్చి జయమిచ్చి తన మహిమ నిచ్చే.
||ఆశ్చర్యమైన||

3. శ్రమలు సహించిన ప్రేమ - నాకై శాపము నోర్చిన ప్రేమ
విడనాడని ప్రేమది ఎన్నడూ యెడబాయదు.
||ఆశ్చర్యమైన||

4. నా స్థితి జూచిన ప్రేమ - నాపై జాలిని జూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగలించి ముద్దాడి కన్నీటిని తుడిచే
||ఆశ్చర్యమైన||

63

ప: ఆనందము నాకానందము - నా యేసు నా చేబట్టుచు

దినదినంబు నడుపును - దిగులు నాకు ఏలను

1. మరణభయము మంట గలిసె - మహిమనాధుని సిలువలోన
   ధురభిమాన పాపము - తొలగిపోయె శాపము

||ఆనందము||

2. వైరియగు సాతాను కార్య - కారుడై కదనమునకు వచ్చిన
   ధైర్యముగ బరిమార్తును - తడవులేక గెల్తును

||ఆనందము||

3. కోటి సూర్యుల మేటి యేసుని -సాటియెవ్వరు రారు ధరలో
   వేటికింక వెరతును - యేసుని యెడబాయను

||ఆనందము||

64

ప: ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త - నిత్యుడగు తండ్రి సమాధానకర్త (2)
తన వంటి గొప్ప దేవుడు ఎవరున్నారిలలో
తన సాటైనా ధీటైనా దేవుడు లేడిలలో (2)

1. తన చేతిలో రోగాలు లయమైపోయెను -తన చూపుతో దయ్యాలు
   విలవిలలాడెను - తన మాటతో ప్రకృతినే శాసించినవాడు
   నీటిపై ఠీవిగా నడచినవాడతడు

||ఆశ్చర్య||

2. మనకోసం తన ప్రాణాన్నే బలి ఇచ్చినవాడతడు

మన కోసం సజీవుడై లేచినవాడతడు
తన శాంతినే పంచిపెట్టిన శాంతమూర్తి యేసు
తన సర్వాన్నే ధారబోసిన త్యాగశీలి క్రీస్తు

||ఆశ్చర్య||

65

ప: ఇదిగో దేవుని గొర్రెపిల్లా
ఇవేగా మా కృతజ్ఞత స్తుతులు

అ: ప: అర్హుడవు – అర్హుడవు – అర్హుడవు – అర్హుడవు
గొర్రెపిల్లా నీవే యోగ్యుడవు – యోగ్యుడవు
రక్తమిచ్చి – రక్తమిచ్చి – ప్రాణమిచ్చి – ప్రాణమిచ్చి
నీదు ప్రజలను కొనినావు
అర్హుడవు – అర్హుడవు – అర్హుడవు – అర్హుడవు
గొర్రెపిల్లా నీవే యోగ్యుడవు – యోగ్యుడవు
మహిమయు – మహిమయు – ఘనతయు –
ఘనతయు నీకే చెల్లును ఎల్లప్పుడు

||ఇదిగో||

1. పాపమునంతా పోగొట్టి – ప్రాచీన స్వభావము తొలగించి
సిలువ శక్తితోనే – నూతన జీవులుగా మార్చెను

||అర్హుడవు||

2. దేవుని ప్రేమ విస్తరింపగా – కృపావరమునే దానముగా
యేసుక్రీస్తులోనే – నీతిమంతులుగా మార్చెను

||అర్హుడవు||

3. దేవునికి ఒక రాజ్యముగా – యాజకులనుగా చేసితివి
క్రీస్తుతో రాజ్యమేలగ – జయించు వానిగా మార్చెను

||అర్హుడవు||

66

ప: ఇది రక్షణ కృపకాలం - ప్రభు త్వరగా రా సమయం
ఇక ఆలస్యం లేదిక - మనస్సు మార్చుకో నీవిక

1. రాజ్యముపై రాజ్యముల్ - జనములపై జనములు
ఎటుచూచిన మరణముల్ - ఎటుకేగిన యుద్దముల్

||ఇది||

2. దేశమంతా క్షామమే - జగమంతా అశాంతియే
శ్రమకాలం మొదలాయే - యుగసమాప్తి సమీపించే

||ఇది||

3. అంత్య క్రీస్తుపాలన - అతి శీఘ్రమే రానుండే
విశ్వాసులకు నిందలు - భక్తులకు హింసలు

||ఇది||

4. క్రైస్తవుడా మేలుకో - సోదరుడా స్థిరపడు
నిర్లక్ష్యముగా నుండకు - ఆత్మయందే బలపడు

||ఇది||

67

ప: ఇదిగో మీ రాజు ఏతెంచుచున్నాడు - మీ తలలెత్తుడి
సమీపమాయె మీ విడుదల - ధైర్యము నొందుడి

1. యుద్ధములు కలహములు వైరములు - నిందలు హింసలు
అవమానముల్ - అంతమునకు సూచనలివే – మేల్కొని యుండుడి.

||ఇదిగో||

2. అక్రమము అవినీతి ప్రబలుచు
అందరి ప్రేమలు చల్లారెను
అంతము వరకు కాపాడు కొమ్ము - మొదటి ప్రేమను.

||ఇదిగో||

3. చిగురించుచున్నది అంజూరము
ఏతెంచియున్నది వసంతము
ఉరివచ్చునట్లు అందరిపైకి - అంతము వచ్చును.

||ఇదిగో||

68

ప: ఇయ్యాల ఇంట్ల (ట్లో) - రేపు మంట్ల (ట్లో) (2)
ఏది నీది కాదే - యేసయ్య నీకు తోడే (2)

1. నువ్వు తొడిగే చెప్పులకు గ్యారెంటుంది - జేబుల (లో) పెన్నుకు
   గ్యారెంటుంది - గుండు సూదికి గ్యారెంటుంది - నీ గుండెకు గ్యారెంటి లేదే

||ఇయ్యాల||

2. ఎం.ఏ చదువులు చదివే అన్న – బి.ఏ చదువులు చదివే అన్న
   ఎం.ఏ చదువులు ఏటి పాలురా – బి.ఏ చదువులు బీటి పాలురా

||ఇయ్యాల||

3. మేడలు మిద్దెలు ఎన్ని ఉన్నా - అందం చందం ఎంత ఉన్నా
   యేసయ్య లేనిది ఎన్ని ఉన్నా - ఎన్ని ఉన్నా అన్ని సున్నా

||ఇయ్యాల||

4. సబ్సే బడా రూపాయంటావు - రూపాయీ అన్నిస్తదంటావు
   రూపాయీ పరలోకమివ్వదు - రూపాయీ సంతోషమివ్వదు

||ఇయ్యాల||

69

ప: ఈ లోకంలో జీవించెదను - నీ కొరకే దేవా
నా ప్రియ యేసూ - నాకు లేరు ఎవ్వరూ
నీలా ప్రేమించే వారు....... నీవే నా ప్రాణ ప్రియుడవు

1. తల్లి తండ్రి బంధువులు నన్ను విడచిపోయినా (నా)
   విడువనని నాకు వాగ్దానమిచ్చావు - ఎంత లోతైనది నీ ప్రేమా
   నిన్ను విడచి - నే బ్రతుకలేను

||ఈ లోకంలో||

2. అరచేతిలోనే నన్ను చెక్కు కుంటివే (నీ) - నీ కంటి పాపలా నన్ను
కాయుచుంటివే - నీ దృష్టిలో నేనున్నాగా - ఇలలో నే జడియను
||ఈ లోకంలో||

70

ప: ఈ స్తుతి నీకే మా యేసు దేవా - మనసారా నిన్నే సేవింతుము (మా)
పరలోక దూతాళి స్తోత్రాలతోనే - మా స్తోత్ర గానాలు గైకొనుమా

1. జగతికి పునాది నీవని - మాలోన ఊపిరి నీదేనని
మా పోషకుడవు నీవేనని - మా కాపరివి నీవేనని
మా హృదయాలలో ఉండాలని - నీ సాక్షిగా మేము బ్రతకాలని
||ఈ స్తుతి||

2. మనసారా నీ దరి చేరగా - మాకెంతో సంతోషమాయెగా
హల్లెలూయా స్తుతి మధుర గీతాలతో - మా హృది ప్రవహించే సెలయేరులా
నీ మధుర ప్రేమను చాటాలని - నీ జీవ బాటలో నడవాలని
||ఈ స్తుతి||

71

ప: ఈ జీవిత ఈత ఈదలేకున్నాను - నా చేయి పట్టుకో నా యేసు నాధా
గాలి తుఫానులతో గలిగే తరంగములచే - గొట్టబడుచున్నాను గదా నాదేవా.

1. సారహీనమగు సంసారాబ్ధిలోన - సాగలేకున్నాను సాయంబురావా
సారాకరుణారసధారల్ నా కొసగుము - సాగిపోవను ముందుకు శక్తి నాకిమ్ము ||
ఈ||

2. సంఘసంబంధముగ శాంతి లేకపోయె - సమానతత్వంబు సమసిపోయె
సోదరులే నాకు శత్రువులయ్యిరి - సమాధానము నొసగ పరుగున రావా
||ఈ||

3. బయట పోరాటములు భయపెట్టుచుండెను - బంధువులందరు బహుదూరులైరి - భార్యాపుత్రాదులచే బాధలెన్నో గలిగె - బాధలన్నియు బాప బహుత్వరగ రావా
||ఈ||

4. రాజ్యంపై రాజ్యంబు రంకె వేయుచుండె - రాష్ట్రంపై రాష్ట్రంబు రగులుచుండె
రాజులకు రాజుపై రయమున రావయ్య - రాజ్యమేలను త్వరలో రమ్ము రమ్ము
||ఈ||

5. సైతాను చెలరేగే సమయంబిక లేదని - సింహంబురీతి గర్జించుచుండే
సంకెళ్ళతో వచ్చి సైతానుని బంధించి - సమాధాన రాజ్యం స్థాపించరావా
||ఈ||

6. మొదటి ఝామయ్యెను మీరింక రారయ్యె - రెండవ ఝామైనా జాడలేదె - మూడవ ఝామయ్యె మీరింకా రారయ్యె - నాల్గవ ఝామున నడచి వస్తున్నారా
||ఈ||

7. పెండ్లి కుమారుండు ప్రభుపైన క్రీస్తుండు – పెండ్లి సంఘమునాత్మయు
పిలచుచుండే – పెండ్లి విందులో నేను పెండ్లి వస్త్రముతోను
హల్లెలూయాయని ఆనందింతును

||ఈ||

72

ప: ఉజ్జీవమునిమ్ము ఓ దేవా - ఉత్సాహముతో నిన్ను కొలువ
ఉన్నతమైన నీ వాక్కులు - ఉత్తమమైన నీ మార్గముల్
నడుచుటకు బలమిమ్మా - నిలుచుటకు నీదు ఆత్మనిమ్మా

1. విరిగిన మనసులన్ ధృఢపరచు
నలిగిన బ్రతుకులన్ స్థిరపరచు
మందలో పేరైన గొర్రెలను - మందలో చేర్చుము ఓ రక్షకా

||ఉజ్జీ||

2. ఒకరిని ఒకరు ప్రేమించుకొనుచు
ఒకరిని ఒకరు హెచ్చించికొనుచు
ప్రార్ధనలో పోరాడుచు - విశ్వాసములో బలపడుటకు

||ఉజ్జీ||

73

ప: ఉపవాస ప్రార్ధనలో - నీతో సహవాసం చేసెదనయ్యా
నా ఉపవాస ప్రార్ధనతో - నిను నేను వెదికెదనయ్యా
నా పాప క్రియలన్నియు - నేవిడిచిపెట్టెదనయ్యా
నా దోషములు మన్నించి నన్ను – పరిశుద్ధునిగా మార్చయ్యా
నా అహము పోవాలయ్య - నాకు దీనత్వము ఇవ్వయ్యా - యేసయ్యా
నా స్వయము చావాలయ్యా - నీవు నాలో బ్రతకాలయ్యా

1. మోషే ఉపవాసముండి ప్రార్ధించినప్పుడు - నీ ధర్మశాస్త్రమును
అందించినావు - నేను ఉపవాసముండి ప్రార్ధించుచుండగా
నా యెడల నీ చిత్తము - తెలియజేయుము

||నా ఉపవాస||

2. దానియేలు ఉపవాసముండి ప్రార్ధించినప్పుడు - రాబోయే సంగతులు
చూపించినావు - నేను ఉపవాసముండి ప్రార్ధించుచుండగా
నూతన దర్శనము - నాకు దయచేయుము

||నా ఉపవాస||

3. నెహెమ్యా ఉపవాసముండి ప్రార్ధించినప్పుడు - పడినా ప్రాకారములు నీవు
కట్టినావు - నేను ఉపవాసముండి ప్రార్ధించుచుండగా
పాడైన నా బ్రతుకును - బాగుచేయుము

||నా ఉపవాస||

4. నీవు ఉపవాసముండి ప్రార్ధించినప్పుడు - అపవాధినే నీవు ఓడించినావు
నేను ఉపవాసముండి ప్రార్ధించుచుండగా - శోధనపై జయమొందే - కృపను
నాకియ్యుము

||నా ఉపవాస||

5. ఎస్తేరు ఉపవాసముండి ప్రార్థించినప్పుడు - నీ ప్రజలకు క్షేమము
ఇచ్చినావు - నేను ఉపవాసముండి ప్రార్థించుచుండగా
నా దేశ ప్రజలను - నీవు రక్షించుము

||నా ఉపవాస||

6. పౌలు ఉపవాసముండి ప్రార్థించినప్పుడు - వేలాది సంఘములు
స్థాపించినావు - నేను ఉపవాసముండి ప్రార్థించుచుండగా
నీ సంఘ స్థాపనకు - నన్ను వాడుము

||నా ఉపవాస||

7. యోవేలు ఉపవాసముండి ప్రకటించినపుడు - ఆ దేశ స్థితిగతులను
మార్చినావు - నేను ఉపవాసముండి ప్రార్థించుచుండగా
కడవరి ఉజ్జీవము మాపై - కుమ్మరించుము

||నా ఉపవాస||

74

ప: ఎవరైనా ఉన్నారా ఎచటైనా ఉన్నారా - ఇలాంటి స్నేహితుడు
నా యేసయ్యలాంటి - మంచి స్నేహితుడు
ప్రేమించి ప్రాణంబెట్టిన - గొప్ప స్నేహితుడు

1. హేతువేమి లేకుండా - లాభమేమి పొందకుండా
ప్రేమ చూపువారు లేరు – లోకమందునా - నేను కోరుకోకుండా -
నాకోసము - తనకు తాను చేసినాడు - సిలువయాగము

||ఎవరైనా||

2. అంతస్థులు లేకుండా - అర్హతలు చూడకుండా - జతనుకోరువారు దొరకరు
ఎంత వెదకినా - నీచుడనని చూడకుండా - నాకోసము - మహిమనంతా
వీడినాడు - ఏమి చిత్రము

||ఎవరైనా||

3. స్వార్ధమేమి లేకుండా - ఫలితం ఆశించకుండా - మేలు చేయువారు ఎవరు
విశ్వమందునా - ఏమి దాచుకోకుండా - నాకోసము
ఉన్నదంతా ఇచ్చినాడు - ఏమి త్యాగము

||ఎవరైనా||

75

ప: ఎక్కడెక్కడో పుట్టి - ఎక్కడెక్కడో పెరిగి (2)
చక్కనైన జంటగా - ఇద్దరొక్కటగుటేమిటో
దేవుని సంకల్పం - ఇది సృష్టిలో విచిత్రం – (2)

1. ఒంటరి బ్రతుకులు – విడిచెదరు - ఒకరి కొరకు ఒకరు - బ్రతికెదరు (2)
పెళ్లి నాటి నుండి - తల్లిదండ్రుల వదలి - భార్యభర్తలు - హత్తుకొనుటేమిటో

||దేవుని||

2. గత కాల కీడంతా – మరచెదరు - మేలులతో - సంతసించెదరు (2)
పెళ్లి నాటి నుండి - ఒకరి కష్టం ఒకరు - ఇష్టముతో - పంచుకొనుటేమిటో

||దేవుని||

3. ఫలియించి భూమిని – నింపెదరు - విస్తరించి వృద్ధి - పొందెదరు (2)
పెళ్లి నాటి నుండి - మా కుటుంబం అంటూ - ప్రత్యేకముగా
ఎంచుకొనుటేమిటో

||దేవుని||

76

ప:	ఎంతో అందమైన - ఈ లోకములోన - అన్ని కూడా మాయా
స్వరూపమలే - ఒక్క రోజునా - అంతము వచ్చును రా - అన్నిటిని
లయము - చేసిపోవురా.

1. లోకమునైనను - లోకమునున్నవైననూ - ప్రేమించొద్దని - బైబిలు
బోధించెను - లోకముపై ఆశపడితే - మోసమేరా
మోసపోతే నీకు నిత్యనరకమేరా

||ఎంతో||

1. మన పౌరస్థితి పరమందు ఉన్నదని - బైబిలు ఎంతో నొక్కి - చెబుతుందిరా
లోకాముపై ఆశపడితే - మోసమేరా - మోసపోతే నీకు నిత్యనరకమేరా

||ఎంతో||

2. యేసు క్రీస్తునందు – ఉన్నవారికి -ఏ శిక్షవిధియు - లేనేలేదురా
యేసు క్రీస్తును - విశ్వసిస్తే చాలునురా - నిత్యజీవము - పరలోక రాజ్యము

||ఎంతో||

77

ప:	ఎలాంటి వాడవైనా - నీ వెంత ఘనుడవైనా
కనుమూసే కాలమొక రోజున్నదని - మరువబోకుమన్నా (2)

1. నీకు మేడ మిద్దెలున్న - నీవు ప్రభుని చూడలేవు
మోకాళ్ళు వంచి నీవు - మొరలు పెట్టి - ప్రభు నడిగి చూడుమన్నా

||ఎలాంటి||

2. నీకు ధనము బలగమున్న- నీవు విర్ర వీగకన్నా - ఆ (నీ)ధనము కాస్త
మరి తరిగిపోతే నీ దరికెవరు రారు సున్నా

||ఎలాంటి||

3. పాపుల కొరకు ప్రభువు - కల్వరిగిరిపైన
ఆ సిలువ వేసి దుర్మార్గులంతా పలుబాధ పెట్టిరన్నా

||ఎలాంటి||

4. నీవు పాపి రోగివయ్య - ప్రభు పిలచుచున్నాడయ్యా
ఆ ప్రభువునే పాదాల సాక్షిగా – సెరిగిచూడు తనయా

||ఎలాంటి||

78

ప: ఎన్న శక్యము కానీ మిన్న ప్రేమను చూపి
నన్ను కన్నావా యేసయ్యా.. చిన్న ప్రాయము నుండి నన్ను
కాపాడినావు - నీదు కన్ను సైగల్లోనే నాదేవా

1. మన్నైన నన్ను నీవు నిండైన పాత్ర చేసి - సున్నైన నన్ను నీవు మెండైన
మేలులిచ్చి - మింట పైకెత్తినావు - చావైన బ్రతుకైన ఎన్నో ఇబ్బందులైన
నిన్ను నే విడువలేను నా దేవా

||ఎన్న||

2. మేలైన ఈవులెన్నో నాకై దాచుంచినావు - కీడైన అంటకుండా నన్ను
కాపాడినావు - చల్లంగ నన్ను చూచావు - చావైన బ్రతుకైన ఎన్నో
ఇబ్బందులైన - నిన్ను నే విడువలేను నా దేవా

||ఎన్న||

3. ఇంపైన నీ వాక్యాన్ని నాకు బోధించినావు - సొంపైన మోక్షమార్గం నాకు
ఎరిగించినావు నాకు నీ స్వాస్థ్యాన్నిచావు - స్వరమెత్తి పాట పాడి - చప్పట్లు
కొట్టి నేను - నిన్ను స్తుంతించెదను నాదేవా

||ఎన్న||

79

ప: ఎంత మంచి నామం - మన యేసు నామం
మధు క్షీరముల కంటే - మహా మంచి నామం

1. అన్ని నామముల కన్నా మిన్న యేసు నామం
అన్నయేసుడే మనకు ఎన్న శక్యము కాదు

||ఎంత||

2. బలము గల ప్రభు నామం - బాగు చేయు నామం
అలగ నేల నీవు - త్వరగ చేరు ప్రభుని

||ఎంత||

3. ఒంగు ప్రతి మోకాలు - ఒప్పుకొను ప్రతి నోరు
యేసు దేవుడే యనుచు - ఎరుగు ఈ లోకం

||ఎంత||

4. పాడి పొగడు ప్రభువుని - ఆడి స్తుతియించుడి
వేడి ప్రార్థించుము - కూడి భజియించుండి

||ఎంత||

5. దేవతలకంటే తాను - దేదీప్యమానుడు
సకల లోకాలలో - సర్వాధికారుడు

||ఎంత||

80

ప: ఎన్ని తలచినా ఏది అడిగినా - జరిగేది నీ చిత్తమే ప్రభువా
నీ వాక్కుకై వేచియుంటిని - నా ప్రార్థన ఆలకించుమా ప్రభువా

1. నీ తోడు లేక నీ ప్రేమ లేక - ఇలలోన ఏ ప్రాణి నిలువలేదు
అడవి పూవులే నీ ప్రేమ పొందగా - నా ప్రార్థన ఆలకించుమా ప్రభువా

||ఎన్ని||

2. నా ఇంటి దీపం నీవే అని తెలిసి - నా హృదయం నీ కొరకై పదిలపరచితి
ఆరిపోయిన నా వెలుగు దీపము - వెలిగించుము నీ ప్రేమతో ప్రభువా

||ఎన్ని||

3. ఆపదలు నన్ను వెన్నంటియున్నా - నా కాపరి నీపై నన్నాదుకొంటివి
లోకమంతయూ నన్ను విడచినా - నీ నుండి వేరు చెయ్యవు ప్రభువా

||ఎన్ని||

4. నా స్థితి గమనించి నన్ను ప్రేమించి - నా కొరకై కల్వరిలో యాగమైతివి
నీదు యాగమే నా మోక్ష మార్గము - నీయందే నిత్యజీవము ప్రభువా

||ఎన్ని||

81

ప: ఏ సాటిలేని యేసుని ప్రేమ - ఎప్పుడైన రుచియించినావ
ఇప్పుడైన ఆశింపరావా ఆ.. ఆ.. ఆ..

1. విజ్ఞాన తత్వ మనస్తత్వ శాస్త్రం - తత్వజ్ఞాన వేదాలనిలయం
ప్రవచనసారం ప్రభుయేసు జీవం - సార్వత్రికానికాధారం - మహిమా
ప్రభునామసారం

||ఏ||

2. నీ దేవుండెవరు - నీ పూజెవ్వరికి - నశియించె వెండి - బంగారాలకా
నిజదైవమెవ్వరు - నీ రక్షకుడెవరు - నీ వెన్నడైనా తలచావా
నీకున్న లోటెరిగినావా

||ఏ||

3. కలువరి గిరిపై విలువైన ప్రాణం - అర్పించి మరణించె నీ కొరకే
నిన్నెంతగానో ప్రేమించినట్టి
నీ దేవుని ప్రేమగోలన్ - మోదంబున రావదేల

||ఏ||

4. వేదంబులందు వ్రాయబడినట్లు - ఈ ధరను రక్షింపనవతరించి
బలియాగమైన ప్రభు యేసు గాక - మరియెవ్వరైనను గలరా
మనసారా యోచించినావా

||ఏ||

ప:	ఏ పాపమెరుగని యో పావనమూర్తి - పాప విమోచకుండా
నా పాలి దైవమా నా పాపముల - కొరకీపాట్లు నొందినావా

1. ముళ్ళతో కిరీటమల్లి నీ శిరముపై - జల్లాటమున మొత్తిరా
ముళ్ళ పోట్లకు శిరము - తల్లడిల్లగా సొమ్మ - సిల్లిపోతివి రక్షకా
||ఏ||

2. కలువరి గిరిదనుక - సిలువ మోయలేక - కలవరము నొందినావా
సిలువ నీతో మోయ - తులువలో పేరొకరిని - దోడుగానిచ్చినారా
||ఏ||

3. చెడుగు యూదులుబెట్టు - పడరాని పాట్లకు - సుడివడి నడచినావా
కడకు కల్వరిగిరి - కడకేగి సిల్వను - గ్రక్కున దించినారా
||ఏ||

4. అకాల కర్ములు - భీకరంబుగ నిన్ను - ఆ కొయ్యపై నుంచిరా
నీ కాలు చేతులన్ - ఆ కొయ్యకే సూది - మేకులతో గ్రుచ్చినారా
||ఏ||

5. పలు విధంబుల శ్రమలు - చెలరేగ దండ్రికి - ఎలుగెత్తి మొరలిడితివా
సిలువపై బలుమారు - కలుగుచుండెడి బాధ - వలన దాహమాయెనా
||ఏ||

6. బల్లిదుండగు బంటు - బల్లెముతో నీ ప్రక్క - చిల్లిబడ బొడిచినాడా -
యుల్లోలములవలె - నల్లనీరుబుకంగ - జల్లారే గద కోపము
||ఏ||

7. కటకటా పాపసంకటము బాపుటకింత - పటుబాధ నొందినావా
ఎటువంటిదీ ప్రేమ - ఎటువంటిదీ శాంత - మెటుల వర్ణింతు స్వామి ||ఏ||

83

ప: ఏదీ నీ సాక్ష్యము ఏది నీ త్యాగము
యేసు వార్తను చాటింపను
ఏల నిర్లక్ష్యము - లేచి రారమ్మా ఓ క్రైస్తవా

1. అపొస్తులు శిష్యులు - అపనిందలు హింసలు
అన్నిటిని భరియించిరి - ఆత్మలను రక్షించిరి
||ఏది||

2. ప్రాణాలు బలియిచ్చిరి - ప్రభుసెంతో సేవించిరి
సింహాల కెరయైనను - చింతేమి లేకుండిరి
||ఏది||

3. ఆపదలు అపనిందలు - నిర్భంధము బంధము
చెరసాల సంకెళ్ళైనను - చింతేమీ లేకుండిరి
||ఏది||

4. ప్రభుయేసు శీఘ్రముగ - పరము నుండి వచ్చును
ప్రభున్ నీవు సంధింపనూ - త్వరపడుము ఓ క్రైస్తవా
||ఏది||

ప: ఏ గుంపులో నుంటివో యెరిగి తెలుసుకో – గుర్తెరిగి తెలుసుకో
జాగు చేయక వేగ మేలుకో

1. మరణ మనెడి మొదటి గుంపు - మారని గుంపు - నిర్జీవపు గుంపు
దురాత్మ బలముతో తిరిగెడి గుంపు

||ఏ గుంపు||

2. మెచ్చుకొనుట కిచ్చకంబు లాడెడిగుంపు - నులివెచ్చని గుంపు
చచ్చియుండిన సమాధుల గుంపు

||ఏ గుంపు||

3. కరుణలేక కఠినమైన కరుగని గుంపు - గుర్తెరుగని గుంపు
కరకుగల్గిన కఠోరపు గుంపు

||ఏ గుంపు||

4. యేసువాక్య మనగానేమో ఎరుగని గుంపు - విననియ్యని గుంపు
ముద్రవేసిన మూర్ఖుల గుంపు

||ఏ గుంపు||

5. ధరణి నరుల తరిమి కొట్టు దయ్యపు గుంపు - అదే కయ్యపు గుంపు
పరమతండ్రిని ఎదిరించెడి గుంపు

||ఏ గుంపు||

6. పరమతండ్రి కడకుజేర పరుగులెత్తెడి - నిరపరాధ జనులకు
కావలికాయు కఠినాత్ముల గుంపు ||ఏ గుంపు||

7. సర్వలోక మోసగాడు ఆదిసర్పము - అదే ఘటసర్పము

సర్వభక్తుల బరిమార్చెడి గుంపు ||ఏ గుంపు||

8. వధువు మంద మేయుమర్మమనగ గమనిక - గమనించి తెలుసుకో
గదిలో చేరుకో పదిలపర్చుకో

||ఏ గుంపు||

85

ప: ఏం చేసానయ్యా నీకోసం - ఈ బ్రతుకునిచ్చావని
ఏం మోసానయ్యా నీకోసం - నీవు నన్ను చూచావని
ఒక్కరినైనా ఒక ఆత్మనైనా - రక్షించానా నీకై వెలిగించానా

1. ప్రాణమిచ్చావయ్యా – బుద్ధినిచ్చావయ్యా - మాటలిచ్చావయ్యా నాకు
బ్రతుకు నేర్పావయ్యా - ఎన్ని ఇచ్చినా నిన్నే నేను ఘనపరచానా - నిన్నే
ఎదిరించానా - ఇప్పటికైనా నీ కోసం నే కష్టపడతానయ్యా (2)
నాకున్నవన్ని నీ పనిలో వాడనిస్తానయ్యా (2)

||ఏం చేసానయ్యా||

2. ధనమునిచ్చావయ్యా – ఘనతనిచ్చావయ్యా - శ్రద్ధ నిలిపావయ్యా పోషింప
జేసావయ్యా - ఎన్ని ఇచ్చినా నీకై నేను ఖర్చయ్యానా - నా కడుపు
నింపుకున్నానా

||ఇప్పటికైనా ||

3. ఇల్లునిచ్చావయ్యా – వాహనమునిచ్చావయ్యా - భాగ్యమిచ్చావయ్యా నాకు
సుఖమునిచ్చావయ్యా - ఎన్ని ఇచ్చినా నీకై నేను కష్టించానా
సోమరినైపోయానా

| | ఇప్పటికైనా | |

86

ప:	ఒక్కడే యేసు ఒక్కడే - ఒక్కడే పరిశుద్ధుడు ఒక్కడే
మహా దేవుడు - మహిమనాథుడు
లోకానికి రక్షకుడు యేసు ఒక్కడే

1. పాపిని విడిపించువాడు – యేసు ఒక్కడే
పాపిని ప్రేమించువాడు – యేసు ఒక్కడే
జీవ మార్గమై – సత్య దైవమై - మోక్షానికి చేర్చువాడు యేసు ఒక్కడే
| |ఒక్కడే| |

2. అద్వితీయ దేవుడు - యేసు ఒక్కడే
అద్భుతములు చేయువాడు - యేసు ఒక్కడే
ఆదరించును ఆ రాజ్యమిచ్చును - అనుక్షణము కాపాడు యేసు ఒక్కడే
| |ఒక్కడే| |

3. నిత్యము ప్రేమించువాడు - యేసు ఒక్కడే
నిత్య శాంతి నిచ్చువాడు - యేసు ఒక్కడే
నీ వేదనలో నీ బాధలలో - నీ అండగా నిలుచువాడు యేసు ఒక్కడే
| |ఒక్కడే| |

4. మరణము జయించిన - యేసు ఒక్కడే
మరల రానున్న వాడు - యేసు ఒక్కడే
పరిశుద్ధులను ఆ పరమునకు - కొనిపోవువాడు యేసు ఒక్కడే
| |ఒక్కడే| |

87

ప: ఓ .... వధువు సంఘమా వరుస ఇదేనటపే
పెండ్లి వరుస ఇదేనటపే

1. మార్పుకు తగిన ఓర్పు జూపవు - మనమే వధువనుచు
నేర్పును పొందుము అబ్బును - పెండ్లి కుమారునితో విందు

||ఓ||

2. ప్రియుని గూర్చి సాక్ష్యంబు జెప్పవు పిరికి తనంబేమి - ప్రియుడు జేసిన
మేలులు మరవక - రయముగ జెప్పగదే

||ఓ||

3. పరము నుండి స్వరము వింటున్నానని పలికెదపే కరమును జాపి సత్క్రియ
చేయవు - కఠినతనంబేమి

||ఓ||

4. బొంకులు మానక యింకను నీవు బుద్ధిహీనముగ నున్నావే వంకర క్రియ
కక్షలసూయలు వరుని కయిష్టంబే

||ఓ||

5. సోమరిపై ప్రభు ప్రేమనెరుగక యేమరిపోయెదవా ప్రేమయే భక్తి - ప్రేమయే
శక్తి - ప్రేమయే మన ముక్తి

||ఓ||

6. పరమ దేవుని ప్రసన్నతకై ప్రార్థించుము గదిలో - ధరియింతువు ప్రభు క్రీస్తు స్వరూపం - తనివి తీర్చుకొనుము

||ఓ||

7. క్రమపడుము కడుదీనుడవయ్యా కదలివచ్చు నేను శ్రమపడు సత్య స్థాపితమునకై - చేర్చుకొనును వరుడు

||ఓ||

88

ప: ఓ సంఘుమా సర్వాంగమా - పరలోక రాజ్యపు ప్రతిబింబమా
మెస్సయ్యను ఎదుర్కొనగ - నీతి నలంకరించి సిద్ధపడుమా

1. రాణి ఓఫీరు అపరంజితో - స్వర్ణ వివర్ణ వస్త్రధారణతో
వీణ వాయిద్య తరంగాలతో - ప్రాణేశ్వరుని ప్రసన్నతతో
ఆనందతైల సుగంధాభిషేకము - పొందితివా యేసునందు

||ఓ||

2. క్రీస్తే నిన్ను ప్రేమించెనని - తన ప్రాణ మర్పించెనని
స్వస్థపరచె నిర్దోషముగా - ముడత కళంకము లేనిదిగ
మహిమా యుక్తంబుగా - నిలువగోరె యేసుడు - సహింతువా తీర్పునాడు

||ఓ||

3. చీకటిలో నుండి వెలుగునకు - లోకములో నుండి వెలుపలకు

శ్రీకర్త గుణాతిశయములను - ప్రకటించుటకే పిలచెనని
గుర్తించుచుంటివా - క్రియలను గంటివా – సజీవముగానున్నావా
||ఓ||

4. చల్లగనైన వెచ్చగను - ఉండిన నీ కది మేలగును
నులివెచ్చన స్థితి నీకుండిన - బయటకు ఉమ్మివేయబడుదువేమో
నీ మనస్సు మార్చుకో - తొలి ప్రేమకూర్చుకో ఆసక్తితో రక్షణపొందుమా
||ఓ||

5. కడపటిబూర మ్రోగగనే - కనురెప్ప పాటున మారెదవా
వడిగా మేఘాసీనుడపై - నడియాకాశము పోగలవా
గొఱ్ఱెపిల్ల సంఘమా క్రీస్తురాజు సంఘమా - రారాజు నెదుర్కొనగలవా
||ఓ||

89

ప: ఓ తల్లికన్ననూ ఓ తండ్రి కన్ననూ
ప్రేమించు దేవుడు - క్షమియించు దేవుడు
ప్రేయసి కన్నా ప్రేమించు దేవుడు
ప్రాణాన్ని త్యాగమిచ్చిన నిజ స్నేహితుడు

1. కాలాలు మారినా - కరిగిపోని ప్రేమ
కలువరి చూపినా - క్రీస్తేసు ప్రేమ
ముదిమి వచ్చు వరకు - నిన్నెత్తుకునే ప్రేమ

తల్లియైన మరచిన నిన్ను మరువని ప్రేమ
ప్రేమా.. ప్రేమా.. ఏ లోపం లేనిది క్రీస్తు ప్రేమ
ప్రేమా.. ప్రేమా.. ఏ బదులాశించనిది యేసు ప్రేమ ||
ఓ||

2. పర్వతాలు తొలగిన తొలగిపోని ప్రేమ
పాపులని త్రోయక దరిచేర్చు ప్రేమ (2)
ప్రాణ స్నేహితుడై ప్రాణ మిచ్చిన ప్రేమ (2)
పరలోకమునకు నిన్ను జేర్చు ప్రేమ
ప్రేమా.. ప్రేమా.. ఏ లోపం లేనిది క్రీస్తు ప్రేమ
ప్రేమా.. ప్రేమా.. ఏ బదులాశించనిది యేసు ప్రేమ
||ఓ||

90

ప: కలవంటిది నీ జీవితము – కడుస్వల్పకాలము
విలువైనది నీ జీవితం - వ్యర్థము చేయకుమా - యువకా
అది ఎంతో స్వల్పము యువకా - వ్యర్థము చేయకుమా
బహు విలువైనది - నీ జీవితం - వ్యర్థము చేయకుమా
యువకా - వ్యర్థము చేయకుమా

1. నిన్ను ఆకర్షించే ఈ లోకము - కాటు వేసే విషసర్పము
యువకా అది కాలు జారే స్థలము - ఉన్నావు పాపపు పడగ నీడలో
నీ అంతము ఘోర నరకము - యువకా అదియే నిత్య మరణము

||కల||

2. నిన్ను ప్రేమించు యేసు నీ జీవితం - నూతన సృష్టిగా మార్చును
పాపం క్షమియించి రక్షించును - ఆ మోక్షమందు నీవుందువు
యుగయుగములు జీవింతువు నీవు - నిత్యము ఆనందింతువు

||కల||

3. నీకు భ్రమ కల్గించు పాపేచ్ఛలు - కఠినము చేసెను నీ హృదయము
యువకా నీ కన్నులు మూసివేసెను - చూడు ఇకనైన నీవు ప్రభు
యేసువైపు - అర్పించుము నీ హృదయము యువకా ఆలస్యము
చేయకుమా

||కల||

91

ప: కళ్యాణం కమనీయం
ఈ సమయం అతి మధురం (2)

అ : ప: దేవా రావయ్యా నీ దీవెనలీవయ్యా (2)

1. ఏదెను వనమున యెహోవ దేవా
మొదటి వివాహము చేసితివే (2)
ఈ శుభ దినమున - నవ దంపతులను (2)
నీ దీవెనలతో నింపుమయ్యా

||దేవా రావయ్యా||

2. కానా విందులో ఆక్కరనెరిగి
నీళ్ళను రసముగ మార్చితివే (2)

కష్టములలో నీవే - అండగానుండి (2)
కొరతలు తీర్చి నడుపుమయ్యా

||దేవా రావయ్యా||

3. బుద్ధియు జ్ఞానము సంపదలన్నియు
గుప్తమైయున్నవి నీయందే (2)
ఇహ పర సుఖములు - మెండుగ నొసగి (2)
ఇల వర్ధిల్లగ చేయుమయ్యా

||దేవా రావయ్యా||

92

ప: కన్నీటి లోయలలో పోవునప్పుడెల్లా
కన్నీరు చూచె దేవుడున్నాడు - యేసయ్యున్నాడు

అ.ప: ఏడువకు ఏడువకు నీవు ఏడువకు
కన్నీరు తుడిచె దేవుడున్నాడు - యేసయ్యున్నాడు

1. నూతన క్రియలను చేయువాడు
నూతన అద్భుతములు చేయువాడు

||ఏడవకు||

2. నూతన ద్వారాన్ని తెరచువాడు

నూతన మార్గములో నడిపించును

||ఏడవకు||

3. వ్యాధులైనను బాధలైనను
యేసునాధుడు పరిహరించును

||ఏడవకు||

4. పొంగు సాగరం అణచివేయును
జీవిత యాత్రలో తోడుండును

||ఏడవకు||

5. అప్పుల బాధలా కుటుంబ సమస్యలా
భయపడవద్దు నీవు భయపడవద్దు

||ఏడవకు||

93

ప: కళ్ళు తెరచి చూడు - నీ కళ్ళు విప్పి చూడు
కోతకాలము ఇదే కృపాకాలము – అంత్య కాలము ఇదే ఆపత్కాలము
జనము మీద జనములు - దాడి చేయు కాలము
యుద్ధ వార్త వినుచు - గుండె పగులు కాలము

1. దేవుని ప్రతి దండన కాలము - దేవుని ప్రేమ కృపా కాలము
యుద్ధ వార్తలు భూకంప వార్తలు
కరువు ఖడ్గ భీతి జనులు కూలు కాలము

|| కళ్ళు ||

2. హితబోధను సహియింపని జనములు - దురద చెవులు జనులు కూడు
కాలము - నొప్పిలేని బోధలు నిద్రపుచ్చు బోధకులు
పైకి భక్తి శక్తి లేని జనుల కాలము

|| కళ్ళు ||

3. తిరిగి వచ్చు ఇశ్రాయేలు జనమును - పారిపోవు జనులను గమనించుమా
బబులోను మ్రింగినది - విడుచు వరకు యుద్ధము
లేఖనాలు వింతగా నెరవేరు కాలము

|| కళ్ళు ||

4. కాదు కాదు నిద్రపోవు కాలము - కాదు స్వస్థత తిరునాళ్ల కాలము
పరుగు పందెము - ఇదే యుద్ధరంగము - క్రీస్తు యేసు వీరుడా
నిదురించబోకుమా

|| కళ్ళు ||

94

ప: కదలకుందువు - సీయోను కొండవలె -
బెదరకుందువు - బలమైన సింహంవలె
యేసయ్య నీ (మన) చెంత ఉండగా ఏ చింత నీకింక లేదుగా

1. కష్టములెన్నో కలుగుచున్నను - నిట్టూర్పులెన్నో వచ్చియున్నను
దుష్ట జనములు నీపై దుమికి తరిమిన
భ్రష్ట మనుష్యులు నీమీదికి వచ్చిన

|| కదల ||

2. నీటి వరదలు - నిలువెత్తున వచ్చినా - నిండు సద్రముప్పొంగిపొరలిన
ఆకాశము నుండి - అగ్ని కురిసినన్
ఏనాడు ఏ కష్టనష్టం నీకుండదు

|| కదల ||

3. నీరు కట్టిన తోట వలెను - నిత్యం ఉబుకుచుండు నీటి ఊట వలెను
నీటి కాలువల - యోరన నాటబడి
వర్ధిల్లు వృక్షంవలె - నిక్షేపంగా ఉందువు

|| కదల ||

95

ప: కల్వరి ప్రేమను తలంచునపుడు – కలుగుచున్నది దుఃఖం
ప్రభువా నీ శ్రమలను ధ్యానించునపుడు
పగులు చున్నది హృదయం

1. గెత్సేమనె అను తోటలో - విలపించుచు ప్రార్థించు ధ్వని
నలువైపుల వినబడుచున్నది - పగులుచున్నవి మా హృదయములు
కలుగుచున్నది దుఃఖం

||కల్వరి||

2. సిలువపై నలుగ గొట్టినను - అనేక నిందలు మోపినను
ప్రేమతో వారి మన్నింపునకై
ప్రార్థించిన ప్రియ యేసు రాజా - నీ ప్రేమ పొగడెదను

||కల్వరి||

3. మమ్ముకను నీ వలె మార్చుటకై - నీ జీవమును ఇచ్చితివే

నేల మట్టుకు తగ్గించుకొని - సమర్పించితిమి నీ కరములలో
మమ్ముము నడిపించుము

||కల్వరి||

96

ప: కల్వరి గిరిలోన సిల్వలో శ్రీయేసు
పలు బాధలొందెను – ఘోరబాధలు పొందెను (2)
నీ కోసమే అది నా కోసమే (2)

1. ప్రతివానికి రూపు నిచ్చె అతనికి రూపు లేదు (2)
పదివేలలో అతిప్రియుడు పరిహాసములనొందినాడు (2)

||నీ కోసమే||

2. అందరి దోషము మోసి - పొందెను ఘోర వ్యాధి
నిలువెల్ల గాయాలు పొంది - విలువైన స్వస్థత నిచ్చె

||నీ కోసమే||

3. వధ చేయబడు గొర్రెవలె - బదులేమీ పలుకలేదు (2)
దూషించు వారిని చూచి - దీవించి క్షమియించె చూడు (2)

||నీ కోసమే||

4. సాతాను మరణమున్ గెల్చి - పాతాళ మందు గూల్చి (2)
సజీవుడై లేచినాడు - స్వర్గాన నిను చేర్చినాడు (2)

||నీ కోసమే||

5. ధారగా రక్తంబు కారి దాహము దహమనెను
పారబోయబడి పాపంబుగా చేయబడెన్

97

ప:	కాలం సమయం నాదేనంటూ అనుకుంటున్నావా
రోజులన్నీ నావేనంటూ జీవిస్తున్నావా
ఆ దేవుని ముందర నిలిచే రోజుంది - ఆ దేవునికి బదులిచ్చే రోజుంది
ఆ దేవునికి లెక్క చెప్పే రోజు ఉంది

అ:ప:	ఆగవేమయ్య సువార్త వినవయ్యా - నీ గుండె తలుపు తెరిచి యేసుని
పిలువయ్య - ఆగవేమమ్మా ఈ వార్త వినవయ్యా - నీ గుండె తలుపు
తెరిచి యేసుని పిలవమ్మా

1. జరుగుచున్న రోజులు కావు నీవి కావు - దానంగా దేవుడు నీకు ఇచ్చినట్టి
ఈవులు - వడివడిగా రోజులు పరిగెడుతున్నాయి - తరుణాలు ఎన్నో -
చేజారిపోతున్నాయి

||కాలం||

2. నీ అందచందాలు క్షణభంగురాలు - నీకున్న మేడమిద్దెలు కావు శాశ్వతాలు
నిత్యానందం లోకం వైపు లేదండీ - క్రీస్తుతోడ మనమందరము
కాపురముండాలి

||కాలం||

3. చూసావా భూకంపాలు వరదలు వైపరీత్యాలు - పరిశుద్ధ గ్రంథంలో ఇవి
వ్రాయబడిన సూచనలు - నిన్నటి వరకు కొరతే లేదని అన్నారు
ఒక్క ఘడియలు ఎందరెందరో బికారులయ్యారు

||కాలం||

4. సిద్ధపడిన వారి కోసం పరలోకపు ద్వారాలు - తెరిచి ఉన్న తలుపులు
పలుకు స్వాగతాలు - సిద్ధపాటు లేని వారికి నరకపు ద్వారాలు
మండే అగ్ని గుండములో ఆరని వేదనలు

||కాలం||

98

ప : క్రీస్తులో జీవించిన నాకు - ఎల్లప్పుడు విజయమున్నది
విజయం-విజయం (8) - హల్లెలూయ-హోసన్నా (2)

1.ఎన్నెన్నో కష్టాలొచ్చిన - నేను దిగులు చెందను
ఎవరు ఏమన్నను - నేను సొమ్మసిల్లిపోను

||క్రీస్తు||

2.అగ్ని మధ్య నడచిన - నేను కాలిపోకుందును
నదులను దాటినపుడు – నేను మునిగిపోకుందును

||క్రీస్తు||

3.అపవాది అధికారము - నా యేసు తీసుకున్నాడు
సిలువలో వేసినాడు - యేసు పాదములతో త్రొక్కినాడు

||క్రీస్తు||

4.మేఘాల మధ్యలో - నా యేసు రానున్నాడు

చెయ్యి పట్టి నడుపును - యేసు కన్నీలను తుడుచును ॥క్రీస్తు॥

99

ప : క్రీస్తు రాకడ సమీపము - కురియును కడవరి - వర్షము
తడబడక త్వరపడుమా - త్వరితమే రక్షణ పొందుమా - 2

1. దేవుని నెరుగక నీవిలలో - దురితము నొందుచు తిరిగెదవా
దినములు దుర్దినములాయెను
దినమొక ఘడియగా మారెను

॥క్రీస్తు॥

2. సింహము పోలిన రూపము - కలవరపరచును రాకడలో
పరిశుద్ధులందరు ఎత్తబడుదురు
పాపులందరు పారిపోదురు

॥క్రీస్తు॥

3. కరువులు వచ్చును ధరయందు - మానవులందరు శ్రమ పడుదురు
కాలము వ్యర్థము చేయకుమా
క్రీస్తుని మార్గమున నడువుమా

॥క్రీస్తు॥

100

ప : కుతుహులమార్భాటమే నా యేసుని సన్నిధిలో
ఆనందమానందమే - నా యేసుని సన్నిధిలో

1. పాపమంత పోయెను రోగమంత తొలగెను యేసుని రక్తములో
క్రీస్తు నందు జీవితం కృప ద్వారా రక్షణ - పరిశుద్ధ ఆత్మలో

||కుతూహల||

2. దేవాది దేవుడు ప్రతిరోజు నివసించే - దేవాలయం నేనే
ఆత్మలోన దేవుడు గుర్తించె నన్ను- అద్భుతమద్భుతమే

||కుతూహల||

3. శక్తినిచ్చు యేసు జీవమిచ్చు యేసు - జయంపై జయమిచ్చును
ఏకముగా కూడి హోసన్నా పాడి - ఊరంతా చాటెదము

||కుతూహల||

4. బూరధ్వనితో పరిశుద్ధులతో యేసురానైయుండే
ఒక్క క్షణములోనే రూపాంతరమొంది మహిమలో ప్రవేశిద్దాం

||కుతూహల||

101

ప : క్రైస్తవ జీవితం - సౌభాగ్య జీవితం - ప్రభుయేసు బిడ్డలకానంద జీవితం
కష్టముల్ వచ్చిన - నష్టముల్ వచ్చిన - శ్రీ యేసు నాయకుడు ఉత్తమ మిత్రుడు

1. లోకాశయములు మారిపోయినపుడు - లోకులందరు చేయి విడచినను
స్వంత సహోదరులు త్రోసివేసినను - శ్రీ యేసు నాయకుడు ఉత్తమ మిత్రుడు

|| క్రైస్తవ ||

2. అంధత్వం భూమిలో వ్యాపించినను - రాజులు నాయకులు శత్రువులైన -
అగ్నిగుండములో - సింహపు బోనులో దానియేలు దేవుడు నాకు
తోడుగానున్నాడు

|| క్రైస్తవ ||

3. స్వంత వారందరు మరణించినను - దుఃఖము ఎందుకు దేవుని బిడ్డలకు
బాంబులు పడినను ఇండ్లు నశించినను - దేవుని బిడ్డలు పాటలు పాడెదరు

|| క్రైస్తవ ||

4. ఇంతమంచి కాపరి - ఉత్తమ మిత్రుడు - నిత్యత్వ రాజుడు తోడుగ
నున్నాడు - ఎందుకు భారము - ఎందుకు వ్యాకులం
దేవుని బిడ్డలు పాటలు పాడుదురు || క్రైస్తవ ||

5. బూరధ్వని వినే - సమయమాయెను
శ్రమ పొంది నే ప్రియుని చూచెద - ఎప్పుడు వస్తారో - నన్ను చేర్చుటకు
ఎంత కాలముండాలి యీ భువిలో

|| క్రైస్తవ ||

102

ప : క్రైస్తవుడా! నీ స్థితి ఏమి - యౌవ్వనుడా! నీ గతి యేమి
గగనము చీల్చుకొని ప్రభువు - త్వరలో రానైయున్నాడు
త్వరపడుమా - ఇదియే సమయం

1. పశ్చాత్తాపము పొందితివా - పాపములను నీవు వదిలితివా

సత్య సువార్తను నమ్మితివా - మారు మనస్సు నీవు పొందితివా
లేనిచో నీ గతి ఏమగునో

||క్రైస్తవుడా||

2. దుష్టుల గుంపులు వీడితివా - అపహాసకులను వదిలితివా
రూపాంతరమును పొందితివా - రక్షణ సాక్ష్యము చెప్పితివా
లేనిచో నీ గతి ఏమగునో

||క్రైస్తవుడా||

3. మిషను సంస్థలను విడిచితివా - త్రిత్వపు బోధను మరచితివా
అపొస్తుల బోధను నమ్మితివా - యేసు నామమును ఎరిగితివా
లేనిచో నీ గతి నాశనమే

||క్రైస్తవుడా||

103

ప : గాఢాంధకారములో నేను తిరిగిననూ (2)
నేనేల భయపడుదు నాతోడు నీవుండగా (2)

1. ఎన్నెన్నో ఆపదలు - నన్ను చుట్టినను (2)
నిన్ను తలచినచో - నన్నువిడనాడు (2)
అన్ని కాలముల - నిన్నేస్మరియింతు (2)
ఎన్నరానివయా - నీకున్న సుగుణములు (2)

||గాఢాంధ||

2. నాకున్న మనుజులెల్ల - నన్ను విడచినను (2)
నా దేవా ఎపుడైనా - నన్ను విడచితివా (2)

నా హృదయ కమలమున - నిన్నే నిలిపెదన్ (2)
నీ పాద కమలములన్ నా దేవా కొలిచెదను (2)

||గాఢాంధ||

104

ప : గ్రామమా నా ప్రియ గ్రామమా - గ్రామమా (ఏడిద)
గ్రామమా యేసయ్య మాట వినుము నా గ్రామమా
సువార్త బాట నడువు - నా గ్రామమా

1. నిజదేవుడు భూమి మీద నరునిగా జనియించెను - పరలోకపు వార్తలెల్ల ప్రజలకు వినిపించెను - సర్వలోక ముక్తికై సిలువ పై బలియాయెను

||గ్రామమా||

2. నీ కులము నీ మతము - నీ కలిమి నీ బలిమి - నిను రక్షించగలేవు నిజమిది నా గ్రామమా - యేసు నాథుడొక్కడే - నీకు తగిన దేవుడు

||గ్రామమా||

3. మృత్యుంజయుడైన యేసు - శత్రువుని జయించెను - పశ్చాత్తాపము నొందిన పాపిని క్షమియించెను - పాప శాపవ్యాధులన్ - బాపి శాంతినిచ్చెను

||గ్రామమా||

4. ఇదియే రక్షణ దినము - ఇదియే తగు సమయము
ముదమారగ ప్రభు యేసుకు మది నొసగుము సోదరా
ఇరుగు పొరుగువారికి - యేసుమాట చాటవా

||గ్రామమా||

105

ప : చాలా గొప్పోడు చాలా చాలా గొప్పోడు
నేను నమ్మిన నా యేసుడు
చాలా మంచోడు చాలా చాలా మంచోడు
నాకు దొరికిన నా యేసుడు (2)

మాటలలో చెప్పలేనంత
చేతలలో చూపలేనంత (2)

అ: ప : చాలా చాలా చాలా చాలా చాలా గొప్పోడు
చాలా చాలా చాలా చాలా చాలా మంచోడు

1. నా పాప శిక్షను తాను మోసెను
నా కొరకు కలువరిలో త్యాగమాయెను
తన ప్రేమ వర్ణానాతీతం - తన జాలి వర్ణనాతీతం
||చాలా చాలా ||

2. యేసయ్యకు సాటి ఎవ్వరు లేరు
జగమంతా వెతికిన కానరారులే
తన ప్రేమ వర్ణనాతీతం - తన జాలి వర్ణనాతీతం
||చాలా చాలా ||

106

ప : చూడుము యీ క్షణమే కల్వరిని - ప్రేమ ప్రభువు నీకై నిలుచుండెను

గొప్ప రక్షణనివ్వ శ్రీయేసుడు - సిలువలో ప్రేలాడుచున్నాడుగా

1. మానవులెంతో చెడిపోయిరి - మరణించెదమని తలపోయక
ఎరుగరు మరణము నిక్కమని - నరకమున్నదని వారెరుగరు

||చూడుము||

2. ఇహమందు నీకు కలవన్నియు - చనిపోవు సమయాన వెంటరావు
చనిపోయినను నీవు లేచెదవు - తీర్పున్నదని ఎరుగు ఒక దినమున

||చూడుము||

3. మనలను ధనవంతులుగ జేయను - దరిద్రుడాయెను మన ప్రభువు
రక్తము కార్చెను పాపులకై - అంగీకరించుము శ్రీయేసుని

||చూడుము||

4. శిలువపై చూడుము ఆ ప్రియుని - ఆ ప్రేమకై నీవు ఏమిత్తువు
అర్పించుకో నీదు జీవితము - ఆయన కొరకు జీవించుము

||చూడుము||

107

ప : జయశీలుడా మా యేసయ్యా - జీవించు వాడా మెస్సయ్యా
జయమిచ్చు వాడా స్తోత్రముల్ - నా ప్రాణప్రియుడా స్తోత్రము
ఆ. . ఆ. . ఆ. . ఆ. . హల్లెలుయా - ఆ. . హల్లెలూయా

1. బలమిచ్చు వాడా బలవంతుడా - శక్తి నిచ్చు వాడా శక్తిమంతుడా
తృప్తినిచ్చు వాడా తనయులకు - ముక్తి నిచ్చు వాడా మృత్యుంజయుడా
మాకై మరల రానుంటివా యేసు

||జయ||

2. ఆదియు అంతము నీవేగా - ఆరాధ్యుండవు నీవేగా - అత్యున్నతుడా అతి ప్రియుడా - ఆత్మస్వరూపి ఆశ్రయుడా - అనిశము నిన్నే కీర్తింతును యేసు

||జయ||

3. నీవే దిక్కని నమ్మితిమి - నిన్నే గురిగా ఎంచితిమి - నీవే మాకు తండ్రివి - నీకు సమస్తము సాధ్యమే - నీపై సర్వం మోపితిమి యేసు

||జయ||

108

ప : జీవింతు నేను ఇక మీదట – నా కొరకే కాదు
యేసు కొరకే జీవింతును - నన్ను ప్రేమించిన – ప్రియ యేసు కొరకే
నాకై ప్రాణమిచ్చిన – ప్రభు యేసు కొరకే
జీవింతును జీవింతును - జీవింతును జీవింతును

1. నీ ఉన్నత పిలుపుకు లోబడుదున్ - గురివైపునకే - బహుమానము పొందగ పరుగిడుదున్ - వెనుకవున్నవన్నీ మరతును – ముందున్నవాటి కొరకే నే వేగిరపడుదును - నన్ను ప్రేమించిన యేసుని చూతును నాకై ప్రాణమిచ్చిన ప్రభుని వెంబడింతును - గురి వైపుకే – పరుగెడుదును - వెనుదిరుగను – వెనుదిరుగను

||జీవింతు||

2. శ్రమయైనా బాధైననూ – హింసయైనా - కరువైనా ఎదురైననూ - ఉన్నవైన రాబోవునవైనా – అధికారులైనా - ఎత్తైనా లోతైననూ - నన్ను ఎడబాపునా ప్రభుప్రేమ నుండి - నేను విడిపోదునా ప్రభు నీడనుండి - జీవింతును – నా యేసుతో - జయమిచ్చును – నా యేసుడే

||జీవింతు||

109

ప : జీవనదిని నా హృదయములో
ప్రవహింప చేయుమయ్యా (2)

1. శరీర క్రియలన్నియు
నాలో నశియింప చేయుమయ్యా (2)

||జీవ||

2. బలహీన సమయములో
నీ బలము ప్రసాదించుము (2)

||జీవ||

3. ఎండిన ఎముకలన్నియు
తిరిగి జీవింప చేయుమయ్యా (2) ||
జీవ||

4. ఆత్మీయ వరములతో
నన్ను అభిషేకం చేయుమయ్యా (2)

||జీవ||

110

ప : జుంటె తేనె ధారల కన్నా - యేసు నామమే మధురం
యేసయ్య సన్నిధినే మరువజాలను (2)
జీవితకాలమంతా ఆనందించెదా - యేసయ్యనే ఆరాధించెదా

1. యేసయ్య నామమే బహు పూజనీయము - నాపై దృష్టి నిలిపి సంతుష్టిగా
నను ఉంచి - నన్నెంతగానో దీవించి - జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసెనే
||జంటె||

2. యేసయ్య నామమే బలమైన దుర్గము - నా తోడై నిలిచి క్షేమముగా నను
దాచి - నన్నెంతగానో కరుణించి - పవిత్ర లేఖనాలతో ఉత్తేజింపజేసెనే
||జంటె||

3. యేసయ్య నామమే పరిమళ తైలము - నాలో నివసించి సువాసనగా నను
మార్చి -నన్నెంతగానో ప్రేమించి - విజయోత్సవాలతో ఊరేగింపజేసెనే
||జంటె||

111

ప : జై జై యేసు రాజా జై జై - రాజాధిరాజా నీకే జై

1. పాప కూపములో పడియున్న - నన్ను జూచి చేయిజాచి
చక్కగ దరికి జేర్చితివి
||జై||

2. సిలువ రక్తములో నను కడిగి - పాపమంత పరిహరించిన
పావనుడగు నా ప్రభుయేసు
||జై||

3. నీతిహీనుడనైన నాకు - నీతి రక్షణ వస్త్రములను
ప్రీతితో నొసగిన నీతి రాజా
||జై||

4. మంటి పురుగునైన నన్ను - మంటినుండి మింటజేర్చిన
మహా ప్రభుండ నీకే జై జై

||జై||

5. పాప శాపగ్రస్తుడనైన - నన్ను గూడ నీ స్వకీయ
సంపాద్యముగా జేసితివి

||జై||

6. రాజులైన యాజక గుంపులో- నన్ను గూడ నీ సొత్తైన
పరిశుద్ధ జనములో జేర్చితివి

||జై||

7. తల్లియైన మరచిన మరచును - నేను నిన్ను మరువననిన
నమ్మకమైన నా ప్రభువా

||జై||

8. అధిక స్తోత్రార్హుండవైన ఆది యంతము లేని స్వామి
యుగయుగములకు నీకే జై

||జై||

112

ప : తల్లీ నిన్ను మరచినా మరువడు విడువడు - ఎడబాయడు
తండ్రీ నిన్ను విడచినా మరువడు విడువడు ఎడబాయడు
అరచేతుల్లో నిన్ను చెక్కుకున్నాడు అంతము వరకు నిన్ను విడువడు - 2

1. జలములలో నేను వెళ్ళినను - అగ్ని మధ్యలో నడచినను
జలములు నాపై పొర్లిపారవు - జ్వాలలు నన్ను కాల్చజాలవు

ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు

||తల్లి||

2. ఆకలైనా దప్పికైనా - వ్యాధులైనా బాధలైనా
నీ వాక్యము నన్ను బ్రతికించెను – నా బాధలో నెమ్మదినిచ్చెను
ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు

||తల్లి ॥

3. ఆకాశమా ఆలకించుమా - ఓ భూమి చెవి యొగ్గుమా
సామాన్యులేమి సామంతులేమి - ధనికులేమి దరిద్రులేమి
లోక నివాసులురా మీరందరూ - యేసయ్య మాటను వినగ రండి
ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు

||తల్లి ॥

113

ప: తప్పించుకొందువా - దేవుని యొద్ద నుండి
నీవు తప్పించుకొందువా - దేవుని ఉగ్రత నుండి
రాజువైనా అధికారివైనా - తప్పించుకొందువా
ఘనుడవైనా ధనవంతుడవైనా - బలవంతుడవైనా తప్పించుకొందువా

1. ఆదాము తప్పించుకొనెనా - ఆకాను తప్పించుకొనెనా
ఆకాశముకెక్కినా - సముద్రములో దాగినా తప్పించుకొందువా
శిక్షను తప్పించుకొనలేవుగా
యేసుకు మరుగై ఉండలేవుగా

||తప్పి||

2. ఏశావు తప్పించుకొనెనా - కయీను తప్పించుకొనెనా
అననీయ సప్పీరాలు ఆత్మను మోసం చేసి హతులైపోయిరి
వారు తప్పించుకొనలేదుగా యేసుకు మరుగై ఉండలేదుగా

||తప్పి||

3. ఎంత ఘోర పాపులనైనా - యేసు ప్రేమించి రక్షించును నేడే
ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యం చేసినా తప్పించుకొందురా
ఉగ్రతను తప్పించుకొనలేరుగా

||తప్పి||

114

ప : తనువును నమ్మి తండ్రిని మరచి - దిన దినమును
జీవించెదవా - కనికర హృదయుడు యేసుని నమ్మక
కాలము వ్యర్థపరచెదవా (2)

1. అలనాడా ధనికుడు సుఖభోగములను - ప్రేమించి మురియుచుండా
బలమగు దేవుడు ధనికుని అపుడే - ఇలలో నుండి పిలిచెగదా

|| తనువు ||

2. రాజ్యము కొరకై రంకెలు వేసి - రాజులు పదవులు కోల్పోయి
రాజ్యపు కాంక్షల చేతను మృతులై - రాజగు యేసుని విడచిరిగా

|| తనువు ||

3. అందము కొరకై ఆభరణములు - అలంకరించుకొనుటేల
పొందుగ సత్రియలు వినయంబే - పూబోనులకందంబె గదా

|| తనువు ||

4. అప్పగించితివి నీ అవయవములు - తప్పుడు క్రియలకు పూర్వంబు
అప్పగించుము నీతికొరకు నీ - విప్పుడు ప్రభుని సన్నిధిలో

|| తనువు ||

5. దేహము దేవుడిచ్చెను నీకు - దేవుని మహిమ కొరకేగా
దేహమునందు దేవుని ఆత్మ - దివ్యముగా నివసించునుగా

|| తనువు ||

6. ఆత్మయు తనువు ప్రాణము ప్రభుకై - ప్రీతితో సమర్పించుకొని
అతి పరిశుద్ధత పొందుము నీవీ - స్థితిలో ధన్యుడవయ్యెదవూ || తనువు ||

115

ప : తరతరాలలో - యుగయుగాలలో - జగజగాలలో దేవుడు – దేవుడు
యేసే దేవుడు - హల్లెలూయా - హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ

1. భూమిని పుట్టింపక మునుపు - లోకపు పునాది లేనపుడు
దేవుడు - దేవుడు - యేసే దేవుడు

||తర||

2. పర్వతములు పుట్టకమునుపు - నరునికి రూపము లేనపుడు
దేవుడు - దేవుడు - యేసే దేవుడు

||తర||

3. తండ్రి కుమార ఆత్మలు - ఒక్కటైయున్న రూపము

దేవుడు - దేవుడు - యేసే దేవుడు

||తర||

4. సృష్టికి శిల్పకారుడు - జగతికి ఆది పురుషుడు
దేవుడు - దేవుడు - యేసే దేవుడు

||తర||

5. నిన్న నేడు నిరంతరం - ఒకటైయున్న దేవుడు
దేవుడు దేవుడు - యేసే దేవుడు

||తర||

116

ప : దారి తప్పిపోతున్నావా విశ్వాసి
నీ తీరమేదో గమనించావా విశ్వాసి - నీ గమ్యమేదో గమనించావా విశ్వాసి

1. ఈ లోకం ముళ్ళబాట – విశ్రాంతి లేని చోటు - యేసే జీవపు బాట - సాగిపో ఆయన వెంట - యేసుతో నీవుంటావా విశ్వాసి ఈ - లోకం విడిచి రానంటావా విశ్వాసి

||దారి||

2. ఓడలో నల్లని కాకి – చూడపంపె ఈ లోకానికి - చూడ చూడ లోకం రుచి - ఓడ మరిచిపోయె కాకి - పావురంలా మళ్ళొస్తావా విశ్వాసి - కాకిలాగ రానంటావా విశ్వాసి

||దారి||

3. ఓడలో ఉన్ననాడు - యేసు నీకు తోడుంటాడు - ఆశలన్ని తీరుస్తాడు - ఆశ్రయంగా నీకుంటాడు - యేసుతో నీవుంటావా విశ్వాసి నీ - సంస్థ విడిచి రానంటావా విశ్వాసి

||దారి||

4. మళ్ళిపోకు మాయాలోకం - చూడు చూడు చక్కని సమయం - వేడుకో యేసునిపాదం - చేరుకో ఆయన రాజ్యం - సత్యంలోకి తిరిగొస్తావా విశ్వాసి నీ - స్నేహం విడిచి రానంటావా విశ్వాసి

||దారి||

117

ప : దేవా నీ దివ్య వాక్యము ఈవిగ మాకు దొరికెను
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1. పాపముతో నిండిన మమ్ము - దీపము వంటి వాక్యమే
కల్వరికి నడిపించి - కలుషములను తొలగించి
మా హృదయము వెలిగించెను ఆ..

||దేవా||

2. పాలవంటి వాక్యము - తేనె కంటె మధురము
వెండి బంగారముల - వెల ఎంతయైనను
తులతూగవు నీవాక్యముతో ఆ..

||దేవా||

3. నిర్మల క్షీరము వంటిది - నిత్యానందము వంటిది
నీ పాలతో మము పెంచి - నీ కోటలో మము ఉంచి
నీ బలము మాకీయుమా ఆ..

||దేవా||

4. సుత్తై మెత్తన చేయును - విత్తనమై ఫలియించును
ఖడ్గము వలె దూయుచూ - కలుషముల కోయుచూ
నీ మహిమను మాకీయుమా ఆ...

||దేవా||

5. అద్దమువలె దిద్దును మమ్మున్ - అగ్నియై కాల్చున్ చెత్తన్
నీ వాక్యము వివరించి - మా లోటును సవరించి
నీ రూపం మీకీయుమా ఆ... ||దేవా||

6. నీ వాక్యముతో నింపితివి - నీ సాక్షులుగా పంపితివి
నీ చేతిలో మము దాచి - నీ చూపుతో మము కాచి
నీ సన్నిధి మాకీయుమా ఆ..

||దేవా||

118

ప : దేవునియందు నిరీక్షణ నుంచి
ఆయనను స్తుతించు నా ప్రాణమా (2)

1. ఏ అపాయము రాకుండ నిన్ను – దివారాత్రులు కాపాడువాడు
ప్రతిక్షణం – నీ పక్షముండు – రక్షకుడు (2)

||దేవుని||

2. చీకటిని వెలుగుగా చేసి – ఆయన నీ ముందు పోవువాడు (2)

సత్యమగు – జీవమగు – మార్గమేసే (2)

||దేవుని||

3. నీకు సహాయము చేయువాడు – సదా ఆదుకొనువాడు ఆయనే (2)

ఆధారము – ఆదరణ – ఆయనలో (2)

||దేవుని||

4. తల్లి తన బిడ్డను మరచిననూ – మరువడు నీ దేవుడు నిన్ను (2)

తల్లికన్నా – తండ్రికన్నా – ఉత్తముడు (2)

||దేవుని||

5. నీకు విరోధముగా రూపించిన – ఏ విధ ఆయుధమును వర్ధిల్లదు (2)

శత్రువులు – మిత్రులుగా – మారెదరు (2)

||దేవుని||

6. పర్వతములు తొలగి పోయిననూ – తన కృప నిన్ను ఎన్నడు వీడదు (2)

కనికర – సంపన్నుడు – నా దేవుడు (2)

||దేవుని||

7. స్తుతి మహిమలు నీకే ప్రభు – నిత్యము నిన్నే కొనియాడెద (2)

హల్లెలూయ – హల్లెలూయ – హల్లెలూయ (2)

||దేవుని||

ప :   దేవర నీ దీవెనలు - ధారాళముగను వీరలపై
బాగుగ వేగమే దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను (2)

1. దంపతులు దండిగ నీ - ధాత్రిలో వెలయుచు సంపదలన్
సొంపుగ నింపుగ పెంపగుచు - సహింపున వీరు సుఖించుటకై
||దేవర నీ||

2. ఈ కవను నీ కరుణన్ - ఆఖరు వరకును లోకములో
శోకము లేకయే ఏకముగా - బ్రాకటముగను జేకొనుము
||దేవర నీ||

3. సాధులుగన్ జేయుటకై - శోధనలచే నీవు శోధింపగా
కదలక వదలక ముదమున నీ - పాదము దాపున బాదుకొనన్
||దేవర నీ||

4. ఇద్దరు వీరిద్దరును - శుద్ధులై నిన్ను సేవించుటకై
శ్రద్ధతో బుద్ధిగ సిద్ధపడన్ - దిద్దుము నీ ప్రియ బిడ్డలుగన్
||దేవర నీ||

5. వాసిగ నీ దాసులము - చేసిన ఈ మొఱల్ దీసికొని
మా సకలేశ్వర మా ప్రభుడా - యేసుని పేరిట బ్రోవుమామేన్
||దేవర నీ||

120

ప :   దేవుని ఆలయము - పరిశుద్ధాత్ముని నిలయము
కూడెదము వేడెదము - ప్రభునిల పూజింతుము (2)

1. క్రీస్తేసు మూలరాయిగను - అపోస్తుల పునాది మీద

కట్టబడి ప్రభువునందు – దేవాలయముగను ||

దేవుని||

2. సజీవమైన రాళ్ళనుండి - ఆత్మసంబంధమే మందిరము
అమర్చబడి - ప్రభువునందు - అభివృద్ధి పొందుచున్నది

|| దేవుని ||

3. ఈ దేహము దేవుని ఆలయము - దేవుడు మలచిన మందిరము
ఆత్మతోను - సత్యముతో - ఆరాధించెదము

|| దేవుని ||

4. జీవించువాడు క్రీస్తేసే - జీవనజ్యోతి ఆయనే
నీతితోను - విశ్వాసముతో - యేసుతో సాగెదము

|| దేవుని ||

121

ప : దేవుని సముఖ జీవ కవిలెలో - నీ పేరున్నదా ఆఆఆ
నీ పేరున్నదా

1. జీవవాక్యము నిలలో చాటుచు - జీవితములనర్పించిరే
హతసాక్షుల కవిలెలో - నీ పేరున్నదా - ఆ....... నీ పేరున్నదా

|| దేవుని ||

2. ఆకాశమండలములలో తిరిగె - అంధకార శక్తులను గెలిచిన

విజయ వీరుల కవిలెలో - నీ పేరున్నదా - ఆ...... నీ పేరున్నదా

|| దేవుని ||

3. పరిశుద్ధ యెరుషలేము సంఖ్య - పరిశుద్ధ గ్రంథము సూచించు
సర్వోన్నతుని పురములలో - నీ పేరున్నదా ఆ...... నీ పేరున్నదా

|| దేవుని ||

4. దేవుని సన్నిధి మహిమ ధననిధి - దాతను వేడి వరము పొందిన
ప్రార్థన వీరుల కవిలెలో - నీ పేరున్నదా - ఆ..... నీ పేరున్నదా

|| దేవుని ||

5. పరము నుండి ప్రభువు దిగగా - పరిశుద్ధులు పైకెగయునుగా
పరిశుద్ధుల కవిలెలో - నీ పేరున్నదా ఆ.... నీ పేరున్నదా

|| దేవుని ||

122

ప : దేవుడే మన పక్షమై యుండగ - రక్షణ దుర్గమై యుండగ - కోటయు
కొండై - యుండగ - ఆదరణ కర్తై యుండగ

అ.ప || క్రీస్తు ప్రేమ - నుండి మనలను ఎడబాపు వారెవరు
వేరుచేయగల - వారెవ్వరిలలో

1. మనము క్రీస్తునందుండగా - క్రీస్తు మనయందుండగా
మనము క్రీస్తుతో - క్రీస్తు మనతో - అనుదినం నడచుచుండగ

|| దేవుడే ||

2. క్రీస్తు నిజమైన ద్రాక్షావల్లి - మనము తీగలై యుండగ
క్రీస్తులో ఆత్మీయ ఫలములు - దిన దినం ఫలించుచుండగా

|| దేవుడే ||

3. బంధము నిర్బంధమైనను - కష్టములు కరువైనను
అపవాది శోధనలు ఉరులు - ఎన్నెన్నో పైబడినను

|| దేవుడే ||

4. మన వెలుగు మన మరుగు - జీవము ఈ నిరీక్షణయు
మన ఆశ్రయముల ఆధారం - నిత్యము క్రీస్తుయి యుండగ

|| దేవుడే ||

123

ప : దేవుని వారసులం - ప్రేమ నివాసులము
జీవన యాత్రికులం - యేసుని దాసులము
నవయుగ సైనికులం - పరలోక పౌరులము - హల్లెలూయ

1. దారుణ హింసలలో - దేవుని దూతలుగా ఆరని జ్వాలలలో - ఆగని
జయములతో - మారని ప్రేమ సమర్పణతో - సర్వత్ర యేసుని కీర్తింతుము

|| దేవుని ||

2. పరిశుద్ధాత్మునికై - ప్రార్థన సలుపుదము పరమాత్ముని రాక - బలము
ప్రసాదింప - ధరణిలో ప్రభువును జూపుటకై - సర్వాంగ హోమము
జేయుదుము

|| దేవుని ||

3. అనుదిన కూటములు - అందరి గృహములలో ఆనందముతోను
ఆరాధనలవగ - వీనుల విందగు పాటలతో - ధ్యానము చేయుచు
మురియుదము

|| దేవుని ||

4. సజీవ సిలువ ప్రభు - సమాధి గెలుచుటచె - విజేత ప్రేమికులం
విధేయ బోధకులం - నిజముగ రక్షణ ప్రబలుటకై - ధ్వజముగ సిలువను
నిలుపుదుము

||దేవుని ||

5. గోధుమగింజవలె క్రీస్తుడు చావగను - నాధుడు మరణములో శాశ్వత
జీవమును - నిధులుగ పండించి లేవగను - నరజాతికి రక్షణ లభియించె

|| దేవుని ||

6. హతసాక్షుల కాలం - అవనిలో చెలరేగ - గతకాలపు సేవ
గొల్గొత గిరిజేర - భీతులలో బహు రీతులలో - నూతన లోకము
కాంక్షితుము

|| దేవుని ||

7. ప్రభువును చూచుటకై - ప్రజలందరు రాగా - విభు మహిమను గాంచ
విశ్వమె మముగోర - శుభములు గూర్చుచు మాలోనా - శోబిల్లు యేసును
జూపుదుము

|| దేవుని||

124

ప : ధన్యుడుగా నీవున్నావా నీకు స్వర్గమే - అన్యుడుగా నీవున్నావా నీకు
నరకమే - స్వర్గం కావాలో నీకు నరకం కావాలో - ఏది కావాలో ఇప్పుడే

నిర్ణయించుకో - 2

1. యేసయ్యా మార్గమందెప్పుడు - నడుచువారే ధన్యులు
దేవుడు తమకు సమీపముగా - ఉండువారే ధన్యులు

||ధన్య||

2. దేవుని ధర్మశాస్త్రము - అనుసరించువారే ధన్యులు
ప్రభువు నందు నమ్మికతో - నిలుచువారే ధన్యులు

||ధన్య||

3. దేవుని మందిరమందెప్పుడు - నివసించువారే ధన్యులు
యేసయ్య వలన బలమునొందు - మనుష్యులందరు ధన్యులు

||ధన్య||

125

ప : నడిపించు నా నావ - నడి సంద్రమున దేవా
నవజీవన మార్గమున - నా జన్మ తరియింప

1. నా జీవిత తీరమున - నా అపజయ భారమున - నలిగిన నా
హృదయమును - నడిపించుము లోతునకు - నా యాత్మ విరబూయ - నా
దీక్ష ఫలియింప - నా నావలో కాలిడుము - నా సేవ జేకొనుము

|| నడి ||

2. రాత్రంతయు శ్రమపడినా - రాలేదు ప్రభూ జయము - రహదారులు
వెదకినను - రాదాయెను ప్రతిఫలము - రక్షించు నీ సిలువ - రమణీయ
లోతులలో - రతనాలను వెదకుటలో - రాజిల్లు నా పడవ

|| నడి ||

3. ఆత్మార్పణ చేయకయే - ఆశించితి నీ చెలిమి - అహమును ప్రేమించుచునే అరసితి ప్రభు నీ కలిమి - ఆశ నిరాశాయే – ఆవేదనెదురాయె - ఆధ్యాత్మిక లేమిగని - అల్లాడె నావలలో

|| నడి ||

4. ప్రభు మార్గము విడచితిని - ప్రార్థించుట మానితిని - ప్రభు వాక్యము వదలితిని - పరమార్థము మరచితిని - ప్రపంచ నటనలలో - ప్రావీణ్యమును బొంది - ఫలహీనుడనై ఇపుడు - పాటింతు నీమాట

|| నడి ||

5. లోతైన జలములలో - లోతున వినబడు స్వరమా - లోబడుటను నేర్పించి లోపంబులు సవరించి - లోనున్న ఊవులలో - లోటైన నా బ్రతుకున్ లోపించని యర్పణగా - లోకేశ చేయుమయా

|| నడి ||

6. ప్రభు యేసుని శిష్యుడనై - ప్రభు ప్రేమలో పాదుకొని - ప్రకటింతును లోకములో - పరిశుద్ధుని ప్రేమకథ - పరమాత్మ ప్రోక్షణతో పరిపూర్ణ సమర్పణతో - ప్రాణంబును ప్రభుకొరకు - పానార్పణము జేతు

|| నడి ||

126

ప : నడుతును నడుతును నడుతును
నడుతునూ ప్రభువుతో నెప్పుడూ

1. అంధకార చీకటుల్ కమ్మినా - అలలు పైపైకి ఎగిరి వచ్చినా
బాధలా భ్రాంతులా - శోధనా భీతులా నాపైకి ఎగిరి వచ్చినా

|| నడు ||

2. ఘోర సింహపు గర్జన విన్నను - గుండె బ్రద్దలు కాకున్నను
   దుఃఖమా విచారమా - దుర్జనా బాధలా నాపైకి ఎగిరివచ్చినా

|| నడు ||

3. మరణ భీతులు ఆవరించినా - కరువు యిరుకులు లొంగదీసినా
   మోసమా యాసమా - లేములా నిందలా నాపైకి ఎగిరివచ్చినా

|| నడు ||

4. కాని సుదినము చూడగోరితి - క్రీస్తు ప్రభువుతో నుండ గోరితి
   చర్మమూడిపోయిన ఎముకమిగిలిపోయిన - సజీవినై చూడగోరితి

|| నడు ||

127

ప : నమ్మవద్దు నమ్మవద్దు - ఈ మాయలోకం నమ్మవద్దు
ఇది ఆశ జూపి మోసం చేయు - ఈ మాయలోకం నమ్మవద్దు గనుక

1. నిన్ను గన్న తండ్రి యేడి - నిన్ను గన్న తల్లియేది?
   పోయినారా పోయినారా - నిన్ను విడచి పోయినారా

|| గనుక ||

2. నీ అక్కలేరి చెల్లెండ్లేరి - నీయన్నలేరి తమ్ముండ్లేరి
   వారాశతో సంపాదించిన - వారపాస్తులన్నీ ఏవి

|| గనుక ||

3. ధనము సంపాదించేవారు - ఈ ధరణియందు నిలువబోరు
వారు పామునోటి కప్పవలె - సాగిపోదురు సమాధికి

|| గనుక ||

128

ప : నడిపిస్తాడు నా దేవుడు - శ్రమలోనైనా నను విడువడు (2)
అడుగులు తడబడినా – అలసట పైబడినా (2)
చేయి పట్టి వెన్నుతట్టి – చక్కని ఆలోచన చెప్పి (2)

1. అంధకారమే దారి మూసినా – నిందలే నను కృంగదీసినా (2)
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు (2)

|| నడి ||

2. కష్టాల కొలిమి కాల్చివేసినా – శోకాలు గుండెను చీల్చివేసినా (2)
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు (2)

|| నడి ||

3. నాకున్న కలిమి కరిగిపోయిన – నాకున్న బలిమి తరిగిపోయిన (2)
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు (2)

|| నడి ||

129

ప : నా యేసు నన్ను విడువడు ఏనాడు ఎడబాయడు
కన్నీరే లేదు కలతే లేదు రేపటికై చింతే లేదు

1. పేరు పెట్టి పిలిచిన దేవుడ నీవే - చేయిపట్టి నడిపిన తండ్రివి నీవే

నా తల్లి గర్భమున రూపింపక ముందే - నన్నెరిగిన ప్రియుడవు నీవే

||నా||

2. ఆపదలో ఆశ్రయదుర్గము నీవే - ఆత్మీయ యాత్రలో తోడువు నీవే
కనుపాపవలె నన్ను కాపాడిన - నా కాపరి నీవేనయ్యా

||నా||

3. నా బ్రతుకు నావకు చుక్కానివి నీవే - శోధనలో సేదతీర్చు దిక్కువు నీవే
వాగ్ధానములిచ్చిన నా స్నేహితుడా - నను మరువని నా యేసయ్యా

||నా||

130

ప : నా జీవిత యాత్రలో - ప్రభువా నీ పాదమే శరణం
ఈ లోకము నందు నీవు తప్ప - వేరే ఆశ్రయము లేదు

1. పలువిధ శోధన కష్టములు - ఆవరించుచుండగా
కరుగకయున్న నా హృదయమును - కదలక కాపాడుము

|| నా జీవిత ||

2. నీ సన్నిధిలో సంపూర్ణమైన - సంతోషము కలదు
నీ కుడి హస్తము నాతో నుండన్ - నా జీవిత యాత్రలో

|| నా జీవిత ||

3. ఈ లోక నటన ఆశలన్నియు - తరిగిపోవుచుండగా
మారని నీ వాగ్దానములే - నమ్మి సాగిపోవుదునూ

|| నా జీవిత ||

ప : నా సంకటములన్నియు తీరిపోయే
సంహార దూత - నన్ను దాటిపోయే

1. గొర్రెపిల్ల విలువైన రక్తములో
కడుగబడి నేను రక్షణ పొందితిన్

||నా||

2. ఫరోకు నేనింక దాసుడను కాను
పరమ కానానుముకు హక్కుదారుడన్

||నా||

3. మారాను మధురముగా మార్చినాడు
బండను పగులగొట్టి దాహం తీర్చెను

||నా||

4. మనోహరముగా నున్న కానాన్ రాజ్యము
అదే నాకు స్థిరమైన అవకాశము

||నా||

5. ఆనందమే పరమానందమే
కానాన్ జీవితము నాకు ఆనందమే

||నా||

6. అరణ్య జీవితమున యేసు నాథుడు
ప్రతిదినము నూతన మన్నా నాకు యిచ్చును

||నా||

7. నా బలము నా ఆశ్రయము
నా రక్షణ యేసయ్యా హల్లెలూయా

||నా||

132

ప : నా ప్రాణప్రియుడా నా యేసయ్యా
నను కన్న తండ్రి నా యేసయ్యా
పూజింతునూ ఓ పూజార్హుడా - భజియింతును ఓ భవదీయుడా
నీవు గాక ఎవ్వరూ నాకు లేరయ్యా
నీవే నీవే నా ప్రాణము (2)

1. ఒంటరినై తోడు లేక దూరమైతిని - ఓదార్చేవారు లేక భారమైతిని
తండ్రీ నీ తోడు లేక మోడునైతిని - నీ తోడు దొరికాక చిగురించితిని
నీవు గాక ఎవ్వరూ నాకు లేరయ్యా - నీవే నీవే నా ప్రాణము

||నా ప్రాణ||

2. శత్రువుల చూపులలో చిక్కుకుంటిని - సూటిపోటి మాటలకు నలిగిపోతిని
తండ్రీ నీవైపు నేను చూచిన క్షణమే - కష్టమంతయు తీరిపోయెను
బాధలన్నియు తొలగిపోయెను

||నీవు గాక|| ||నా ప్రాణ||

3. క్షణమైన నీ నామం మరువకుంటిని - మరణమైన మధురంగా
ఎంచుకొంటిని - తండ్రీ నీవున్నావని బ్రతుకుచుంటిని
నీ కొరకే నేను - నా కొరకు నీవు

||నీవు గాక|| ||నా ప్రాణ||

133

ప : నా దాగుచోటు నీవేనయ్యా

యేసూ నీచాటున ఉన్నానయ్యా

అ.ప. : సంతోషమే సంతోషమే - యేసూ నీ సన్నిధిలో సంతోషమే

1. జల ప్రవాహములు పొరలి వచ్చినను - శత్రు సమూహములు తరలి వచ్చినను – నామీదికెన్నడు రావు నన్నేమి చేయలేవు
నాముందు ఉన్న నిన్ను - దాటి నన్ను చేరలేవు

||సంతోషమే||

2. నామీద దృష్టియుంచి జ్ఞానము నేర్పెదవు - ఉపదేశము చేసి మార్గము చూపెదవు – నా చేయి పట్టుకున్నావు – నా కాలు జారనీయవు
శ్రమలో తోడైయుందువు - తప్పించి గొప్పచేతువు

||సంతోషమే||

3. సాతాను ఉరిలో నుండి నను విడిపించెదవు - నాశన తెగులు నుండి నను రక్షించెదవు - రాత్రిలో భయము లేదు - అపాయమేదీ రాదు
దూతలకాజ్ఞ ఇచ్చావు - రాయికూడ నన్ను తాకదు

||సంతోషమే||

134

ప :   నా తోడుగా వున్నవాడవే - నా చెయ్యిపట్టి - నడుపువాడవే
నా పక్షమున నిలుచువాడవే - నా ధైర్యము నీవే యేసయ్యా
యేసయ్యా...యేసయ్యా... - కృతజ్ఞతాస్తుతులు నీకేనయ్యా

1. నా అనువారు నాకు దూరమైన - నా తల్లిదండ్రులే నా చెయ్యి విడిచిన
ఏ క్షణమైన నన్ను మరువకుండ ఆ... ఆ... ఆ...
నీ ప్రేమతో నన్ను - హత్తుకొంటివే

||నా తోడుగా||

2. నా పాదములు జారిన వేళ - నీ కృపతో నన్ను ఆదుకొంటివే
నీ ఎడమచేయి నా తలక్రింద ఉంచి ఆ... ఆ...
నీ కుడి చేతితో - నన్ను హత్తుకొంటివే

||నా తోడుగా||

3. హృదయము పగిలే వేదనలో - కన్నీరు పొంగే పరిస్థితులలో
ఒడిలో చేర్చి ఓదార్చువాడా ఆ... ఆ... ఆ...
నా కన్నీరు తుడిచిన - నా కన్న తండ్రివే ||నా తోడుగా||

135

ప :   నా దీపము యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలోనైనా - జడి వానలోనైనా
ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము – (2)

1. ఆరని దీపమై దేదీప్యమానమై
నా హృదయ కోవెలపై - దీపాల తోరణమై
చేసావు పండుగ - వెలిగావు నిండుగా

||నా దీపము||

2. మారని నీ కృప నను వీడనన్నది
మర్మాల బడిలోన - సేదదీర్చుచున్నది
మ్రోగించుచున్నది - ప్రతి చోట సాక్షిగా

||నా దీపము||

3. ఆగని హోరులో ఆరిన నేలపై
నా ముందు వెలసితివే - సైన్యములకధిపతివై
పరాక్రమ శాలివై - నడిచావు కాపరిగా

||నా దీపము||

136

ప : నా నీతికాధారమా - నా రక్షణాశృంగమా
నిన్ను నేను ప్రార్థించగా - జవాబునిచ్చిన దేవుడవు

అ: ప: అందుకే నిన్ను కీర్తింతును - యేసు నిన్నే సేవింతును

1. ఇరుకున పడి నేను ఉన్నప్పుడు - నన్ను రక్షించినావు
నీదు ప్రేమ నాపై చూపి - నన్ను బలపరచినావు

||నా||

2. పాడైన స్థలములలో నేను - తిరుగుచుండగా నను వెదకినావు

దిగులుపడకు నేనున్నానని - అభయమిచ్చిన దేవుడవు

||నా||

137

ప : నిన్నే నిన్నే నే కొలుతునయ్యా

నీవే నీవే నా రాజువయ్యా (2)

అ: ప : యేసయ్య యేసయ్య యేసయ్యా...

1. కొండలలో లోయలలో - అడవులలో ఎడారులలో (2)

నన్ను గమనించినావా - నన్ను నడిపించినావా (2)

||యేసయ్యా||

2. ఆత్మీయులే నన్ను అవమానించగా

అన్యులే నన్ను అపహసించగా (2)

అండ నీవైతివయ్యా - నా.. కొండ నీవే యేసయ్యా (2)

||యేసయ్యా||

3. మరణ ఛాయలలో మెరిసిన నీ ప్రేమ

నలిగిన బ్రతుకున కురిసిన నీ కృప (2)

నన్ను బలపరచెనయ్యా - నిన్నే ఘనపరతునయ్యా (2)

||యేసయ్యా||

138

ప: నిన్ను పోలిన వారెవ్వరు యేసయ్యా

నీకంటే నా(మా)కెవరూ - లేరయ్యా నీలాంటివారెవ్వరు

నీ ప్రేమ గొప్పది - నీ జాలి గొప్పది
నీ కృప గొప్పది - నీ దయ గొప్పది

1. కనికరము చూపే కరుణామూర్తివి
ప్రేమను చూపించే ప్రేమమూర్తివి
దయను చూపించే దాక్షిణ్యమూర్తివి - ప్రాణాలర్పించిన త్యాగమూర్తివి

॥ నీ ప్రేమ ॥

2. పాపాలను కడిగిన పావనమూర్తి
పరలోకమిచ్చే ప్రభుయేసుడు
పరిశుద్ధాత్మను ఇచ్చే పరమ తండ్రివి
నా (మా) కొరకు మరణించిన నా యేసయ్యా

॥ నీ ప్రేమ ॥

139

ప : నీ రాక సమీపమంచు నేనిపుడే గుర్తించియుంటి
నీ రాక కొరకై నా జీవితంబు - ఆయత్త పరచుము నా యేసు ప్రభో

1. నీ రాక నిజమయ్యా ప్రభువా - నేడో రేపో మరి ఇంకెపుడో
ఏ వేళనైనా - ఆ మర్మమును నే మది దలచ - నీ కృపనిమ్ము యేసు ప్రభో

||నీ రాక||

2. నీ భీతి లేశంబు లేక - ఎన్నెన్నో పాపాలు చేయ
వెనుకాడ కుంటిన్ – మితిమీరిపోతిన్ నను నిలిపి - స్థిరపరచుము యేసు ప్రభో

||నీ రాక||

3. నా దీపమున నూనె లేదు - నా బ్రతుకున వెలుగేమి లేదు
 శుద్ధాత్మ నూనె - సద్భక్తి కాంతి - నా కొసగి వెలిగించుము యేసు ప్రభో

||నీ రాక||

4. కడబూర మ్రోగేటి వేళ - మేఘాలు నిను మోయువేళ
 పరలోక వరుడా - ఓ గొర్రెపిల్లా - నీ యొద్దకు నన్నెత్తుము యేసు ప్రభో

||నీ రాక||

5. విశ్వాస సంఘంబులోన నీ జీవ గ్రంథంబులోన
 నే చేర్చబడగా - ముద్రింపబడగా - రక్తముతో ముద్రించుము యేసు ప్రభో

||నీ రాక||

6. విశ్వాస కవచంబు దాల్చి - వాక్యంబను ఖడ్గంబు బూని
 సైతాను తోడ పోరాడుచుండ - బలమిమ్ము - జయమిమ్ము యేసు ప్రభో

||నీ రాక||

7. నీ తీర్పు దినమందు రాజా - నీతిమంతుల సంఘమందు
 నేనుండగలుగ - కొనియాడగలుగ - నీతి వస్త్రమునిమ్ము యేసు ప్రభో

||నీ రాక||

8. నేనన్ని సమయంబులందు - నేనన్ని కాలంబులందు
 నీతోడగలసి – ప్రార్థించగలుగ - అనుభవము కలిగించుము యేసు ప్రభో

||నీ రాక||

140

ప : నీకంటే నమ్మదగిన దేవుడెవరయా
 నీవుంటే నాతో ఏ భయము లేదయా

అ.ప. : మేలుకొరకే అన్నీ జరిగించు యేసయ్యా
కీడు వెనకే ఆశీర్వాదం పంపుతావయ్యా

1. కొట్టబడినవేళ నా గాయం కట్టినావే
బాధించినా స్వస్థపరచేది నీవే

||నీకంటే||

2. అణచబడినవేళ నా తలను ఎత్తినావే
శిక్షించినా గొప్ప చేసేది నీవే

||నీకంటే||

3. విడువబడినవేళ నను చేరదీసినావే
కోపించినా కరుణచూపేది నీవే

||నీకంటే||

141

ప : నీ వాక్యమే నను బ్రతికించెను - బాధలలో నెమ్మదినిచ్చెను
కృపాశక్తి దయాశక్తి - సంపూర్ణుడా
వాక్యమైయున్న యేసు - స్తోత్రములయ్యా

1. జిగటగల ఊబి నుండి లేవనెత్తెను
సమతలమగు భూమి పై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గములో నడుపుచుండెను

||నీ వాక్యమే ||

2. శత్రువులను ఎదుర్కొనే సర్వాంగకవచమై
యుద్ధమునకు సిద్ధమనసు ఇచ్చుచున్నది
అపవాది వేయుచున్న అగ్నిబాణములను
ఖడ్గము వలె అడ్డుకొని ఆర్పివేయుచున్నది

|| నీ వాక్యమే ||

3. పాలవంటిది జుంటె తేనె వంటిది
నా జిహ్వకు మహా మధురమైనది
మేలిమి బంగారు కన్నా మిన్నయైనది
రత్న రాశులకన్నా కోరదగినది

|| నీ వాక్యమే ||

142

ప : నీకసాధ్యమైనది ఏముంది – సర్వాధిపతి యేసయ్యా
నా నిరీక్షణ నీలో ఉంది - నిన్నే నమ్మినానయ్యా

1. మరణపు ముల్లును విరిచిన సర్వాధిపతి యేసయ్యా
పాపిని క్షమించగలిగిన నిన్నే నమ్మినానయ్యా

||నీకసా||

2. గాలిని నిమ్మళపరచిన సర్వాధిపతి యేసయ్యా
సృష్టిని శాసించగలిగిన నిన్నే నమ్మినానయ్యా

||నీకసా||

3. దీనుల చెంతను నిలిచిన సర్వాధిపతి యేసయ్యా
స్వస్థత చేకూర్చగలిగిన నిన్నే నమ్మినానయ్యా

||నీకసా||

4. చచ్చిన వారిని లేపిన సర్వాధిపతి యేసయ్యా
నిత్య జీవమును చూపిన నిన్నే నమ్మినానయ్యా

||నీకసా||

143

ప : నీ మందిరమై నేనుండగా (మేముండగా) – నా (మా) యందుండి
నడిపించవా - నీవు తోడుండగా నాకు (మాకు) దిగులుండునా
వెంబడిస్తాను(ము) నిను యేసువా

1. నీవు కోరేటి దేవాలయం – నాదు (మాదు) దేహంబేగా నిశ్చయం - నీ ప్రత్యక్షత
నాకు (మాకు) కల్గించవా - నిత్యమూ నిన్ను స్తుతియింతును(ము)

॥నీ॥

2. నాడు నిర్మించె దేవాలయం - రాజు సొలొమోను బహుసుందరం - అట్టి
దేవాలయం నేను (మేము) నిర్మించగా – నీ కట్టడలో నను (మము)
నిల్పుమా

॥నీ॥

3. హన్నా ప్రార్థనను విన్నావుగా - నేనున్నాని అన్నావుగా - నాడు
సమూయేలుతో బహుగా మాట్లాడిన - దేవా నాతోటి (మాతోటి) మాట్లాడవా

॥నీ॥

4. ఆత్మ సత్యముతో ఆరాధింప - ఆత్మదేవుండ నేర్పించుమా
మహిమ రూపంబును నేను దర్శింపను – నా (మా) నేత్రములు వెలిగించుమా
॥నీ॥

5. ఆ పరలోక ప్రతిబింబమై - ఈ ధరలోన దేదీప్యమై
ధరణి వెలిగించను కరుణ ప్రసరింపను – కరము తోడుంచి నడిపించుమా
॥నీ॥

144

ప : నీ నీడలోన నను దాచినావా నేనంటే నీకు ఎంత ప్రేమయా
నీ ప్రేమయే నను దాచెనూ - నీ ప్రేమయే ఓదార్చునూ
నా నాధుడా నజరేయుడా ఓ దైవమా నా యేసయ్యా
ఎంత ప్రేమయా నేనంటే నీకు – ఎంతో ప్రేమయా నేనంటే నీకు

1. కన్నవారు కాదనీ దూరమై పోయినా
ఉన్నవారు లేకుండా నన్ను వదిలిపోయినా
ఒంటరి నేనయినా నీడగ నిలిచినా - నాతో నడిచినా నిన్నే మరతునా
తల్లియైన నా తండ్రియైనా చూపించలేని ప్రేమా
॥ఎంత॥

2. కష్టమంతా కరిగిపోయి ఆవిరైపోయినా
కళ్ళనిండా కన్నీరు ఏరులై పారినా
నష్టమే కలిగినా - కాలమే కరిగినా - మేలుతో నింపినా నిన్నే మరతునా
॥తల్లి॥

3. ఏమి లేని నాకు నీవు అన్ని యిచ్చినావయ్యా
మాటరాని నా నోటికి పాట యిచ్చినావయ్యా
ఎక్కడికెళ్లినా నన్ను బలపరచినా - శక్తినియిచ్చినా నిన్నే మరతునా
॥తల్లి॥ ॥ఎంత॥

145

ప : నీకన్నా లోకాన నాకెవరున్నారయ్యా - నాకున్న తోడు నీడ నీవే యేసయ్యా

1. నీలా ప్రేమించేవారు ఎవరున్నారయ్యా
ప్రాణంబెట్టిన దేవుడవు నీవే యేసయ్యా
॥నీకన్నా॥

2. నీలా బోధించేవారు ఎవరున్నారయ్యా
జీవం ఉన్న దేవుడవు నీవే యేసయ్యా
॥నీకన్నా॥

3. నీలా రక్షించేవారు ఎవరున్నారయ్యా
రక్తం కార్చిన దేవుడవు నీవే యేసయ్యా
॥నీకన్నా॥

4. నీలా పోషించేవారు ఎవరున్నారయ్యా
అన్నీ తెలిసిన దేవుడవు నీవే యేసయ్యా
॥నీకన్నా॥

146

ప : నీవు నాకు తోడుగా ఉంటే చాలును యేసయ్యా

నీవు లేనిదే నా బ్రతుకు ఎందుకు యేసయ్యా

1. పనికిరాని ధూళి వంటివాడను ప్రభువా - బలము లేని వాడనై నీ చెంత చేరితి త్రోసివేయకు నన్ను నీవు కనికరించుము - కరుణచూపి నీదు కృపలో నను కావుము

॥ నీవు ॥

2. నన్ను కన్నవారి ప్రేమ కరువాయెను - ప్రభువా నన్ను పలకరించే వారు లేరయ్యా - రక్తసంబంధులు నా స్నేహితులు - విడచినా నీవు నన్ను విడువనంటివే

॥ నీవు ॥

147

ప : నీతో సమమెవరు – నీలా ప్రేమించేదవరు
నీలా క్షమియించేదెవరు – యేసయ్యా
నీలా పాపికై ప్రాణం పెట్టిన – వారెవరు (2)

1. లోక బంగారము – ధన ధాన్యాదులు - ఒక వోగేసినా – నీతో సరితూగునా జీవ నదులన్నియు – సర్వ సంద్రములు - ఒకటై ఎగసినా – నిన్ను తాకగలవా - లోక సౌఖ్యాలన్నీ ఒక చోట కుమ్మరించిన - నీవేగా చాలిన దేవుడవు

||నీతో||

2. పలు వేదాలలో – మత గ్రంథాలలో - పాపమే నోకని – పరిశుద్ధుడేడి పాప పరిహారార్థం – సిలువ మరణమొంది - తిరిగి లేచినట్టి – దైవ నరుడెవ్వరు - నీలా పరిశుద్ధ దేవుడెవరున్నారయ్యా - నీవేగా మంచి

దేవుడవు

||నీతో||

3. నేను వెదకకున్నా – నాకు దొరికితివి - నేను ప్రేమించకున్నా – నన్ను ప్రేమించితివి - పలు గాయాలు చేసి – తరచు రేపితిని - నన్నెంతో సహించి క్షమియించితివి - నీలా జాలిగల ప్రేమగల దేవుడేడి - నీవేగా విమోచకుడవు

||నీతో||

148

ప : నీ చిత్తం యేసునాథా నేనొక మంటి పాత్రను - ఉత్తమ జీవిగా నన్ను నిలుపుము - నిత్యము నా గురి నీదు సిలువయే - నీ చిత్తము నేను నిత్యము చేయుదును

1. అంద సౌందర్యములు లోక సంపాదన - ఒకనాడు మంటి పాలై నశించిపోవును విశాల ఆకాశము సకల భూమియు కరిగిపోవును నీవు వచ్చు దినమున

||నీ చిత్తం||

2. ఉన్నత విద్యయు ఉద్యోగ పట్టణము - ఈ లోకజ్ఞానము నాతో చేరునా మరణముతోనే మాయమైపోవునే నాతో వచ్చు నది నా పాప పుణ్యమే

||నీ చిత్తం||

3. నేనేగా మార్గము సత్యము జీవము - అనినా రక్షకుడేసు పుణ్య మార్గమును నేను వెంబడింతు ఆ యేసు మార్గమును - నన్ను రక్షించి నీదు కృపలో నిలుపుము

||నీ చిత్తం||

4. బలహీన పాపిని సుఖహీన దేహిని

భూలోక మాయలో మునిగిపోకుండను
నీదురాకడలో నిన్ను సంధించుటకు
నన్ను నడిపించుము నా యేసు నాధుడా

||నీ చిత్తం||

149

ప : నీ చేతితో నన్ను పట్టుకో నీదు ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో శిలను నేను అనుక్షణము నన్ను చెక్కుము

1. అంధకార లోయలోన సంచరించిన భయములేదు
నీ వాక్యము శక్తిగలది- నా త్రోవకు నిత్యవెలుగు

||నీ చేతి||

2. ఘోరపాపిని - నేను తండ్రి - పాప ఊబిలో - పడియుంటిని
లేవనెత్తుము - శుద్ధి చేయుము - పొందనిమ్ము - నీదు ప్రేమను

||నీ చేతి||

3. ఈ భువిలో రాజు నీవే నాదు హృదిలో శాంతి నీవే
కుమ్మరించుము నీదు ఆత్మను - జీవితాంతము - సేవ చేయగా

||నీ చేతి||

150

ప :   నీవు చేసిన ఉపకారములకు - నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా - వేలాది పొట్టేళ్ళనా

1. వేలాది నదులంతా విస్తారతైలం నీకిచ్చిన తీరునా
గర్భఫలమైన నా జ్యేష్టపుత్రుని నీకిచ్చిన చాలునా

||నీవు||

2. మరణ పాత్రుడనై యున్న నాకై మరణించితివా సిల్వలో
కరుణ చూపి నీ జీవమార్గాన నడిపించుమో యేసయ్యా

||నీవు||

3. విరిగి నలిగిన బలియాగముగను నా హృదయమర్పింతును
రక్షణ పాత్రను చే బూని నిత్యము నిను వెంబడించెదను

||నీవు||

151

ప : నీవుంటే నాకు చాలు యేసయ్యా
నీవెంటే నేను ఉంటానేసయ్యా

అ: ప: నీ మాట చాలయ్యా నీ చూపు చాలయ్యా
నీ తోడు చాలయ్యా నీ నీడ చాలయ్యా

1. ఎన్ని బాధలున్ననూ ఇబ్బందులైననూ
ఎంత కష్టమొచ్చినా నిష్టూరమైననూ

||నీ మాట||

2. బ్రతుకు నావ పగిలినా కడలి పాలైననూ

అలలు ముంచి వేసినా ఆశలు అనగారినా

||నీ మాట||

3. ఆస్తులన్నీ పోయినా అనాథగా మిగిలినా
ఆప్తులే విడనాడినా ఆరోగ్యం క్షీణించినా

||నీ మాట||

4. నీకు ఇలలో ఏదియు లేదు అసాధ్యము
నీదు కృపతో నాకేమియు కాదిల సమానము

||నీ మాట||

152

ప : నీ కృప లేని క్షణము – నీ దయ లేని క్షణము
నేనూహించలేను యేసయ్యా (2)

అ: ప: యేసయ్యా నీ కృప నాకు చాలయ్యా
నీ కృప లేనిదే నేనుండలేనయ్యా (2)

1. మహిమను విడిచి మహిలోకి దిగి వచ్చి - మార్గముగా మారి మనిషిగా
మార్చావు - మహిని నీవు మాధుర్యముగా మార్చి - మాదిరి చూపి మరో
రూపమిచ్చావు - మహిమలో నేను మహిమను పొంద - మహిమగా
మార్చింది నీ కృప

||యేసయ్యా||

2. ఆజ్ఞల మార్గమున ఆశ్రయమును ఇచ్చి - ఆపత్కాలమున ఆదుకొన్నావు
ఆత్మీయులతో ఆనందింప చేసి - ఆనంద తైలముతో అభిషేకించావు (2)
ఆశ తీర ఆరాధన చేసే - అదృష్టమిచ్చింది నీ కృప (2)

153

ప : నీవు నా తోడు ఉన్నావయ్యా నాకు భయమేల నా యేసయ్యా
నీవు నాలోనే ఉన్నావయ్యా నాకు దిగులేల నా మెస్సయ్యా
నాకు భయమేల నాకు దిగులేల నాకు చింతేల నాకు భీతి ఏల

1. కష్టములో నష్టములో నా తోడు ఉన్నావు - వేదనలో ఆవేదనలో నా చెంత ఉన్నావు - అడిగిన వారికి ఇచ్చేవాడవు వెదకిన వారికి దొరికేవాడవు తట్టిన వారికి తలుపులు తెరిచే దేవుడవు - దేవా దేవా నీకే స్తోత్రం

||నీవు||

2. వ్యాధులలో బాధలలో ఊరటనిచ్చావు - రక్షణలో సంరక్షకుడై ధైర్యము పంచావు - నేనే సత్యం అన్న దేవా నేనే మార్గం అన్న దేవా - నేనే జీవము అని పలికిన దేవా - దేవా దేవా నీకే స్తోత్రం

||నీవు||

154

ప : నీ కొరకు సహనముతో నే కనిపెట్టెద నిరతమేసు ప్రభువా
నిరతమేసు ప్రభువా - నిను మరువలేను ప్రభువా

1. నా యడుగులు స్థిరముగ నిల్పుము నీలో నిర్మలగుణ ప్రభువా నిర్మల గుణ ప్రభువా నా దాతయైన ప్రభువా

||నీ కొరకు||

2. నా కొరకు బహుగ విజ్ఞాపన జేసెడి నాణ్యమైన ప్రభువా
నాణ్యమైన ప్రభువా - నా జనకుడైన ప్రభువా

||నీ కొరకు||

3. నే జేసిన పలుదోషములను కడిగిన నిజరక్షక ప్రభువా
నిజరక్షక ప్రభువా - నా మార్గమైన ప్రభువా

||నీ కొరకు||

4. ఇంకెవరికొరకు కనిపెట్టగలను నావంక జూడు ప్రభువా
నావంక జూడు ప్రభువా నిను విడువలేను ప్రభువా

||నీ కొరకు||

5. ఇన్నాళ్ళు నన్ను కాపాడిన మోక్షపు వన్నెయైన ప్రభువా
వన్నెయైన ప్రభువా - నా యన్నయైన ప్రభువా ||నీ కొరకు||

155

ప: నూతన పరచుము దేవా - నీ కార్యములు నా యెడల
సంవత్సరాలెన్నో జరుగుచున్నను - నూతనపరచుము నా సమస్తము

అ: ప: పాతవి గతించిపోవును – సమస్తం నూతనమగును
నీలో ఉత్సహించుచు – నీకై ఎదురు చూతును

1. శాశ్వతమైనది నీదు ప్రేమ - ఎన్నడైన మారనిది నీదు ప్రేమ
దినములు గడచినా సంవత్సరాలెన్ని దొర్లినా - నా యెడ నీదు ప్రేమ
నిత్యం నూతనమే

||పాతవి||

2. ప్రతి ఉదయం నీ వాత్సల్యముతో - నన్ను ఎదుర్కొందువు నీదు
కరుణతో - తరములలో ఇలా సంతోషకారణముగా - నన్నిల
చేసినావు నీకే స్తోత్రము

||పాతవి||

156

1. నే యేసుని వెలుగులో నడిచెదను రాత్రింబగలాయనతో నడిచెదను
వెల్గున్ నడిచెదను వెంబడించెదను - యేసుడే నారక్షకుడు

ప: నడిచెదనే ప్రభుయేసునితో నడిచెద నే ప్రభు హస్తములోనే
కాంతిలో నుండగ జయం గాంతును యేసునేనే వెంబడింతును

||నే||

2. నే యేసుని వెలుగులో నడిచెదను గాడంబగు చీకటిలో భయపడను
ఆత్మతో పాడుచు - సాగిపోవుదును యేసుడే నా ప్రియుండు

||నే||

3. నే యేసుని వెలుగులో నడిచెదను వెల్గులో ప్రభు సర్వము నేవినుచుందును
సర్వమిచ్చెదను చెంతనుండెదను యేసుడే ప్రేమామయుడు

||నే||

4. నే యేసుని వెలుగులో నడిచెదను దిన సహాయమునే పొందెదను
సుఖ దు:ఖమైన మరణంబైన యేసుడే నా యండ నుండును

||నే||

5. నే యేసుని వెలుగులో నడిచెదను నాదృష్టిని ప్రభుపై నుంచెదను
సిల్వ ధ్వజమునేబట్టి వెళ్ళెదను యేసుడే నాచెంత నుండును

||నే||

157

ప : నే యేసుని వెంబడింతునని - నేడేగా నిశ్చయించితిని
నే వెనుదిరుగన్ వెనుకాడన్ - నేడేసుడు పిల్చిన సుదినం

1. నా ముందు శిలువ - నా వెనుక లోకాశల్ నాదే దారి
నా మనస్సులో ప్రభు - నా చుట్టు విరోధుల్ నావారెవరు
నా యేసుని మించిన మిత్రుల్ - నాకిలలో గానిపించరని

||నే యేసుని||

2. కరువులైనను కలతలైనను కలసిరాని - కలిమి లేములు - కలవరంబులు
కలిగిననూ - కదలనింకా కష్టములైనా - వదలను నాదు నిశ్చయము

||నే యేసుని||

3. శ్రమయైననూ బాధలైననూ హింసయైన - వస్త్రహీనత ఉపద్రవములు
ఖడ్గములైన - నా యేసుని ప్రేమ నుండి - నను యెడబాపెటి వారెవరు

||నే యేసుని||

158

ప : నే సాగెద యేసునితో నా జీవితకాలమంత

1. యేసుతో గడిపెద - యేసుతో నడిచెద పరమున చేరగ - నే వెళ్ళెద
హనోకు వలె సాగెదా ఆ......... ఆ.........

||నే||

2. వెనుక శత్రువులు - వెంటాడినను ముందు సముద్రము ఎదురొచ్చినా
మోషె వలె సాగెదా ఆ...... ఆ.

||నే||

3. లోకపు శ్రమలు - నన్నెదిరించిన కఠినులు రాళ్ళతో హింసించినా
స్తెఫను వలె సాగెదా ఆ.. ఆ.

||నే||

4. తల్లి మరచిన - తండ్రి విడచిన బంధువులే నన్ను వెలివేసినా
బలవంతుని వలె సాగెదా ఆ.......... ఆ.

||నే||

5. బ్రతుకుట క్రీస్తు చావైన మేలే క్రీస్తుకై హత సాక్షిగా మారినా
పౌలువలె సాగెదా ఆ......... ఆ..

||నే||

159

ప : నేనంటే నీకెందుకో ఈ ప్రేమా - నన్ను మరచి పోవెందుకు
నా ఊసే నీకెందుకో ఓ యేసయ్యా - నన్ను విడిచిపోవెందుకు

కష్టాలలో నష్టాలలో - వ్యాధులలో బాధలలో
కన్నీళ్ళలో కడగండ్లలో - వేదనలో శోధనలో
నా ప్రాణమైనావు నీవు - ప్రాణమా.. నా ప్రాణమా

1. నిన్ను మరచిపోయినా - నన్ను మరచిపోలేవు - నిన్ను వీడిపోయినా –
నన్ను వీడిపోలేవు - ఎందుకింత ప్రేమ నాపై యేసయ్యా (4)
ఏ ఋణమో ఈ బంధము – నా ప్రేమ మూర్తి - తాళలేను నీ ప్రేమను

||నేనంటే||

2. ప్రార్థించకపోయినా పలకరిస్తు ఉంటావు - మాట వినకపోయినా కలవరిస్తు ఉంటావు - ఎందుకింత జాలి నాపై యేసయ్యా (4)
ఏ బలమో ఈ బంధము – నా ప్రేమ మూర్తి - తాళలేను నీ ప్రేమను

||నేనంటే||

160

ప : నేనెల్లప్పుడు యేసయ్యను సన్నుతించెదన్
నిత్యము ఆయన కీర్తి నా నోట నుండున్

అ: ప: అంతా నా మేలుకే – ఆరాధనా యేసుకే
అంతా నా మంచికే – తన చిత్తమునకు తల వంచితే
ఆరాధన ఆపను – స్తుతియించుట మానను (2)

1. కన్నీల్లే పానములైన – కఠిన దుఃఖ బాధలైన - స్థితిగతులే మారిన అవకాశం చేజారిన - మారదు యేసు ప్రేమ – నిత్యుడైన తండ్రి ప్రేమ

|| అంతా||

2. ఆస్తులన్ని కోల్పోయిన – కన్నవారే కునుమరుగైన - ఊపిరే బరువైనా – గుండెలే పగిలినా – యేసే యిచ్చెను - యేసే తీసికొనెను – ఆయన నామమునకే – స్తుతి కలుగు గాక

|| అంతా||

3. అవమానం ఎంతైన – నా వారే కాదన్న - నీవు తప్ప ఎవరున్నారు ఆకాశమందునా ? - నీవు నా కుండగా – ఏది నాకక్కర లేదు

|| అంతా||

4. సంకల్పాన పిలుపొంది – నిన్నే ప్రేమించు నాకు - సమస్తము సమకూడి

మేలుకై జరుగును - యేసుని సారూప్యము నేను పొందాలని - అనుమతించిన ఈ విలువైన సిలువకై

|| అంతా ||

5. నీవు చేయునది – నాకిప్పుడు తెలియదు - ఇక మీదట నేను తెలిసికొందును ప్రస్తుతము సమస్తము – దుఃఖ కరమే - అభ్యసించిన నీతి – సమాధాన ఫలమే

|| అంతా ||

161

ప : పరలోకము నా దేశము - పరదేశి నేనిల మాయ లోకమేగా
నేను యాత్రికుడను

1. ఎంతో అందమైనది పరలోకము - అసమానమైనది నా దేశము
ఎల్లప్పుడు విశ్వాసముతో యాత్రను సాగింతును

||పర||

2. దూతలు పాడుచుందురు పరమందున - దివారాత్రములందు పాడుచుందురు
పావనుని జూచి నేను హర్షింతును నిత్యము –

||పర||

3. రక్షకుని చెంతకు ఎప్పుడేగెదన్ - వీక్షించెదనెప్పుడు నాదు ప్రియుని
కాంక్షించెద నా మదిలో ఆయన చెంత నుండ

||పర||

4. అద్దరికి ఎప్పుడు నేను వెళ్ళెదన్ - అగుపడుచున్నది గమ్యస్థానము
అచ్చటనే చూచెదను పరిశుద్ధు లెల్లరిన్

||పర||

5. నిత్యానంద ముండును పరమందున - నీతి సమాధానము ఉండునచ్చట

పొందెదను విశ్రాంతిని శ్రమలన్నియు వీడి

||పర||

162

ప : పరదేశులమో ప్రియులారా మన పురమిది కాదెపుడు - నిజముగా

1. చిత్రవస్తువులు చెల్లెడి యొక వి- చిత్రమైన సంత - లోకము

||పర||

2. సంతగొల్లు క్షమ సడలిన చందం బంతయు సద్దణగున్ నిజముగ

||పర||

3. మాయలోకమిది చాయను బోలును మాయమాయమాయె - నంతయు

||పర||

4. స్థిరమనినమ్మకు ధరయెవ్వరికిని బరలోకమే స్థిరము నిజముగ

||పర||

5. మేడలు మిద్దెలు మేలగు సరుకులు పాడై కనబడవే - నిజముగ

||పర||

6. ధనధాన్యంబులు దరగక మానవు పనిబాటులు మాయ నిజముగ

||పర||

7. ఎన్నినాళ్ళు మనమిలలో బ్రతికిన మన్నైపోవునుగా - దేహము

||పర||

8. వచ్చితిమిచటికి వట్టి హస్తముల-- దెచ్చిన దేదియులే - దుగదా

||పర||

9. ఎట్లువచ్చితిమో యీా లోకమునకు- నట్లే వెళ్ళవలయున్ - మింటికి

||పర||

10. యేసు నందు విశ్వాసంబుంచిన వాసిగ నిన్ను జేర్చున్ - బరమున

||పర||

11. యేసే మార్గము యేసే సత్యము యేసే జీవముగా నిజముగ

||పర||

163

ప : ప్రభువస్తే నీ వెక్కడ - పరికించుము నీ విపుడే
ప్రభు రాకడ అది ఎపుడో అని తలంచకు నీవెపుడు

1. ప్రభు త్వరగా వత్తునని వివరించెను వేదములో
పరికించుము గురుతులను నెరవేరిన వన్నియు

॥ ప్రభు ॥

2. తుదికోత కాలముందు గోధుమలు వేరగును
గురుగులు కాల్చబడును- గుర్తింతుము ఓ ప్రియుడా

॥ ప్రభు ॥

3. ప్రభు వచ్చును మేఘములో తనవారిని కొనిపోవా
మారెదరొక నిమిషములో మారెదవా నీ విపుడు

॥ ప్రభు ॥

4. ప్రభు యేసుకు ఘనవిజయం సాతానుకు అపజయము
ఆహా బంగారు వీధులలో విహరించెదవా ప్రియుడా

॥ ప్రభు ॥

164

ప : ప్రభు యేసు నా రక్షకా - నొసగు కన్నులు నాకు
నిరతము నే నిన్ను జూడ - అల్ఫాయు నీవే ఓమెగయు నీవే

1. ప్రియుడైన యోహాను పత్మాసులో
ప్రియమైన యేసు నీ స్వరూపము ప్రియమారజూచి
బహుధన్యుడయ్యె - ప్రియ ప్రభు నిను జూడనిమ్ము

|| ప్రభు ||

2. లెక్క లేనిమార్లు పడిపోతిని దిక్కు లేనివాడ నేనైతిని
చక్కజేసి నా నేత్రాలు తెరచి - గ్రక్కున నిను జూడనిమ్ము

|| ప్రభు ||

3. ఎరిగి యెరిగి నే చెడిపోతిని యేసు నీ గాయము రేపితిని
మోసపోతి నే దృష్టి తొలగితి- దాసుడ నిను జూడనిమ్ము

|| ప్రభు ||

4. ఎందరేసునివైపు చూచెదరో పొందెదరు వెల్గు ముఖమున
సందియంబు లేక సంతోషించుచు ముందుకు పరుగెత్తెదరు

|| ప్రభు ||

5. విశ్వాసకర్తా ఓ యేసు ప్రభూ కొనసాగించువాడ యేసు ప్రభూ
వినయముతోనే నీవైపు చూచుచు విసుకక పరుగెత్తనేర్పు

|| ప్రభు ||

6. కంటికి కనబడని వెన్నియో - చెవికి వినబడని వెన్నియో
హృదయగోచరము కానివెన్నియో - సిద్ధపరచితివా నాకై

|| ప్రభు ||

7. లోక భోగాలపై నా నేత్రాలు - నోకకుండునట్లు కృపజూపుము
నీ మహిమ దివ్య స్వరూపమును - నిండార నను జూడనిమ్ము

|| ప్రభు ||

165

ప : ప్రకటింతును నీ సువార్తను సకల జనులకు సహనముతో
సత్యవాక్యము ధ్యానించుచూ
సమయమునందు అసమయమునందు (2)

1. లోకము నన్ను ద్వేషించినా - లోకులు నన్ను దూషించినా
నావారే నను నిందించినా - నా ప్రియులే నను విడనాడినా
నిందలు మోపి హింసలు పెట్టిన - ప్రకటింతును నీ సువార్తను

|| ప్రక ||

2. ఆత్మల రక్షణ కొరకై నేను - అలయక ముందుకు సాగెదను
అంతము వరకు ప్రకటింతును - అసువులు బాపిన ప్రభుయేసును
హతసాక్షులలో చేరుటకైనా - కలవరమొందద సువార్తకై

||ప్రక ||

166

ప : ప్రార్థనంటే దేవునితో మాట్లాడుటని తెలుసా
నీకు నేస్తమా వాస్తవం తెలుసుకో నిజం

1. మోకాళ్ళ కన్నీటి ప్రార్ధన - ఏలియా ఆకలి తీర్చేసింది
జైలు పునాదుల్ కదిల్చేసింది - ఇనుప గడియలు విరిచేసింది
ప్రార్ధనే ఆయుధం - ప్రార్ధనే ఆధారం

॥ప్రార్ధన॥

2. యెహోషువ చేసిన ప్రార్ధన - సూర్యచంద్రులన్ నిలిపేసింది
అమోరియలన్ పడద్రోసేసింది - ఇశ్రాయేలుకే జయమిచ్చింది
ప్రార్ధనే ఆయుధం - ప్రార్ధనే ఆధారం

॥ప్రార్ధన॥

167

ప : ప్రార్ధన వలనే పయనము - ప్రార్ధనే ప్రాకారము
ప్రార్ధనే ప్రాధాన్యము - ప్రార్ధన లేనిదే పరాజయం

అ: ప: ప్రభువా ప్రార్ధన నేర్పయ్యా - ప్రార్ధించకుండా నే ఉండలేనయ్యా
నీ పాదాలు తడపకుండా - నా పయనం సాగదయ్యా

1. ప్రార్ధనలో నాటునది - పెల్లగించుట అసాధ్యము - ప్రార్ధనలో పోరాడునది -
పొందకపోవుట అసాధ్యము - ప్రార్ధనలో ప్రాకులాడినది - పతనమవ్వుట
అసాధ్యము - ప్రార్ధనలో పదునైనది - పనిచేయ్యకపోవుట అసాధ్యము

||ప్రభువా||

2. ప్రార్ధనలో కనీళ్లు - కరిగిపోవుట అసాధ్యము - ప్రార్ధనలో మూలుగునది
మారుగైపోవుట అసాధ్యము - ప్రార్ధనలో నలిగితే - నష్టపోవుట అసాధ్యము
ప్రార్ధనలో పెనుగులాడితే - పడిపోవుట అసాధ్యము

||ప్రభువా||

168

ప: పిల్లలను కన్నాడు - గొప్పగనే పెంచాడు - ఎందుకో తండ్రి మీద తిరుగబడితిరే - మిమ్ములను దేవుడు చేసినందుకా - మీకు ఏ లోటు ఆయన చేయనందుకా - ఆకాశమా - ఓ భూమీ - చెవి యొగ్గి మీరు ఆలకించుడి

1. దేవునిచే నిర్మింపబడిన లోకమా - ఉగ్రత దినము ఒకటి రాబోతుంది ఆ దినమున సూర్యుడు - నల్లగ అవును - ఆ దినమున చంద్రుడు - ఎఱ్ఱగ అవును - ఆ దినమున నక్షత్రాల్ – రాలిపోవును - దిక్కు లేక అనాధలై – అరచుచుందురు - ఇకనైనా మారు మనస్సు పొంది యుండుము - దేవుడు శిక్ష నుండి రక్షించును

||పిల్లలను||

2. ప్రభుకు రావలసిన ఈ మహిమను - విగ్రహములకిచ్చుట - మీకు న్యాయమా బానిసత్వము నుండి – విడిపించాడు - ఎఱ్ఱ సముద్రమునే – దాటించాడు సీనాయి పర్వతమునకు – నడిపించాడు - మనకు బదులుగా యేసే మరణించాడు - ఇకనైనా మారు మనస్సు పొంది యుండుము - దేవుడు శిక్ష నుండి రక్షించును

||పిల్లలను||

169

ప: పిలుచుచున్నాడు - నిన్ను ప్రభూ యేసు
వాంఛతో తన కరము చాపి - పిలుచుచున్నాడు.

1. ఎటువంటి శ్రమలందును - ఆదరణ నీ కిచ్చును - గ్రహించి నీవు యేసుని
చూచిన - హద్దులేని ఇంపు నొందెదవు

||పిలచు||

2. కన్నీరంతా తుడుచును - కనుపాప వలే కాపాడును - కారు మేఘం వలె
కష్టములు వచ్చినను - కనికరించి నిన్ను కాపాడును

||పిలచు||

3. సకల వ్యాధులను స్వస్థపరచుటకు - శక్తిమంతుడవు
ప్రభు యేసు ప్రేమతో - అందరికీ తన కృపలను ఇచ్చును.

||పిలచు||

170

ప: ప్రియ యేసురాజును నే చూచిన చాలు - మహిమలో నేనాయనతో నుంటే
చాలు - నిత్యమైన మోక్షగృహము నందు చేరి - భక్తుల గుంపులో హర్షించిన
చాలు

1. యేసుని రక్తమందు కడుగబడి - వాక్యముచే నిత్యం భద్రపరచబడి
నిష్కళంక పరిశుద్ధులతో పేదను నేను - బంగారు వీధులలో తిరిగెదను

|| ప్రియా ॥

2. దూతలు వీణలను మీటునపుడు - గంభీర జయధ్వనులు మ్రోగునపుడు
హల్లెలూయ పాటలు పాడుచుండ - ప్రియయేసుతో నేను యుల్లసింతున్

||ప్రియా||

3. ముండ్ల మకుటంబైన తలను చూచి - స్వర్ణకిరీటం బెట్టి యానందింతున్
కొరడాలతో కొట్టబడిన వీపు నెజూచి - ప్రతియొక్క గాయమును చుంబింతును

||ప్రియా||

4. హృదయము స్తుతులతో నింపబడె - నాభాగ్యగృహమును స్మరించుచుంటే
హల్లెలూయ ఆమెన్ హల్లెలూయ వర్ణింప నా నాలుక చాలదయా

||ప్రియా||

5. ఆహా యా బూర యెపుడు ధ్వనించునో - ఆహా నాయాశ యెపుడు
తీరుతుందో - తండ్రి నా కన్నీటిని తుడుచునెపుడో - ఆశతో వేచియుండె నా
హృదయం

||ప్రియా||

171

ప: ప్రేమించెదన్ అధికముగా - ఆరాధింతున్ ఆసక్తితో (2)

అ: ప: నిన్ను పూర్ణ మనసుతో ఆరాధింతున్ - పూర్ణ బలముతో ప్రేమించెదన్
ఆరాధన ఆరాధనా - ఆ.. ఆ.. ఆరాధన ఆరాధనా

1 . ఎబినేజరే ఎబినేజరే - ఇంత వరకు ఆదుకొన్నావే (2)

|| నిన్ను పూర్ణ ||

2. ఎల్ రోయి ఎల్ రోయి - నన్ను చూచావే వందనమయ్యా (2)

|| నిన్ను పూర్ణ ||

3. యెహోవా రాఫా యెహోవా రాఫా - స్వస్థపరిచావే వందనమయ్యా (2)

|| నిన్ను పూర్ణ ||

172

ప: పైలం కొడుకా పాపం జెయ్యకురా - యేసయ్యను నమ్ముకొని మంచిగా
బతుకురా - పైలం కొడుకా పైలం కొడుకా - పైలం కొడుకా పైలం కొడుకా..
కొడుకా.. - పైలం కొడుకా పాపం చేయకురా - యేసయ్యను నమ్ముకొని

మంచిగా బతుకురా - నీ మనసు మార్చుకొని మంచిగా బతుకురా

1. ఉడుకు రక్తము ఉరుకలు బెడతది - పాపం చెయ్యమని ఒత్తిడి జేస్తది
   పాపమన్నది పాములాంటిది - పగ బడ్తది ప్రాణం దీస్తది

||పైలం||

2. మనిషి జీవితం విలువయ్యింది - మరువకు కొడుకా మరణమున్నదని
   బ్రతికింది ఇది బ్రతుకు కాదురా - సచ్చినంక అసలాట ఉంటది

||పైలం||

3. కత్తి కన్న పదునెక్కువ కొడుకా - మనిషి కోపము మంచిది కాదు
   కాలు జారితే తీసుకోవచ్చురా - నోరు జారితే తీసుకోలేము

||పైలం||

4. క్రైస్తవ జీవితం విలువయ్యింది - నిప్పులాగ బ్రతకాలిరా కొడుకా
   నిప్పులాగ బ్రతకాలిరా కొడుకా - నిందలన్ని మొయ్యాలిరా కొడుకా

||పైలం||

5. విచ్చలవిడిగా తిరుగుతున్నావు - ఎవరు చూడరని ఎగురుతున్నావు
   చూసే దేవుడేసయ్య ఉన్నడు - తోలు దీస్తడు జాగ్రత్త కొడుకా

||పైలం||

6. గుట్కలు తినకురా గుటుక్కున జస్తవు - పొగాకు తినకురా పోతవు నరకం
   సినిమా చూడకు చింతలు దప్పవు - ఫోజులు కొట్టకు పోతవు నరకం

||పైలం||

7. కుమ్మరి పురుగు గుణం చూడరా - బురదల ఉంటది బురదే అంటదు
   తామెర పువ్వు బురదల ఉంటది - వరదొస్తే తల వంచుకుంటది

||పైలం||

8. ఎన్నో ఆశలు పెట్టుకున్నరా - సేవ జేస్తే నిను చూడాలని
   నా కలలను కల్ల జేయకు కొడుకా - కాళ్ళు మొక్కుతా మయ్యగానిరా

||పైలం||

9. పొందుకున్నవు రక్షణ నీవు - పోగొట్టుకోకు పోతవు నరకం
నరకమంటే ఆషామాషీ గాదురో - అగ్ని ఆరదు పురుగు చావదు

||పైలం||

10. ప్రపంచమంతటా పాపమున్నది - మందులేని మాయ రోగమున్నది
నీ పచ్చని జీవితం పాడు చేసుకోకు ఓ కొడకా
నీవు మంచిగా బ్రతికేసయ్యను మహిమపరచు నా కొడకా

||పైలం||

11. నీవు సి ఎం పైతే సంతోషముండదు – పి ఎం పైతే సంతోషముండదు
యాక్టర్ పైతే సంతోషముండదు - డాక్టర్ పైతే సంతోషముండదు
నీవు సేవ చేస్తే నేను చూడాలి కొడుకా
నువ్వు శ్రమలు అనుభవించాలిరా నా కొడుకా

||పైలం||

173

ప: బలమైన దేవుడు నీతో నుండగ - భయమేల ఓ మనసా
విడువనని చెప్పిన ప్రభు నీకుండగ - వెరువకే ఓ మనసా

1. పాపిగ ఉన్న నిన్ను - పరిశుద్ధపరచెనుగా
పాపపు ఊబి నుండి - నిన్ను దయతో పైకెత్తెను

||బల||

2. యేసు నీతో ఉండిన - నీవు యోర్దాను దాటెదవు
విశ్వాసం నీకున్న - ఆ యెరికోను కూల్చెదవు

||బల||

3. ఆనాడు మొర్ర పెట్టిన – ఆ హన్న మొరవిసెను

అనాధగా మారినా – ఆ పొగరు మొరవిసెను

||బల||

174

ప: బైబిలంటె తెలియాలి - బాటసారి చదువు నీ బ్రతుకులో ఒక్కసారి - 2

1. కృంగియున్నవారిని లేవనెత్తును - రోదించువారిని ఓదార్చును
చెవులు విరిచావంటే నీకు వినిపించును - తలుపు తెరిచావంటే వెలుగు ఉదయించును

||బైబిలంటె||

2. ఎంత నీచునైనను నడిపించును - ఎంతెంత పాపినైన క్షమియించును
కనులు తెరిచావంటే కరుణ కురిపించును - మనసు వదిలావంటే మదిని మురిపించును

||బైబిలంటె||

3. మూడు వందలరవయ్యారు మారులు - భయపడకు భయపడకని వాగ్దానాలు
ఋజువు కావాలంటే రుచిని చూడాలంటే - రాజు ప్రభు యేసుని ప్రార్థించాలమ్మో

||బైబిలంటె||

175

ప: భయము లేదు దిగులు లేదు జీవిత యాత్రలో - యేసు ప్రభు మనతోనుండ
భయము లేదుగా - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1. గాలి తుఫాను రేగి అలలు పొంగిన - విశ్వాస నావ మునుగ కొట్టబడిన

సముద్రము పొంగి నురుగుకట్టిన - యేసుప్రభూ మనతోనుండ భయము లేదుగా

||హల్లెలూయ||

2. వ్యాధి బాధలు నను ముట్టిన - అంతులేని వేదన నాకు కలిగిన
గర్జించే సింహము ఎదురు వచ్చిన - యేసుప్రభూ మనతోనుండ భయము లేదుగా

||హల్లెలూయ||

3. శత్రువును చూచి విస్మయమెందుకు - నీతో కూడ వచ్చువాడు నీ దేవుడే
నిన్ను విడువడెన్నడు ఎడబాయడు - యేసు ప్రభూ మనతో నుండ భయము లేదుగా

||హల్లెలూయ||

176

ప: భయము చెందకు భక్తుడా - ఈ మాయలోక ఛాయను చూచినప్పుడు
భయము చెందకు నీవు - దిగులు చెందకు నీవు - జీవమిచ్చిన యేసయ్యున్నాడు - ఓ భక్తుడా - నీ సాయమునకు – జయమిచ్చిన యేసయ్యున్నాడు

1. బబులోను దేశమందునా - ఆ భక్తులు ముగ్గురు బొమ్మకు మ్రొక్కనందునా
పట్టి బంధించి రాజు అగ్ని గుండంలో వేసే - నాల్గవవాడు ఉండలేదా ఓ భక్తుడా
నాల్గవవాడు - యేసయ్యే కాదా

|| భయము ||

2. చెరసాలలో వేసినా - తమ దేహమంతా గాయాలతో నిండినా - పాడి కీర్తించి
పౌలు సీలలు కొనియాడ - భూకంపం కలుగ లేదా ఓ భక్తుడా - ఆ భక్తులు

ముగ్గురు చెఱ నుండి విడుదల కాలేదా

|| భయము ||

3. ఆస్థి అంతా పోయినా - తన దేహమంతా కురుపులతో నిండినా - అన్ని ఇచ్చిన - తండ్రి అన్నీ తీసుకుపోయె - అని యోబు పలుకలేదా - యోబును మరలా - ఆశీర్వదించలేదా

|| భయము ||

177

ప : మహిమ స్వరూపి మన ప్రియ యేసు – మధ్యాకాశానికేతెంచును
మహిమాన్వితుడై మన యేసయ్య - మహీ తలమునకు ఏతెంచును

1. పలువురు క్రీస్తులు వత్తురు - ప్రజలను మోసగింతురు
ప్రజలలో ప్రేమయే చల్లారును - ప్రతివానిలో పగ చెలరేగును

||మ||

2. నోవహు కాలపు దినములు - సొదొమ పోలిన మనుష్యులు
సరితూగుచున్నవి ఈ ఘడియలు - సమీపమాయెను తన రాకడ

||మ||

3. కడబూర స్వరము ధ్వనియించగా - ప్రియుని స్వరము వినిపించగా
వడివడిగా మేఘాలపై చేరెదా - ప్రియమైన యేసయ్య కడకేగదా

||మ||

4. నా ప్రియ యేసయ్య సన్నిధిలో - వేదన రోదనలుండవు
హల్లెలూయ స్తుతి గీతాలతో - నిత్యము ఆనందమానందమే

||మ||

178

ప : మనసున్న మంచిదేవా - నీ మనసును నాకిచ్చావా
మనసు మలినమైన నాకై - మనిషిగా దిగి వచ్చావా

అ.ప : నా మది నీ కోవెలగా మలచుకోవయా
నా హృదిని రారాజుగా నిలిచిపోవయా

1. హృదయము వ్యాధితో నిండిన కపట కేంద్రము - దానిని గ్రహియించుట ఎవరి సాధ్యము - మనసు మర్మమెరిగిన మహనీయుడా - మనసు మార్చగలిగిన నిజదేవుడా

||నా మది||

2. చంచల మనస్సాడించు బ్రతుకు ఆటను - వంచన చేసి నడుపును తప్పు బాటను - అంతరంగమును పరిశీలించు యేసయ్యా - స్థిరమనస్సుతో నీ దారిలో సాగనీవయ్యా

||నా మది||

3. నిండు మనస్సుతో నిన్ను ఆశ్రయించితి - దీనమనస్సుతో నీకడ శిరము వంచితి - పూర్ణశాంతిగలవానిగా నన్ను మార్చుమా - తరతరములకు క్షేమము చేకూర్చుమా

||నా మది||

179

ప : మంచి దేవుడు నా యేసయ్యా - చింతలన్ని బాపునయ్యా
హృదయ వాంఛతో చేరిన వారికి - శాంతి జీవము ఇచ్చునయ్యా

అ.ప : మహిమా ఘనత ప్రభావము నీకే

1. కృపల వెనక కృపను చూపి - విడువక నీ కృపలను చూపిన
కృపగల నా యేసు రాజా - నీ కృప నాకు చాలునయ్యా

||మహిమా||

2. మహిమ వెంట మహిమ నొసగి - నీ రూపమున నన్ను మార్చి
మహిమలో నీవుండు చోటుకి - మమ్ము ప్రేమతో పిలచితివి

||మహిమా||

3. జయము వెంట జయమునిచ్చి - జయ జీవితము మాకు ఇచ్చి
జయశీలుడు నా యేసు ప్రభువని - జయము జయమని పాడెదను

||మహిమా||

180

ప : మంచి కాపరి మా ప్రభుయేసే - మా కొరకు ప్రాణమిచ్చె గొప్పకాపరి
మరణమన్నను - భయము లేదులే - మధురమైన ప్రేమతో
మమ్ము కాయులే

1. పచ్చిక బయళ్ళలో విశ్రమింపగా - శాంత జలాల చెంత అడుగువేయగా
చేయు విడువక తోడు నిలుచును - నీతి మార్గమందు మమ్ము
నడువచేయును

||మంచి||

2. అంధకార లోయలో మా పయనంలో - లేదులే మాకే భయం అభయం తానే
ఆదరించును ఆశీర్వదించును - అన్ని తావులందు తానే తోడైయుండును

||మంచి||

3. శత్రువుల మధ్యలో మాకు భోజనం - అభిషేకం ఆనందం కృపా క్షేమమే
బ్రతుకు నిండగా పొంగి పొర్లగ - చిరకాలం ఆయనతో జీవించగ

||మంచి||

181

ప : మహాఘనుడు, మహోన్నతుడు - సర్వశక్తుడు సర్వోన్నతుడు

1. యేసే నీకు ఆశ్రయము - ఆయన నీకు కోటయగును - దేవుడని నీవు
నమ్ముకొనుము - ఆయన నీడలో విశ్రమించుము

||మహా||

2. వేటకాని ఉరి నుండి విడిపించును - వినాశనం రాకుండ నిన్ను కాయును
తన రెక్కలతో నిన్ను కప్పును - కేడెము మోయుచు నిన్ను కాయును

||మహా||

3. వెయ్యి మంది నీ ప్రక్కపడియుండగా - పదివేలు కుడిప్రక్క కూలిపడగా
అపాయము నీకు సంభవింపదు - ఆ ప్రభువే నీ ప్రక్క నిలుచును

||మహా||

4. నీదు పాదములకు రాయి తగలదు - దూతలు చేతులతో ఎత్తుకొందురు
యేసు నామమెరిగి నీవు నిలువుము - యేసే నీకు ఘనతనిచ్చును

||మహా||

182

ప : మార్పు చెందవా నీవు మార్పు చెందవా - నీ బ్రతుకు మార్చుకోవా....ఆ
నీ బ్రతుకు మార్చుకోవా - అనుకూల సమయం ఇదియేనని యెరిగి
మారు మనసును పొందవా....

1. ఎన్నాళ్ళు నీవు జీవించినా గానీ - ఏమున్నది ఈ లోకంలో
ఇన్నాళ్ళు నీవు చేసిన క్రియలన్నిటికి - తీర్పున్నది పై(పర)లోకంలో
తీర్పు దినమునందున - ఆయన ముందర నీవు నిలిచే ధైర్యం నీకుందా

||మార్పుచెందవా||

2. దిగంబరిగానే వచ్చావు నీవు - దిగంబరిగా పోతావు
మన్నైన నీవు మన్నైపోతావు - ఏదో ఒక దినమందున
నీ ఆస్తి అంతస్తు నీ అందచందాలు - నీ వెంట రావెన్నడు

||మార్పుచెందవా||

3. ఆత్మని కాక దేహాన్ని చంపే - మనుషులకే భయపడకయ్యా
ఆత్మతో పాటు నీ దేహాన్ని చంపే - దేవునికే భయపడవయ్యా
దేవుడిచ్చిన ఆత్మ దేవుని యొద్దకే చేరు - నీకంటూ ఏముందిలే

||మార్పుచెందవా||

183

ప : మానవులందరు ఒక్కటేనని - మహిలోన మన దేవుడు ఒక్కడేనని
అందరు అందురు వీనుల విందుగా - లోకాన జరిగేది వేరుగా
మరి లోకాన జరిగేది వేరుగా

1. ప్రార్ధన కొచ్చినా పాటలు పడినా - పరిసయ సుంకరి ప్రార్ధన వేరుగా
కొందరు హెచ్చని కొందరు తక్కువని - లోబడక ప్రార్ధనలు చేతురు
మరి లోకంలో పార్టీగా నుందురు

||మానవు||

2. మార్పు చెందిన మాటలు మారవు - మనుషులు కలిసిన మనసులు కలువవు
చేతులు కలిపినా హృదయము కలువదు - పైపైకి వందనాలందురు
మరి వారేల నీతిమంతులౌదురు

||మానవు||

3. క్రీస్తు సిలువకు సాక్షులమందురు - సాక్ష్యములిచ్చిన సాకులు మానరు
ప్రార్ధన చేసినా పాపము మానరు - ప్రభువేల వారిని రక్షించును
మరి వారేల నీతిమంతులౌతారు.

||మానవు||

184

ప : మెనే మెనే టెకేల్ ఉఫార్సీన్
వ్రాసేను శాసనం దేవుని చేతితో - దేవుని త్రాసులో నీవు తేలిపోదువో

1. న్యాయమైన త్రాసులో నిన్ను తూచును - ఆజ్ఞలనే రాళ్లు వేసి తేల్చును
రాజగు బెల్షెజరు తేలిపోయెను - మరి నీ గతి ఏమవుతుందో తెలుసుకో

||మెనే||

2. సౌలు రాజు తేలిపోయెను - ఆహాబు రాజు తేలి కూలెను
నీ క్రియలను బట్టి తీర్పు తీర్చును - మరి నీ గతి ఏమవుతుందో తెలుసుకో

||మెనే||

3. ఘనుడవైన అల్పుడవైన - ఈ లోకమేలే అధిపతివైన
క్రీస్తు న్యాయ పీఠము ఎదుట - మరి నీ గతి ఏమవుతుందో తెలుసుకో

||మెనే||

185

ప : మేలు చేయక నీవు ఉండలేవయ్యా
ఆరాధించక నేను ఉండలేనయ్యా (2)
యేసయ్యా.. యేసయ్యా.. యేసయ్యా..యేసయ్యా (2)

1. నిన్ను నమ్మినట్లు నేను - వేరే ఎవరిని నమ్మలేదయ్యా
నీకు నాకు మధ్య దూరం - తొలగించావు వదిలుండ లేక (2)
నా ఆనందం కోరేవాడా - నా ఆశలు తీర్చేవాడా (2)
క్రియలున్న ప్రేమ నీది నిజమైన ధన్యత నాది

||యేసయ్యా||

2. ఆరాధించే వేళలందు - నీదు హస్తములు తాకాయి నన్ను
పశ్చాత్తాపం కలిగే నాలో - నేను పాపినని గ్రహియించగానే (2)
నీ మేళ్లకు అలవాటయ్యి - నీ పాదముల్ వదలకుంటిన్ (2)
నీ కిష్టమైన దారి కనుగొంటిని నీతో చేరి

||యేసయ్యా||

3. పాపములు చేసాను నేను - నీ ముందర నా తల ఎత్తలేను
క్షమియించ గల్గె నీ మనసు - ఓదార్చింది నీ ఆరాధనలో (2)
నా హృదయము నీతో అంది - నీకు వేరై మనలేనని (2)
అతిశయించెద నిత్యమూ నిన్నే కలిగి ఉన్నందుకు

||యేసయ్యా||

186

ప : యవ్వనులారా నవ యవ్వనా జనమా - బలవంతులు మీరు బల శూరులు

ప్రభు యేసు కోరిన ప్రియులు మన

1. యాకోబు సంతతిలోన యోసేపు ఎన్నిక నెరుగుము
యూదుల రక్షణ నక్షత్రము ఎస్తేరు త్యాగముగాంచుము
యోచించుము నీ బాధ్యత అర్పించుము నీ జీవితం

||యవ్వ||

2. యవ్వనుడగు దావీదు యుద్ధము తానే చేసెను
యెహోవా దేవుని నామమున యోధుని తానే కూల్చెను
యోచించుము నీ బాధ్యత అర్పించుము నీ జీవితం

||యవ్వ||

3. యవ్వనుడవు శ్రీ యేసు యజ్ఞము తానే చేసెను
త్యాగము చేసిరి అపోస్తులు సాక్షిగా నిలచిరి పరిశుద్ధులు
యోచించుము నీ బాధ్యత అర్పించుము నీ జీవితము

||యవ్వ||

187

ప : యేసయ్య మాట జీవపు ఊట - పరముకు నడిపించు బాట

1. కత్తివలె ఖండించును - సుత్తి వలె సరిచేయును
విలువైనది-బలమైనది - నా యేసు నీ నోటి మాట

||యేసయ్య||

2. దీపము వలె వెలుగిచ్చును - అద్దము వలె నను చూపును
విలువైనది బలమైనది - నా యేసు నీ నోటి మాట

||యేసయ్య||

3. తేనె వలె మధురము - నూనె వలె శ్రేష్ఠము
విలువైనది బలమైనది - నా యేసు నీ నోటి మాట

||యేసయ్య||

188

ప : యేసే నా పరిహారి ప్రియ యేసే నా పరిహారి
నా జీవిత కాలమెల్ల - ప్రియ ప్రభుపే నా పరిహారి

1. ఎన్ని కష్టాలు కలిగినను - నన్ను కృంగించే బాధలెన్నో
ఎన్ని నష్టాలు శోభిల్లిన ప్రియ ప్రభుపే నా పరిహారి

|| యేసే ||

2. నన్ను సాతాను వెంబడించిన నన్ను శత్రువు ఎదిరించిన
పలునిందలు నను చుట్టిన ప్రియ ప్రభుపే నా పరిహారి

|| యేసే ||

3. మణి మాణ్యాలు లేకున్న మనోవేదనలు వేధించిన
నరులెల్లరు నను విడచిన ప్రియ ప్రభుపే నా పరిహారి

|| యేసే ||

4. బహు వ్యాదులు నను శోకిన నాకు శాంతి కరువైన
నను శోధకుడు శోదించిన ప్రియ ప్రభుపే నా పరిహారి

|| యేసే ||

5. దేవా నీవే నా ఆధారం నీ ప్రేమకు సాటెవ్వరు

నా జీవిత కాలమంతా - నిను పాడి స్తుతించెదను

॥ యేసే ॥

189

ప : యేసు పరిశుద్ధ నామమునకు - ఎప్పుడు అధిక స్తోత్రమే

1. ఇహ పరమున మేలైన నామము - శక్తి కలిగినట్టి నామమిది
పరిశుద్ధులు స్తుతియించు నామమిది

||యేసు||

2. సైతానున్ పాతాళమును జయించిన - వీరత్వము గల నామమిది
జయమొందెదము ఈ నామమున

||యేసు||

3. నశియించు పాపుల రక్షింప లోకమున - కేతెంచిన నామమిది
పరలోకమున జేర్చునామమిది

||యేసు||

4. ఉత్తమ భక్తులు పొగడి స్తుతించు - ఉన్నత దేవుని నామమిది
ఆటంకము తీసివేయు నామమిది

||యేసు||

190

ప : యేసు మాతో నీవుండగా మేము అలసిపోలేమయ్యా
అంతా నీవే చూసుకుంటావు అన్నీ నీవే చూసుకుంటావు

1. సమాధానకారకుడు నీవేనయ్యా - సర్వశక్తుడవు నీవేనయ్యా

||యేసు||

2. అద్భుత దేవుడవు నీవేనయ్యా - ఆలోచనకర్తవు నీవేనయ్యా

||యేసు||

3. తల్లియు తండ్రియు నీవేనయ్యా - మహోన్నతుడవు నీవేనయ్యా

||యేసు||

4. మా యొక్క ఆధారం నీవేనయ్యా - మాకున్న ఆశలన్నీ నీవేనయ్యా

||యేసు||

5. చీకటిని తొలగించే వెలుగువు నీవే - రక్షించు దేవుడవు నీవేనయ్యా

||యేసు||

191

ప : యేసయ్య నీ నామము ఎంతో బలమైనది - ఆ....ఆ.....ఆ....
ఎంతో బలమైనది

1. మోషే ప్రార్ధించగా మన్నాను కురిపించితివి - యెహోషువా ప్రార్ధించగా సూర్యచంద్రులనాపితివి

|| యేసయ్య ||

2. నీ ప్రజల పక్షమున యుద్ధములు చేసినదేవా - అగ్నిలో పడవేసిన భయమేమి లేకుండిరి

|| యేసయ్య ||

3. సింహాల బోనైనను సంతోషముగ వెళ్ళిరి - ప్రార్ధించిన వెంటనే - రక్షించే నీ హస్తము

|| యేసయ్య ||

4. చెరసాలలో వేసిన సంకెళ్ళు బిగించిన - సంఘము ప్రార్ధించగా - సంకెళ్ళు

విడిపోయెను

|| యేసయ్య ||

5. పౌలు సీలను బంధించి చెరసాలలో వేసిన - పాటలతో ప్రార్ధించగా - చెరసాల బ్రద్దలాయె

|| యేసయ్య ||

6. మానవుల రక్షణ కొరకై నీ సొంత ప్రాణము పెట్టి - లోకమును రక్షింపగా - నీవే దిగి వచ్చితివి

|| యేసయ్య ||

192

ప : యేసుతో ఠీవిగాను పోదుమా - అడ్డుగా వచ్చు వైరి గెల్వను
యుద్ధనాదంబుతో పోదము

1. రారాజు సైన్యమందు చేరను - ఆ రాజు దివ్యసేవజేయను
యేసు రాజు ముందుగా - ధ్వజమునెత్తి నడువగా - యేసుతో ఠీవిగాను వెడలను

|| యేసు ||

2. విశ్వాస కవచమున్ ధరించుచు – ఆ రాజు నాజ్ఞ మదిని నిల్పుచు
అనుదినంబు శక్తిని - పొందుచున్న వారమై - యేసుతో ఠీవి గాను వెడలను

|| యేసు ||

3. శోధనలు మనల చుట్టి వచ్చినా - సాతాను అంబులెన్ని తగిలినా
భయములేదు మనకిక - ప్రభువు చెంత నుండగా - యేసుతో ఠీవిగాను వెడలను

|| యేసు ||

4. ఓ యువతీ యువకులారా చేరుడీ - శ్రీ యేసురాజు వార్త చాటుడీ
లోకమంత ఏకమై - యేసునాధున్ గొల్వను - సాధనంబెవరు నీవు నేనేగా
|| యేసు ||

193

ప: యేసు లేనిదే నడువలేను ఒక అడుగైన వేయలేను
నడిపించు నా యేసయ్యా నా అడుగులు తడబడకుండా

1. నడిచాను ఎన్నో మార్గాలలో - శ్రమలనే ముళ్ళను త్రొక్కాను
తిరిగాను నేను ఈ లోక ఆశలతో - ఎదురయ్యేను ఎన్నో అవమానాలు
నా చేయి పట్టి నా శ్రమలను తొలగించి - తన బాటలో నడిపించేను
|| యేసు ||

2. నడిచాను యేసయ్య మార్గంబులో - దొరికింది నాకు నిత్య జీవము
యుగయుగములకు నేనాయనతో - జీవించెదను నిత్యమహిమలో
సత్యమైన దేవుడు మార్గమైన దేవుడు - నిత్య జీవమైన దేవుడు
|| యేసు ||

194

ప: యేసయ్య నామం - ప్రీతిగల నామం
సాటి లేని నామం - మధుర నామం

1. పాపము పోవును - భయమును పోవును

పరమ సంతోషము - భక్తుల కీయును

|| యేసయ్య ||

2. పరిమళ తైలము - యేసయ్య నామము
భువిలో సువాసన - యిచ్చెడి నామము

|| యేసయ్య ||

3. భూలోకమంతట - మేలైన నామము
సైన్యాధిపతియగు - యేసయ్య నామము

|| యేసయ్య ||

4. నిన్న నేడు - మారని నామము
నమ్మినవారిని - విడువని నామము

|| యేసయ్య ||

5. ప్రతివాని మోకాలు - వంచెడి నామము
ప్రతి వాని నాలుక - స్తుతించెడి నామము

|| యేసయ్య ||

6. సాతాను సేనను - జయించిన నామము
పాప పిశాచిని తరిమెడి నామము

|| యేసయ్య ||

7. భక్తుల కాచెడి - శక్తిగల నామము
పరమున చేర్చెడి - పరిశుద్ధ నామము

|| యేసయ్య ||

ప: యేసు సిలువను మోసి బ్రతుకుదున్ వాసిగా ఈ భూమిలో

1. మోయలేని మ్రాను నొకటి మోపిరా వీపున్ ఆ ఆ ఆ
మోయలేని మ్రానుతోడ మూర్చపోతివా ఆ ఆ ఆ
ఎటుల నోర్చితివి యేసు దేవా - ఇంతటి శ్రమలన్ ॥ యేసు ॥

2. ముండ్లతో కిరీటమల్లి శిరమున మోదిరిగా ఆ ఆ ఆ
దాహమనగన్ చేదు చిరకన్ ద్రావనిడిచిరిగా ఆ ఆ ఆ
రుచిని చూచి ద్రాగకుండా దించివేసితివా ॥ యేసు ॥

3. ప్రభువా నీదు ప్రక్క నొకడు బల్లెముతో పొడవన్
ధారగా నీ రుధిరమంతా ధరణి పై పారన్
ఎటుల నోర్చితివి యేసుదేవా ఇంతటి శ్రమలన్ ॥ యేసు ॥

196

ప: యేసయ్యా నా బలమా... యదార్ధమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీ మార్గం - యేసయ్యా..

1. నా శత్రువులు నను చుట్టినను - నరకపు పాశములరికట్టినను
వరద వలె భక్తిహీనులు పొర్లిన - వదలక నను ఎడబాయని దేవా
॥ యేసు ॥

2. మరణపుటురులలో మరవక మొరలిడ - ఉన్నత దుర్గమై రక్షణ శృంగమై
తన ఆలయములో నా మొరవినెను - అదరెను ధరణి భయకంపముచే
॥ యేసు ॥

3. నా దీపమును వెలిగించువాడు - నా చీకటిని వెలుగుగ చేయును

జలరాశుల నుండి బలమైన చేతితో - వెలుపల జేర్చిన బలమైన దేవుడు

|| యేసు ||

4. పౌరుషము గల ప్రభు కోపించగ - పర్వతముల పునాదులు వణకెను

తన నోటనుండి వచ్చిన అగ్ని - దహించివేసెను వైరులనెల్లన్

||యేసు ||

5. మేఘములపై ఆయనవచ్చును - మేఘములను తనమాటుగ జేయున్

ఉరుములు మెరుపులు మెండుగ జేసి - అపజయమిచ్చును అపవాదికిని

||యేసు ||

6. దయగలవారిపై దయచూపించును - కఠినుల యెడల వికటము జూపును

గర్విష్ఠుల యొక్క గర్వమునణచును - సర్వము నెరిగిన సర్వాధికారి

||యేసు ||

7. నాకాళ్ళను లేడి కాళ్ళగ జేయును - ఎత్తైన స్థలములో శక్తితో నిలిపి

రక్షణ కేడెము నాకందించి - అక్షయముగ తన పక్షము చేర్చిన

|| యేసు ||

8. యేసయ్యా జీవము గల దేవా - బహుగా స్తుతులకు అర్హుడ నీవు

అన్య జనులలో ధన్యత జూపుచు - హల్లెలూయా స్తుతిగానము చేసెద

|| యేసు ||

197

ప: యేసు నందే రక్షణ మనకు హల్లెలూయా

శ్రీ యేసునందే నిత్య జీవం - హల్లెలూయా

1. రాజులకు రాజు యేసు హల్లేలూయ
ప్రభులకు ప్రభు యేసు హల్లేలూయ

|| యేసు ||

2. నీతిమంతుడు యేసయ్య హల్లేలూయ
సమాధానకర్త యేసు హల్లేలూయ

|| యేసు ||

3. సత్యదేవుడు యేసయ్య హల్లేలూయ
నిత్యమార్గం యేసయ్య హల్లేలూయ

|| యేసు ||

4. పాప రహితుడు యేసయ్య హల్లేలూయ
పరమ పవిత్రుడేసయ్య హల్లేలూయ || యేసు
||

5. స్వస్థపరచును యేసయ్య హల్లేలూయ
విడుదలవుంది యేసునందు హల్లేలూయ

|| యేసు ||

6. పరమున కధిపతి యేసయ్య హల్లేలూయ
పరలోకమునకు చేర్చును యేసయ్య హల్లేలూయ

|| యేసు ||

7. రానున్నవాడు యేసయ్య హల్లేలూయ
రాజ్యమేలును యేసయ్య హల్లేలూయ

|| యేసు ||

8. పూజనీయుడు యేసయ్య హల్లేలూయ

పూజింతుము నిన్ను యేసయ్య హల్లేలూయ

|| యేసు ||

198

ప : యేసుని పోలిన జీవితము చాలు పేదకు యీ భువిలో
అనుదినమాయన అడుగుజాడలను వెంబడింతును నేను

1. గెత్సెమనె అను వనమున వినిన - రోదన నా కొరకే
వేదన కలిగి ఆత్మలో నేను - మేల్కొని యుండుటకు

|| యేసు ||

2. అల్పకాల పాప సుఖముల కన్నను - శ్రమలే మేలు నాకు
ఈ లోక ధనము కన్నను క్రీస్తుని - నిందే మహాభాగ్యం || యేసు ||

3. ఈ ధరలో శ్రమ నిందలొచ్చినను - యేసుని నేన్ వీడను
ఆ దరి చేరి ఆయన యందు - అనయము ఆనందింతున్

|| యేసు ||

4. నిరాశ్రయుల ఆశ్రయస్థానము - ఆధారము నీవే
నిస్సహాయుల సహాయ మా దివ్య - ఆదరణయు నీవే

|| యేసు ||

5. సముద్రమయిననూ సమతలమయినను - సదా సేవించెదను
కొండలయిననూ బండలయిననూ - అడ్డగించవు నన్ను

|| యేసు ||

6. జలములైనను జ్వాలలయినను - జడియనునే నిలలో
   జాలి కలిగిన నాథా నీదు - జ్యోతిగా చేయు నన్ను

|| యేసు ||

7. స్వర్గలోక సమ జీవితము నాకు - సాధ్యమాయెను సుమా
   స్వర్గ సింహాసనీయుడు నాలో - నివాస మున్నందున

|| యేసు ||

8. ఆనందమే పరమానందమే సదా - క్రైస్తవ జీవితము
   ఆనందమే నిత్య ఆనందమే నాకు - నాథుని సేవించుట

|| యేసు ||

199

ప : యేసుని రాకడలో - ఆయన ముఖం చూడగా
   హా.. ఎంతో ఆనందమే - ఆహా..ఎంతో ఆనందమే

1. అవనిలో జరుగు క్రియలన్నీ హా.. ఎంతో సత్యమేగా
   వేదవాక్యం నెరవేరుచుండా ఇక మీకు చింత లేదా

|| యేసు ||

2. పలు శ్రమలు ఇల సహించి సేవలు పూర్తిచేసి
   పరుగును తుద ముట్టించుము నిత్య బహుమతి పొందుటకై

|| యేసు ||

3. విన్న వాక్యం నీలో ఫలింపజేసి - వేగమే సిద్ధపడుము
   ప్రాణాత్మదేహం సమర్పించుము - ప్రార్థనలో మేల్కొనుము

|| యేసు ||

4. మచ్చ డాగు మడత లేని - మహిమగల సంఘమా
మేఘములోనా అగుపడెడి - ఆ సమయం ఆయనగా

|| యేసు ||

5. త్వరపడము రాకడకై - ఆలస్యము చేయక
దేవుని బూర ధ్వనించు వేళ - ఎంతో ఆసన్నమాయెనుగా

|| యేసు ||

200

ప : యేసుని నామము నాకున్నది (మన) -_భయమే లేదు దిగులే లేదు
వాక్య ఖడ్గము నాచేత నున్నది - నా జీవితం లో ఓటమి లేదు
కొనియాడెదం ఘనపరచెదం - ప్రభు యేసు నామమును ప్రకటించెను

1. పర్వతాలు ఎదురొచ్చి నా భయమే లేదు - గొల్యాతు సవాలుకు దిగులే లేదు
మనుషులంతా హింసించిన కలవరపడము - సహించి ప్రార్థించి కనిపెట్టెదము

|| యేసు ||

2. అగ్నివంటి శ్రమలలో ఆనందించెదము - నిందలు అవమానములు
భరించెదము - కష్టాలు కరుగులు కృంగదీసిన
ధైర్యముతో ముందుకు సాగిపోదుము

|| యేసు ||

3. మన మీదకు యుద్ధములు రేగినను - దుష్టులంతా మనమీదికి లేచినను

వ్యాధులైన బాధలైనా భయపడము - విశ్వాసంతో ప్రార్థించి జయమొందెదము
॥ యేసు ॥

201

ప : యేసు త్వరలో వచ్చుచుండె ఎరిగి యుంటివా ప్రియుడా
యేసు వచ్చు వేళ నీవు - వేచియుందువా

1. కడబూర మ్రోగగనే - ప్రభుయేసు దిగివచ్చున్ - నడి ఆకాశంబునకు ప్రభు చేరి
నిను - పిలుచున్ - వడిగా వడిగా ఉన్న రీతినే ప్రభుని చేరుకొందువా
ఆత్మ పూర్ణులైన వారే - ప్రభుకడ కేగెదరు ॥ యేసు ॥

2. మన పాపముల కొరకే ప్రభు ప్రాణము పెట్టెను - పవిత్రులు చేయుటకే ప్రభు
తిరిగి లేచెను - మారుమనసు నొందకున్న చేరవు పరలోకము
మారుమనస్సు నొందినవారే పరమున చేరెదరు
॥ యేసు ॥

3. ప్రభు యేసుని రక్తములో తమ పాపాలను కడిగి - శుద్ధాత్మను పొంది
శుద్ధులుగా జీవించి - శుద్ధులైన వారి పేర్లు జీవగ్రంధమందుండు
ఆ గొర్రె పిల్ల గ్రంధమందు నీ పేరుండునా
॥ యేసు ॥

4. పరలోక పట్టణము ప్రభుయేసుని మందిరము - అతి సుందర నగరము
పరిశుద్ధులకు నిలయం - ఆకలి దప్పిక లుండవచ్చట చీకటికి తావేలేదు
ఆత్మరూపియైన క్రీస్తుతో – ఆనందింతుము ॥ యేసు ॥

5. ప్రభు యేసుని రాకడ ఆలస్యమని - ఎంచుచుంటివా యోచించుచుంటివా
కునికి కునికి నిద్రించెదవా ప్రార్ధన చేయుట మానెదవా - రెప్పపాటులో ప్రభువొస్తే
నీ గతి ఏమవునో

|| యేసు ||

202

ప : యేసుప్రభు నాకాశ్రయ దుర్గము భయమేల నాకింక ఈ భూమిలో

1. సముద్రములు పొంగినా - కొండలు మున్గినా
బండలు పగిలిన భయపడను .. అయ్యా..

|| యేసు ||

2. శోధనలు కల్గినా - బాధలు కల్గినా
బంధకములు కలిగిన భయపడను .. అయ్యా..

|| యేసు ||

3. వేయిమందొక ప్రక్క - పదివేలు కుడిప్రక్క
కూలిన ధైర్యంబు - చెడనీయను .. అయ్యా..

|| యేసు ||

4. రాత్రి వెన్నెలకైన - పగటి బాణముకైనా
రాత్రి చీకటికైన భయపడను.. అయ్యా..

|| యేసు ||

203

ప :   యేసూ నీ కార్యములు ఎంతో గొప్పవి - తండ్రీ నీ తలంపులు లెక్కలేనివి
కంటికి కనపడవు - హృదయానికి అంతుచిక్కవు,

అ: ప: అవి కంటికి కనపడవు - హృదయానికి అంతుచిక్కవు

1. కానా విందులో ఒకే మాటతో - అద్భుతము చేసితివి,
చేప కడుపులో ఆశ్చర్యముగా - యోనాను ఉంచితివి ||అవి||

2. షద్రకు,మేషాకు,అబేద్నగో లతో - అగ్నిలో నిలచితివి
దానియేలుకు సింహపు బోనులో - విజయము నిచ్చితివి ||అవి||

3. పౌలు సీలయు ప్రార్థించగా - చెరసాల బ్రద్దలాయెనే,
గొర్రెల కాపరి దావీదును - రాజును చేసితివి ||అవి||

204

ప :   యేసూ నీవే కావాలయ్యా - నాతో కూడా రావాలయ్యా
ఘనుడా నీ దివ్యసన్నిధి - నను ఆదుకునే నా పెన్నిధి

అ.ప. : నీవే కావాలయ్యా - నాతో రావాలయ్యా

1. నీవే నాతో వస్తే దిగులు నాకుండదు - నీవే ఆజ్ఞాపిస్తే తెగులు నన్నంటదు
||యేసూ||

2. నీవే నాతో వస్తే కొరత నాకుండదు - నీవే ఆజ్ఞాపిస్తే క్షయత నన్నంటదు
||యేసూ||

3. నీవే నాతో వస్తే ఓటమి నాకుండదు - నీవే ఆజ్ఞాపిస్తే చీకటి నన్నంటదు
||యేసూ||

205

ప :   యేసు రాజుగా వచ్చుచున్నాడు - భూలోకమంతా తెలుసుకుంటారు
రవికోటి తేజుడు రమ్యమైన దేవుడు - రారాజుగా వచ్చుచున్నాడు

1. మేఘాల మీద యేసు వచ్చుచున్నాడు - పరిశుద్ధులందరిని తీసుకుపోతాడు
లోకమంతా శ్రమకాలం - విడువబడుట బహుఘోరం

||యేసు||

2. ఏడేండ్లు పరిశుద్ధులకు విందౌ బోతోంది - ఏడేండ్లు లోకం మీదికి శ్రమ రాబోతోంది
ఈ సువార్త మూయబడున్ - వాక్యమే కరువగును

||యేసు||

3. వెయ్యేండ్లు యిలపై యేసు రాజ్యమేలును - ఈ లోక రాజ్యములన్ని ఆయనవే
యగును - నీతి శాంతి వర్ధిల్లును - న్యాయమే కనబడును

||యేసు||

4. ఈ లోక దేవతలన్ని ఆయన ముందర - సాగిలపడి నమస్కరించి గడగడలాడును
వంగని మోకాళ్ళన్ని - యేసయ్య ఎదుట వంగిపోవును

|| యేసు ||

5. క్రైస్తవుడా మరువవద్దు ఆయన రాకడ - కనిపెట్టి ప్రార్ధన చేయుము సిద్ధముగా
నుండి - రెప్పపాటున మారాలి - యేసయ్య చెంతకు చేరాలి

|| యేసు ||

206

ప :   యుగములు మారిన జగమే మారిన

మనసే మారనిచో నీ బ్రతుకే పాతదిగా

1. సమయము దేవుని సొమ్మొగా - విలువను గట్టిగా వాడితివా
లెక్కలు చూసే సమయమున్నదని ప్రభు
చక్కగా సమయము వాడవలే

||యుగము||

2. పాపపు జీవితము మరణమేగా - పాపమును ప్రేమించనేల
దేవుని కృపావరమును పొంది - నిత్యజీవమును చేపట్టు

||యుగము||

3. పాపభారముతో క్రుంగనేల - ప్రభుపే పాపము మోసెనుగా
వచ్చి ఆయనను వేడుకొనినచో - పాప క్షమాపణ ఇచ్చునుగా

||యుగము||

4. నీ పాపములు రక్తమువలె - ఎర్రనివైనను భయమేమి
యేసుక్రీస్తు తన రక్తము నందు - తెలుపుగా వాటిని చేయునుగా

||యుగము||

207

ప : యుద్ధము యేసయ్యదే (4)

1. రాజులు మనకెవ్వరు లేరు - శూరులు మనకెవ్వరు లేరు (2)
సైన్యములకు అధిపతి అయిన - యేసయ్య మన అండ

||యుద్ధము||

2. వ్యాధులు మనలను పడద్రోసినా - బాధలు మనలను కృంగదీసినా (2)

విశ్వాసమునకు కర్త అయినా - యేసయ్యే మన అండ

||యుద్ధము||

3. ఎరికో గోడలు ముందున్నా - ఎర్ర సముద్రము ఎదురైనా (2)
అద్భుత దేవుడు మనకుండా - భయమేల మనకింకా

||యుద్ధము||

4. అపవాది అయిన సాతాను - గర్జించు సింహంవలె వచ్చినా (2)
యూదా గోత్రపు సింహమైనా - యేసయ్య మన అండ

||యుద్ధము||

208

ప : రమ్మా నీ తరుణమిదే - రమ్మనుచున్నాడు నీ ప్రభువైన యేసు నొద్దకు

1. జీవితమంతయు వ్యర్థముగను - దుఃఖముతోను గడుపుటయేల
ఆయన శరణు జొచ్చినచో వాంఛతో నిన్ను స్వీకరించున్

||రమ్మా||

2. కట్టిన యిల్లు ధనధాన్యములు కనబడు బంధుమిత్రాదులును
గూడు విడచి నీవు పోయినచో వెంట నీతో రారెవరు

||రమ్మా||

3. అందము మాయ నిలకడలేనిది దాని నమ్మకుము మోసగించును
మరణము ఒకనాడు వచ్చున్ మరువకు నీ ప్రభువును

||రమ్మా||

4. మిన్ను క్రిందన్ భూమిమీదన్ మిత్రుడు యేసు నామము గాక
 రక్షణ పొందుదారిలేదు - రక్షకుడేసే మార్గము

||రమ్మా||

5. తీరని పాపవ్యాధులను మారని నీదు బలహీనమును
 ఘోర సిలువలో మోసి తీర్చెన్ గాయములచే బాగుపడన్

||రమ్మా||

6. సత్యవాక్కును నమ్మిరమ్ము నిత్యజీవమున్ నీకిచ్చును
 నీ పేరు జీవపుస్తకమునందు నిజముగ ఈనాడే వ్రాయున్

||రమ్మా||

209

ప : రంగుల లోకం మాయ ప్రపంచం ఓ చెల్లే
 నీవు ఎవరిని నమ్మిన మోసం చేస్తారే నా చెల్లే
 నీవు ప్రభుని నమ్ముకొని ప్రార్ధన చెయ్యే నా చెల్లే

అ.ప. మంచి మనసున్న మంచి చెల్లెలా
 మనస్సు మార్చుకోవే - యేసయ్యను నమ్ముకోవే నీ

1. మనుష్యుల నమ్మితే దుమ్మే నీకు ఓ చెల్లే
 యేసయ్యను నమ్ముకో సొమ్ము అయితదే ఓ చెల్లే

||మంచి||

2. పాపం నిండిన ప్రపంచమిది ఓ చెల్లే

పదిలపరచుకో పడుచు జీవితం నా చెల్లే

||మంచి||

3. అందం చూచి వెంటబడతారే ఓ చెల్లే
   నీవు అందితే నిన్ను ఆగం చేస్తారే నా చెల్లే

||మంచి||

4. అరటాకు లాంటిది ఆడపిల్ల బ్రతుకు ఓ చెల్లే
   అది చినిగిపోతే నీవు చింపులగుంతవు ఓ చెల్లే

||మంచి||

5. ఆషామాషీ దేవుడు గాడే ఓ చెల్లే
   నీవు చేసిందల్ల చెప్పే దేవుడే నా చెల్లే

||మంచి||

6. ప్రేమ ప్రేమ అని ప్రేమలో బడకే ఓ చెల్లే
   నీవు ప్రేమలోబడితే ఫెయిలైపోతవు ఓ చెల్లే

||మంచి||

7. మొగోళ్ళ నమ్మకు మోసం చేస్తరే ఓ చెల్లే
   ఇది కల్లగాదు ఈ కాలం మారిందో చెల్లే

||మంచి||

8. మనుష్యుల ప్రేమలో మరణం ఉన్నదే ఓ చెల్లే
   యేసు ప్రేమలో జీవం ఉన్నదే నా చెల్లే

||మంచి||

ప : రండి రండి యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు
ప్రయాసపడి భారము మోయు వారలు ప్రభుని చెంతకు పరుగిడి వేగమే

1. యేసుని పిలుపు వినియు నింక - యోచింప రేల
అవనిలో అగచాట్లపాలైన - దొరకదు శాంతి ఆత్మకు నిలలో

||రండి||

2. కరువు రణము మరణము చూచి - మనస్సు మార్చరేలా
యూదులు పాలస్తీన చేరుటలో - ప్రవచనములు సంపూర్ణము లాయెను

||రండి||

3. ప్రభుయేసు నీ కొరకై తనదు ప్రాణము నిచ్చెగదా
సిలువలో రక్తము చిందించియును బలియాయెను యా ఘనుడు మనకై

||రండి||

4. యేసుని నామము నందే పరమ - నివాసము దొరకును
ముక్తిని పాపవిమోచనమును - శక్తిమంతుడు యేసే యిచ్చును

||రండి||

5. నేనే మార్గము నేనే సత్యము - నేనే జీవమును
నేనేగాకింకెవ్వరు లేరని - ఎంచి చెప్పిన యేసుని యొద్దకు

||రండి||

211

ప : రాకడ సమయంలో - కడబూర శబ్దంతో
యేసుని చేరుకునే - విశ్వాసం నీకుందా?

అ: ప: రావయ్య యేసయ్యా - వేగమెరావయ్యా
రావయ్య యేసునాధా - వేగమెరావయ్య

1. యేసయ్యా రాకడ సమయంలో – ఎదురేగె రక్షణ నీకుందా ?
లోకాశలపై విజయం నీకుందా ?

||రాకడ||

2. ఇంపైన ధూపవేదికగా - ఏకాంత ప్రార్ధన నీకుందా ?
యేసును ఆశించే దీనమనసుందా ?

||రాకడ||

3. దినమంతా దేవుని సన్నిధిలో - వాక్యం కొరకు ఆకలి నీకుందా ?
యేసు నాధునితో సహవాసం నీకుందా ?

||రాకడ||

4. శ్రమలోన సహనం నీకుందా ? - స్తుతియించే నాలుక నీకుందా ?
ఆత్మలకొరకైన భారం నీకుందా ?

||రాకడ||

5. నీ పాతరోత జీవితము - నీ పాప హృదయం మారిందా ?
నూతన హృదయంతో - ఆరాధన నీకుందా ?

||రాకడ||

6. అన్నిటికన్నా మిన్నగా - కన్నీటి ప్రార్ధన నీకుందా ?
ఎల్లవేళలలో స్తుతియాగం నీకుందా ?

||రాకడ||

ప :   రాజా నీ సన్నిధిలోనే ఉంటానయ్యా
మనసారా ఆరాధిస్తూ బ్రతికేస్తానయ్యా

అ: ప: నేనుండలేనయ్యా నే బ్రతుకలేనయ్యా
నీవే లేకుండా నేనుండలేనయ్యా - నీ తోడే లేకుండా నే బ్రతుకలేనయ్యా

1. నీ సన్నిధానములో సంపూర్ణ సంతోషం - ఆరాధించుకొనే విలువైన అవకాశం
కోల్పోయినవన్ని నాకు ఇచ్చుటకును - బాధల నుండి బ్రతికించుటకును
నీవే రాకపోతే నేనేమైపోదునో   ॥నేనుండలేనయ్యా॥

2. ఒంటరి పోరు నన్ను విసిగించినా - మనుషులెల్లరు నన్ను తప్పుపట్టినా
ఒంటరివాడే వేయి మంది అన్నావు - నేనున్నానులే భయపడకు అన్నావు
నేనంటే నీకు ఇంత ప్రేమ ఏంటయ్యా   ॥నేనుండలేనయ్యా॥

3. ఊపిరాగేవరకు నీతోనే జీవిస్తా - ఏ దారిలో నడిపినా నీ వెంటే నడిచొస్తా
విశ్వానికి కర్త నీవే నా గమ్యము - నీ బాటలో నడుచుట నాకెంతో ఇష్టము
నిన్ను మించిన దేవుడే లేడయ్యా   ॥నేనుండలేనయ్యా॥

213

ప :   రెండే రెండు మార్గాలు జీవం మరణం
ఒకటే మోక్ష మార్గము
అ: ప: యేసే ఆ మార్గం - ప్రభు యేసే ఆ మార్గం

1. పాపము పోయే మార్గము తెలియక - చీకటిలో మనిషి వెదకుచున్నాడు

వ్రతములు పూజలు చేసిన గానీ - పుణ్య నదులలో మునిగిన గానీ
పాపము పోదు - పుణ్యము రాదు ॥యేసే॥

2. పాపిని కోరి సిలువ వరించెను - పాపపు శిక్షను తానే భరించెను
నింగిలో నడుమ కొయ్యపై వ్రేలాడి - శపిత మరణమును పొందెను యేసు
రక్తము కార్చెను - ముక్తి నొసగెను ॥యేసే॥

3. మన అపరాధములు తీసెను ప్రభువే - చచ్చిన వాటిని బ్రతికించెను క్రీస్తే
విశ్వసించిన వారికి విజయము - నమ్మని వారికి నరకము తధ్యము
లేఖన భావము - చదివి గ్రహించు ॥యేసే॥

214

ప : రేయింబవళ్ళలో పెళ్ళేటి త్రోవలో - యేసయ్య నేలమరతువు
అయ్యయ్యో క్షణంబులో లోకంబు విడుతువు

1. యెక్కడికోయి యాత్రబోయేది నీ యిల్లు స్థిరము గాదు
నీ వళ్ళు మరచెదవు - వచ్చిన దారినే పెళ్ళిపోవాలి - మళ్ళిపోవాలి
॥రేయింబ॥

2. యేసయ్యా దారిలో ఎడారిలేదు ఇరుకైన దారిలోన బరువైన కాడితోన
ప్రార్థన ఖడ్గముతో - బయలుదేరాలి - ప్రభుని జూడాలి
॥రేయింబ॥

3. సైతాను దారి చుట్టు యెడారి విశాలమైన దారి విపరీతమైన గొయ్యి
నీ వెనుక జూడకోయి నీముందు నరకమోయి నీముందు నరకమోయి

॥రేయింబ॥

4. బానిస పిల్ల మాటను నమ్మి అన్యుడైన నయమాను అప్పుడే మార్పు
నొందెనోయి లోకాశ గెహజీకి లోటు దెచ్చెనోయి - కుష్టుదెచ్చెనోయి

॥రేయింబ॥

5. కయ్యమునకై కాలుదువ్వుచు ఆరుమూర్ల జానెడు గొల్యాతు శూరుడు
దేవుని దిక్కరించి ముక్క చెక్కలాయె చెక్క ముక్కలాయె

॥రేయింబ॥

6. నోవహు ఓడనేటికి జూడ నమ్మిన వారేమయిన నమ్మని వారేమైరి
ఆనాటి సాక్ష్యము అక్కడె ఉన్నది కనబడుచున్నది

॥రేయింబ॥

7. సొదొమ గొమొర్రల సోద్యము జూడా లోతు భార్య ఆనాడు లోకాశలోబడి
ఊరు వెలుపల ఉప్పు స్థంబమాయె గొప్ప స్థంభమాయె

॥రేయింబ॥

215

ప : రేయి పగలు నీ పాదసేవే జీవదాయక చేయుట మేలు
సాటిలేని దేవుడ నీవే నాదుకోట కొండయు నీవే

1. పరమపురిలో దేవా నిరతం - దూత గణములు స్తుతులను సల్ప
శుద్ధుడు పరిశుద్ధుడనుచు పూజ నొందే దేవుడ నీవే

||రేయి||

2. జిగటమన్నె మానవులంతా - పరమ కుమ్మరి ప్రభుడవు నీవే
   సృష్టికర్తను మరచి జనులు - సృష్టినే పూజించుట తగునా

||రేయి||

3. పెంట కుప్పల నుండి దీనుల - పైకి లేపు ప్రభుడవు నీవే
   గర్వమణచి గద్దెలు దింపి - ఘనులనైనా మేపవా గడ్డి

||రేయి||

4. నరుల నమ్ముట కంటె నిజముగ - నీదు శరణం శరణం దేవా
   రాజులను ధర నమ్ముటకంటె - రాజరాజవు నాకాశ్రయము

||రేయి||

5. అగ్ని వాసన నంటకుండా - అబెద్నగోలతో నుండిన దేవా
   దానియేలును సింహపు బోనులో - ఆదుకున్న నాధుడ నీవే

||రేయి||

6. పరమ గురుడవు ప్రభులకు ప్రభుడవు - పరము జేర్చే పథము నీవే
   అడుగుజాడలో నడచిన హానోకు - పరముచేరే ప్రాణముతోడ

||రేయి||

7. మృతుల సహితము లేపినావు - మృతిని గెల్చి లేచినావు
   మృతులనెల్ల లేపేవాడవు - మృత్యువును మృతి జేసితి నీవు

||రేయి||

216

ప : లోయలెల్లా పూడ్చబడాలి - కొండలు లోయలు కదలిపోవాలి

వక్రమార్గము సక్రమవ్వాలి - కరకు మార్గం నునుపవ్వాలి

అ: ప: రాజు వస్తున్నాడు ఆయత్తమవుదాం
యేసు వస్తున్నాడు ఎదురు వెళ్లుదాం

1. ఫలం ఇవ్వని చెట్టులెల్ల - నరకబడి అగ్నిలో వేయబడును
||రాజు||

2. గోధుమలు ఏర్పరిచి గింజలను చేర్చి - పొట్టును నిప్పులో కాల్చివేయను
||రాజు||

3. పరిశుద్ధులుగా మచ్చలు లేక - ప్రభుకై జీవించి సాగిపోదాం
||రాజు||

4. రోజు రోజు మేల్కొని ప్రార్థించెదం - అభిషేక తైలంతో నింపబడెదం
||రాజు||

217

ప : లోకమిడిచిన నిన్ను వెలివేసిన - కన్నీరే కష్టాలే నీకు కలిగిన
కరము చాపి యేసు పిలుచుచున్నాడు - జాగేల ఓ సోదరా జాగేల ఓ సోదరీ

1. మోసములో పడి నీవు ఉన్నావా - ఆధారము లేక నీవు ఉన్నావా
అందరిని ఆదరించు యేసుడు - అభయమిచ్చి నిన్ను చేరదీయును
||లోక||

2. భారముతో మునిగిన నీ హృదయము - కన్నీటితో నిండిన నీ కళ్ళను
కనికరించే కన్నీరు తుడిచే యేసుని - హృదయమిచ్చి మనసులోకి చేర్చుకో

||లోక||

3. లోకములో వెలివేయబడితివా - సంతోషం శాంతి లేక ఉంటివా
శాంతి సంతోషములు కలిగిన - శాంతమూర్తి యేసుని వేడుకో

4. ఆశ్రయించు వారికి ఆశ్రయుడు - దీనులకు దీన దయాళుడు
అనాధలకు అతి ప్రియ రక్షకుడు - అందరికీ ఆ ప్రభువే వీరుడు

||లోక||

218

ప : వస్తాడు వస్తాడు రాజ్యమేలగా యేసురాజుగా
తెస్తాడు తెస్తాడు నిత్యానందం మోములపైకి తెస్తాడు
ఆకలిదప్పికలు ఉండనే ఉండవు - వ్యాధి బాధలు అసలే ఉండవు
జీవమునియ్యగ జీవాహారమై - జీవాధిపతిగా
ప్రతి వ్యాధిని నిర్మూలించగా పరమ వైద్యునిగా

1. పెండ్లి కుమారుడై సంఘ వధువుకై - సిద్ధపరచబడిన పరిశుద్ధ జనావళికై
తన రక్తము క్రయముగా చెల్లించి - శుద్ధాత్మతో వారిని ముద్రించి
రక్షించిన తన ప్రజలను తీసుకుపోగా - విడిపించినా నరులను తీసుకుపోగా

||వస్తాడు||

2. రవి కోటి తేజుడై రాజు రాజాధిరాజై - తూర్పున పుట్టిన మెరుపు
పడమరకేగు రీతి నెమ్మదిగుందని లోకులు తలచి
భయమెందుకు లే అనుకొనగా - ఊహించని గడియలో వస్తాడేసు
పరిశుద్ధుల కన్నీటిని తుడిచివేయగా

కలకాలం ఉంటాయా కష్టాలు ఏదో ఒకనాడు విడిపించగా యేసు వస్తాడు

219

ప : వాడిపోకముందే నన్ను వాడుకో - పొద్దు వాలిపోకముందే నన్ను వాడుకో
వాడుకో యేసయ్యా - నీ కాడి నే మోస్తా (2)

1. నీవిచ్చిన యవ్వన బలము నిర్వీర్యము కాకముందే
నాకున్న సంపదలన్నీ రెక్కలొచ్చి పోకముందే (2)

||వాడుకో||

2. నీవిచ్చిన జీవితానికి వెలుగులింక పోకముందే
నా బ్రతుకు యాత్రకు చీకటింక రాకముందే (2)

||వాడుకో||

3. నీవిచ్చిన ప్రాణము దేహాన్ని వీడకముందే
నా దినముల పరిమాణం సంపూర్ణం కాకముందే (2)

||వాడుకో||

4. నీవిచ్చిన ఆరోగ్యం ఆవిరిగా మారకముందే
నాకున్న అవకాశం చేజారి పోకముందే (2)

||వాడుకో||

220

ప : వాదములేల అందరికీ దైవము యేసే వాదములేల

1. రాజుల రారాజు ప్రభువుల ప్రభువు - దేవాది దేవుండు దైవము నరుడు

||వాదము||

2. తన చేతి పనులేగా మనుజులెల్లరును - తల్లి, తండ్రియు, గురుడు దైవము తానే ||

వాదము||

3. దివి నుండి భువులోనికి దిగివచ్చినాడు - పాపులను రక్షింప ప్రాణమిచ్చెను

||వాదము||

4. జీవుల బ్రోచేటి జీవ ప్రధాత - జీవింపజేసెను జీవమిచ్చెను ||

వాదము||

5. ప్రతి చోట తానుండి ప్రత్యక్షమయ్యే - ప్రతివాని హృదిలోన పలుకుచుండే

||వాదము||

6. పరమందు ధరయందు పాతాళమందు - ప్రాణులలో ప్రేతలలో లేరు తనసాటి

||వాదము||

7. నిన్ను నన్ను బిలచుచు నిలచి యున్నాడు - మనసు వాకిలి దెరచి మారలుమన్నాడు

||వాదము||

221

ప : వినుమా సువార్తనూ క్రీస్తేసు వార్తను
శుభవార్తను సమాధాన వార్తను విమోచన వార్తను

1. ఆది యందు వాక్యముండెను వాక్యమే దేవుడై యుండెను
కృపసత్య సంపూర్ణుడుగా శరీరము దాల్చెను క్రీస్తేసే

కోరస్ : అ: ప: చెప్పబడెన్ బైబిల్ గ్రంథమందు - నెరవేరెన్ క్రీస్తు యేసునందు

2. పాప పరిహారం చేయబడెను యేసుక్రీస్తు శిలువ యందు
పాపపు ముల్లు విరువబడెను క్రీస్తేసు పునరుత్థానమందు ||
చెప్పబడెన్ ||

3. బలులర్పించను పని ఇకలేదు పస్కా పశువు బలి అయెనుగా
జపతపములతో పని ఇకలేదు క్రీస్తే రక్షణకాధారము || చెప్పబడెన్ ||

222

ప :   విడువని దేవుడ నీవే మా మంచి యేసయ్య
పాపికి ఆశ్రయపురము నీవే మెస్సయ్యా
ప్రేమించుటకు- క్షమియించుటకు - రక్షించుటకు అర్హుడ నీవే

అ: ప: యేసయ్యా.. యేసయ్యా.. యేసయ్యా.. యేసయ్యా

1. నలువది సంవత్సరములు - మా పితరుల నడిపిన దేవా - అరణ్యమార్గమైన అన్నీ నీవైనావు - జీవాహారమై ఆకలి తీర్చావు - పగిలే బండపై దాహము తీర్చావు ||యేసయ్యా ||
2. ఇత్తడి సర్పము వోలె – పైకెత్తబడినావు - నిన్ను చూచినవారు ఆనాడు బ్రతికారు - సిలువలో ప్రేలాడే నీ దరి చేరిన - జనులందరు నేడు నిత్యము బ్రతికెదరు ||యేసయ్యా ||

223

ప :   వెండి బంగారాలకన్న మిన్నయైనది - యేసుప్రేమ నాయేసు ప్రేమ
లోకజ్ఞానముకు మించిన ప్రేమ - లోకస్తులు ఎవరు చూపలేని ప్రేమ

1. లోకమునకు వెలుగైన ప్రేమ - లోకమును వెలిగించిన ప్రేమ
లోకులకై కరిగిపోయిన ప్రేమ - లోకాన్ని జయించిన ప్రేమ
యేసుప్రేమ - శాశ్వత ప్రేమ - హల్లెలూయా మహదానందమే

||వెండి||

2. ఏ స్థితికైనా చాలిన ప్రేమ - నీ పరిస్థితిని మార్చగల ప్రేమ
నీకు బదులు మరణించిన ప్రేమ - చిరజీవము నీ కొసగే ప్రేమ
యేసుప్రేమ - శాశ్వత ప్రేమ - హల్లెలూయా మహదానందమే

||వెండి||

224

ప :   వెళ్ళెదం శ్రేష్ట దేశం నిజము - ఉండెదం ప్రభుతోనే నిత్యము
పరలోక దేశము ఉత్తమం - మన దేశం అతి ఉత్తమం

1. తండ్రికోరికయే - మన కొకరాజ్య మివ్వ
లోక సృష్టి క్రితము యేర్పాటైన పట్టణం

||వెళ్ళెదం||

2. అద్భుత నగరమది - ప్రభు నిర్మించినది
దృఢమైన పునాది స్థిరపరచబడినది

||వెళ్ళెదం||

3. పరమ స్వభావముతో - నిర్మించబడిన
పవిత్ర నగరమది - నీతికి స్థానమది

||వెళ్ళెదం||

4. నిరంతర రాజ్యమది - యుగంబు లుండునది
నిత్యముండెదరచట - ఏర్పరచబడినవారు

||వెళ్ళెదం||

5. ప్రభుని చూచెదము - ఆనంద మొందెదము
ప్రభుతో సమానముగా - మన ముండెదమచట

||వెళ్ళెదం||

225

ప : వేకువనే లేచి యేసయ్య పాదాలు పట్టి
ఎలుగెత్తి ఏడ్చి కన్నీళ్ళతో పాదాలు తుడిచి

అ: ప: ఆరాధనా ఆరాధనా నాకన్న తండ్రి ఆరాధన
ఆరాధనా ఆరాధనా నా యేసురాజుకు ఆరాధన

1. మూడవ ఝామున లేచి మోకాళ్ళను వంచి - చేతులెత్తి స్తుతి చేసి నన్ను
నేను మరచిపోయి - యేసుని సేవించుట కన్నా ఏమున్నది నాకు
యేసయ్య చెంత నాకు చింత లేనే లేదుగా

||ఆరాధనా||

2. పేరుపెట్టి నన్ను పిలిచి పాత బ్రతుకు మార్చివేసి - దాచబడిన ధనమును
ఇచ్చి ఊహించని మేలు చేసి - యేసు పాట పాడుట కన్నా ఏమున్నది నాకు
యేసయ్య పాటలే నా జీవజలపు ఊటలు

||ఆరాధనా||

226

ప :   వేటకాని ఊరిలో నుండి నా ప్రాణాన్ని రక్షించావు
బలమైన రెక్కల క్రింద నాకు ఆశ్రయం ఇచ్చావు
లేదు లేదయ్యా వేరే ఆధారం - నా దుర్గమా నా కేడెమా
లేనే లేదయ్యా - నా శృంగమా - నా శైలమా

ఆ: ప: ఆరాధన ఆరాధన నా తండ్రి నీకే ఆరాధన
ఆరాధన ఆరాధన నా యేసు నీకే ఆరాధన

1. రాత్రివేళ భయమైనా పగటివేళ బాణమైనా
లోకము నన్నేమి చేయదు - ఏ తెగులు సమీపించదు ||
లేదు ||

2. వేయిమంది పడిపోయినా - పదివేల మంది కూలిపోయినా
అపాయం రానే రాదు - నా గుడారాన్ని సమీపించదు ||
లేదు||

3. మార్గంలో కాపాడుటకు నీ దూతలను ఏర్పరిచావు
ఏ రాయి తగులకుండా ఎత్తి నన్ను పట్టుకొందువు
||లేదు ||

227

ప :   శక్తి చేత కాదనెను - బలముతోనిది కాదనెను
నా ఆత్మద్వారా దీని చేతునని – యేసయ్య సెలవిచ్చెను (2)

1. ఓ గొప్ప పర్వతమా - జెరుబ్బాబెలునడ్డగింపను
ఎంత మాత్రపుదానవు నీవసెను - చదును భూమిగ మారెదవు

॥శక్తి॥

2. ఓ ఇశ్రాయేలు విను - నీ భాగ్యమెంత గొప్పది
యేసయ్య రక్షించిన నిన్ను - బోలిన వారెవరు

॥శక్తి॥

228

ప : శిలనైన నన్ను శిల్పివై మార్చావు - నాలోని ఆశలు విస్తరింపజేశావు
నీ ప్రేమ నాపై కుమ్మరించుచున్నావు
నీ ప్రేమే నా ఊపిరి నీ ప్రేమే నా కాపరి

1. మోడు బారినా నా జీవితం - నీ ప్రేమతోనే చిగురుంప చేశావు
నీ ప్రేమ అభిషేకం నా జీవిత గమ్యం - వర్ణించలేను - లెక్కించలేను

॥శిల॥

2. ఏ విలువ లేని ఆభాగ్యుడను నేను - నీ ప్రేమ చూపి విలువనిచ్చి కొన్నావు
నా యెడల నీకున్న తలంపులు విస్తారములు - నీ కొరకే నేను - జీవింతు
ఇలలో ॥శిల॥

3. ఊహించలేను నీ ప్రేమ మధురం - నా ప్రేమ మూర్తి నీకే నా వందనం
నీ ప్రేమే నా కాధారం - నీ ప్రేమే నా జీవిత లక్ష్యం
నీ ప్రేమ లేకుండా నేనుండలేను ॥శిల॥

229

ప : శ్రేష్టమైన నామం - శ్రీ యేసుని నామం
దివ్యమైన నామం - దివి చేర్చెడి నామం

1. భక్తులు కూడి రక్తితో పాడి - పొగిడేటి క్రీస్తు నామం
శక్తిని యిచ్చి ముక్తిని చేర్చే - దేవదేవుని నామం

॥శ్రేష్ట॥

2. ఇరుకులలో ఇబ్బందులలో - వేడిన వినేటి నామం
తండ్రి అని పిలిచిన పలికేటి నామం - మహిమాన్విత శ్రీ యేసుని నామం

॥శ్రేష్ట॥

3. బాధితులకు పీడితులకు - ఆశ్రయమిచ్చే ఘననామం
దీనులకు దుఃఖితులకు - ఆశ్రయస్థానం ఈ నామం

॥శ్రేష్ట॥

4. అన్ని నామముల కన్నను - మిన్నయైనది యేసు నామం
అన్ని కాలంబులలో - పూజనీయమైనది ఈ నామం

॥శ్రేష్ట॥

230

ప : సమర్పణ చేయుము ప్రభువునకు - నీ దేహము ధనము సమయమును

1. అబ్రామును అడిగెను ప్రభువపుడు - ఇస్సాకును అర్పణ ఇమ్మనెను.

నీ బిడ్డలన్ సేవకు నిచ్చెదవా – నీవిచ్చెదవా ||సమర్పణ||

2. ప్రియము దేవునికి హేబెలు బలి - హేయము కయీనుని అర్పణము

కళంకము కల్మష మంటనివి - నీ విచ్చెదవా ||

సమర్పణ||

3. అయిదు రొట్టెలు చేపలు రెండు - అయిదు వేలకు ఆహారముగా

అర్పించే నా బాలు డాకటి వేళ – అట్లిచ్చెదవా ||

సమర్పణ||

4. ప్రభుని ప్రేమించిన పేదరాలు - కాసులు రెండిచ్చెను కానుకగా

జీవన మంతయు దేవుని కిచ్చెన్ - నీ విచ్చెదవా ||సమర్పణ||

5. నీ దేహము దేవుని ఆలయము - నీ దేవుడు మలిచిన మందిరము

సజీవ యాగముగా నీ విచ్చెదవా - నీ విచ్చెదవా ||

సమర్పణ||

231

ప : సదాకాలము ఉన్నానని - సహాయకుడను నేనేనని

అ.ప. : వాగ్దానము చేసిన నీవు మాట తప్పవు

నా ప్రియుడా యేసూ నను విడిచిపెట్టవు

1. చిక్కటి చీకటులు చుట్టు ఆవరించినా - చిక్కులు ఎక్కువై విసిగించినా
ఒక్కనిమిషము విడిచిపెట్టను - పక్కనుండి అన్నీ సరిచేస్తానని

||సదా ||

2. ఆశలు అడుగంటి ఆత్మ నీరసించినా - ఆగని దు:ఖము ఆవరించినా
ఆలకించుచు ఆర్తధ్వనులను - ఆదరించువాడను నేనున్నానని

||సదా ||

3. అన్యుల యుక్తిలో పడి మోసపోయినా - అంతయు కోల్పోయి కృంగిపోయినా
అంతకంతకు వృద్ధిచేయుచు - అద్భుతాలు ఎన్నో జరిగిస్తానని

||సదా ||

232

ప : సజీవుడేసుని రక్తములో - కడుగబడిన జనమా
సమాధి గెలిచిన దేవునిచే - నాటబడిన వనమా

అ.ప. : యువజనమా యేసులో - బలపడుమా జడియకుమా
యేసుకై పరుగిడుమా

1. జీవితకాలం స్వల్పం యవ్వనమెంతో శ్రేష్టం
నీ యవనబలం యేసుకై వాడిన జీవితమే ఫలవంతం

||సజీవు ||

2. ఆకర్షించే లోకం ఆశల నాశనకూపం
లోకాశలను జయించుచు సాగిన చేరెదవు పరలోకం

||సజీవు ||

3. దేవుని తోటయే సంఘం పనిచేయుట నీ ధర్మం
నీ వరములను రెట్టింపు చేసిన పొందెదవు బహుమానం

॥సజీవు॥

233

ప : సర్వకృపానిధియైన ప్రభువా - సర్వము స్తుతియింతును
శ్రమకాలమైన మరణకాలమైనా - నిను నేను స్తుతియింతును
మనసారా నే పాడెదన్

1. దారి తప్పి నేను తిరుగుతున్న వేళలో - ప్రేమించి రక్షించితివే
మరణ బంధకములో పడియున్న నన్ను - కరుణించి కాపాడితివే
నీ ప్రేమ మధురం - నీ ప్రేమ అమరం వర్ణింప నా తరమా

॥సర్వ॥

2. ఆనాటియోబు శోధనకు గురియై - ఉన్న ఆ వేళలలో
అభయము నిచ్చి ఆదరణ నొసగి - ఆనందం ఇచ్చితివే
నీ ప్రేమ మధురం-నీ ప్రేమ అమరం వర్ణింపనా తరమా

॥సర్వ॥

234

ప : సజీవమైన రాళ్ళు దేవుని సాక్ష్యాలు
ప్రత్యేకమైన జనముగా దేవుని స్వాస్థ్యముగా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ఆమేన్

1. మనుష్యులు మమ్ము ద్వేషించినా - మనసులు బహు బాధించినా

విసర్జించబడి వెలివేయబడి ఆత్మీయ మందిరమైతిమి
సంతోషమే సమాధానమే ఆనందమే మనకు

||సజీ||

2. ఉన్నవి మరి రానున్నవైన - శ్రమలు పరిశోధనలైనా
జయించుట కొరకు అభిషేకమిమ్ము దహించు అగ్నితో నింపుము
సజీవుడా ఉన్నవాడా అనువాడవు నీవు

||సజీ||

235

ప : సర్వశక్తుడైన యేసు నాతో ఉండగా
దివ్యమైన సన్నిధి నాచుట్టు నిండగా

అ.ప. : నిరీక్షణతో సాగెద ఎంత దూరమైనా
సమీపించనీయక చింత లేశమైనా

1. ఆకాశం మబ్బులతో నిండిపోయినా
ఆవేదన గుండెలనే పిండివేసినా ॥
నిరీక్షణ॥

2. అలసటతో నా దేహం బండబారినా
కదలనని పాదములు మొండికేసినా ॥ నిరీక్షణ॥

3. సేదదీర్చు సెలయేర్లు ఎండిపోయినా
ఆదరించు ఆదరించు స్నేహితులు విడిపోయిన ॥ నిరీక్షణ॥

ప :   సమయమిదే సమయమిదే - సంఘమా సమయమిదే
సీయోనులో చేరుటకు - సంఘమా సమయమిదే

1. చూడుము భూమి మీద - పాప చీకటి క్రమ్మియున్నది
జ్యోతివలె జీవించు - జీవ వాక్యం పట్టుకొని

||సమ||

2. ధూళి దులుపుకొనుము - నీ మెడకట్లు విప్పుకొనుము
సుందరమైన వస్త్రము - వేగమె ధరించి సిద్ధపడుము

||సమ||

3. నిలువుము సత్యముకై - సువార్తకై పోరాడుము
సేవను చేసి నీవు - త్యాగము చేయుము ప్రాణమును

||సమ||

4. సీయోను శత్రువులు - సిగ్గుపడుదురు నిశ్చయముగా
సీయోను నీ పరుగు తుద - ముట్టించుము త్వరితముగా

||సమ||

5. సీయోనులో వశించు - సర్వశక్తుడు నీ ద్వారా
శోధింప ఈ దినము - మార్పు నొందుము స్పటికముగ

||సమ||

6. పిలుపుకు తగినట్లుగా - నీవు నడువుము ప్రభుయేసుతో
ప్రేమలోనే నిలువుము - నిత్యజీవము చేపట్టుము

||సమ||

7. సీయోను రారాజు - నిన్ను చూచి ఏతెంచెదరు
మహిమగల కిరీటము నీకు ఆయన ఇచ్చెదరు

||సమ||

237

ప : సర్వ చిత్తంబు నీదేనయ్యా - స్వరూపమిచ్చు కుమ్మరివే
సారెపైనున్న మంటినయ్యా - సరియైన పాత్రన్ చేయుమయ్యా
సర్వేశ్వరా నే రిక్తుండను - సర్వదా నిన్నే సేవింతును

1. ప్రభూ! సిద్ధించు నీ చిత్తమే - ప్రార్థించుచుంటి నీ సన్నిధి (2)
పరికింపు నన్నీ దివసంబున - పరిశుభ్రమైన హిమము కన్నా
పరిశుద్ధున్ జేసి పాలింపుమా - పాపంబు పోవ నను కడుగుమా

||సర్వ||

2. నీ చిత్తమే సిద్ధించు ప్రభూ - నిన్నే ప్రార్థింతు నా రక్షకా (2)
నీఛమౌ గాయముల చేతను - నిత్యంబు కృంగి అలసియుండ
నిజమైన సర్వ శక్తుండవే - నీ చేత పట్టి నన్ రక్షింపుమా

||సర్వ||

3. ఆత్మ స్వరూప నీ చిత్తమే - అనిశంబు చెల్లు ఇహ పరమున (2)
అధికంబుగా నన్ నీ ఆత్మతో - ఆవరింపుమో నా రక్షకా
అందరు నాలో క్రీస్తుని జూడ - ఆత్మతో నన్ను నింపుము దేవా

||సర్వ||

238

ప : సాక్ష్యమిచ్చెద మన స్వామి యేసు దేవుడంచు
సాక్ష్యమనగా గనిన వినిన సంగతులను దెల్పుటయే (2)
సాక్ష్య మిచ్చు కొరకు నన్ను స్వామి రక్షించె నంచు

1. దిక్కు దెసయు లేని నన్ను దేవుడెంతో కనికరించి (2)
మక్కువతో నాకు నెట్లు మనశ్శాంతి నిచ్చినడో

||సాక్ష్య||

2. పల్లెటూళ్ళ జనుల రక్షణ భారము నా పైని గలదు (2)
పిల్లలకును బెద్దలకును బ్రేమతో నా స్వానుభవము

||సాక్ష్య||

3. బోధ చేయలేను వాద ములకు బోను నాక దేల (2)
నాధు డేసు ప్రభుని గూర్చి నాకు దెలసినంత వరకు

||సాక్ష్య||

4. పాపులకును మిత్రుడంచు బ్రాణ మొసగి లేచెనంచు (2)
బాపముల క్షమించు నంచు బ్రభుని విశ్వసించు డంచు

||సాక్ష్య||

5. చోరులైన జారులైనా చారు లైన నెవ్వరైన (2)
ఘోరపాపులైన క్రీస్తు కూర్మితో రక్షించు నంచు

||సాక్ష్య||

6. పరమత దూషణము లేల పరిహసించి పలుకు టేల (2)
ఇరుగు పొరుగు వారి కెల్ల యేసు క్రీస్తు దేవుడంచు

||సాక్ష్య||

7. ఎల్లకాల మూరకుండ నేల యాత్మ శాంతి లేక (2)
తల్లడిల్లు వారలకును తండ్రి యేసు క్రీస్తు ప్రభువు పేర

||సాక్ష్య||

239

ప : సిల్వలో నాకై కార్చెను - యేసు రక్తము
శిలనైన నన్ను మార్చెను - యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము
అమూల్యమైన రక్తము - యేసు రక్తము

1. సమకూర్చు నన్ను తండ్రితో - యేసు రక్తము - సంధి చేసి చేర్చును - యేసు రక్తము - యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - ఐక్య పరచును తండ్రితో – యేసు రక్తము

|| సిల్వలో ||

2. సమాధాన పరచును - యేసు రక్తము - సమస్యలన్ని తీర్చును - యేసు రక్తము - యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - సంపూర్ణ శాంతి నిచ్చును – యేసు రక్తము

|| సిల్వలో ||

3. నీతి మంతులుగా చేయును - యేసు రక్తము - దుర్నీతి నంత బాపును - యేసు రక్తము - యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - నిబంధన నిలుపును రక్తము - యేసు రక్తము

|| సిల్వలో ||

4. రోగములను బాపును - యేసు రక్తము - దురాత్మల పారద్రోలును - యేసు రక్తము - యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - శక్తి బలము నిచ్చును – యేసు రక్తము

|| సిల్వలో ||

240

ప : స్థిరపరచువాడవు బలపరచువాడవు
పడిపోయిన చోటే నిలబట్టువాడవు
ఘనపరచువాడవు హెచ్చించువాడవు
మా పక్షము నిలిచి జయమిచ్చువాడవు (2)

అ: ప: ఏమైనా చేయగలవు కథ మొత్తం మార్చగలవు
నీ నామముకే మహిమంతా తెచ్చుకొందువు (2)
యేసయ్య.. యేసయ్య .. నీకే నీకే సాధ్యము (2)

1. సర్వకృపానిధి మా పరమ కుమ్మరి - నీ చేతిలోనే మా జీవమున్నది (2)
మా దేవా నీ ఆలోచనలన్నీ ఎంతో గొప్పవి
మా ఊహకు మించిన కార్యములెన్నో - జరిగించుచున్నవి (2) ||ఏమైనా||

2. నీ ఆజ్ఞ లేనిదే ఏదైన జరుగునా ? నీ కంచే దాటగ శత్రువుకు సాధ్యమా ? (2)
మా దేవా నీవే మాతోడుంటే అంతే చాలును
అపవాది తలచిన కీడులన్నీ - మేలైపోవును (2) ||ఏమైనా||

241

ప : సీయోను పాటలు సంతోషముగా - పాడుచు సీయోను వెల్లుదము (2)

1. లోకాన శాశ్వతానందమేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు (2)
పొందవలె నీ లోకమునందు - కొంతకాలమెన్నో శ్రమలు (2)

||సీయోను||

2. ఐగుప్తును విడచినట్టి మీరు - అరణ్యవాసులే ఈ ధరలో (2)
నిత్యనివాసము లేదిలలోన - నేత్రాలు కానానుపై నిల్పుడి (2)

||సీయోను||

3. మారాను పోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసియున్ననేమి (2)
నీ రక్షకుండగు యేసే నడుపును - మారని తనదు మాట నమ్ము (2)

||సీయోను||

4. ఐగుప్తు ఆశలనన్నియు విడిచి - రంగుగ యేసుని వెంబడించి (2)
పాడైన కోరహు పాపంబుమాని - విధేయులై విరాజిల్లుడి (2)

||సీయోను||

5. ఆనందమయ పరలోకంబు మనది - అక్కడనుండి వచ్చునేసు (2)
సీయోను గీతము సొంపుగ కలసి - పాడెదము ప్రభుయేసుకు జై (2)

||సీయోను||

242

ప :   సువార్త దళం విజయ ధ్వజం ఎత్తుము నేడే
ప్రభుయేసునందు నడువ సాగము నేడే

1. ఇనుప గడియలారా మీరు ఎదిరింతురా - ఇత్తడి తలుపులారా మీరు
మూసుకుందురా - ఇనుపగడియలు - ఇత్తడి తలుపులు తెరువబడి
సువార్త దళం సాగు ముందుకు

|| సువార్త ||

2. పురాతన తలుపులారా లేచి నిలువుడి - మహిమగల రాజు మీలో
ప్రవేశించును - వెలుగు కలుగును - జీవమబ్బును
రారాజై మిమ్ములను నిత్యమేలును

|| సువార్త ||

3. మహిమ గల యీ రాజు ఎవ్వరందురా - సర్వశక్తిమంతుడగు శ్రీ యేసుడే
మృత్యుంజయుడు - పాపుల రక్షకుడు - నీ కొరకై దివిని విడిచి భువికి వచ్చెను

|| సువార్త ||

4. యువతి యువకులారా మీరు ధ్వజము నెత్తుడి - సువార్త చాటు భారమిక
మీదే యెరుగుడి - మిషనులు వద్దు - గ్రూపులు వద్దు
క్రీస్తు ప్రేమ బంధముతో సాగు ముందుకు ||
సువార్త ||

243

ప :   స్తుతి సింహాసనాసీనుడా - యేసు రాజా దివ్య తేజా

1. అద్వితీయుడవు పరిశుద్ధుడవు - అతి సుందరుడవు నీవే ప్రభూ
నీతి న్యాయములు నీ సింహాసనాధారం
కృపా సత్యములు నీ సన్నిధానవర్తులు ||
స్తుతి||

2. బలియు అర్పణ కోరవు నీవు - బలియైతివి నా దోషముకై
నా హృదయమే నీ ప్రియమగు ఆలయం
స్తుతియాగమునే చేసెద నిరతం ||
స్తుతి||

3. బూరధ్వనులే నింగిలో మ్రోగగా - రాజధిరాజ నీవే వచ్చువేళ
సంసిద్ధతతో వెలిగే సిద్దెతో - పెండ్లి కుమరుడా నిన్నెదుర్కొందును ||
స్తుతి||

244

ప : సేనాధిపతియైన ప్రభువునకు - ఘనత మహిమ కలుగుగాకా
అద్భుతమే ప్రభు ప్రేమ మనకు - అది గ్రహించి సంతసింతుము

అ: ప: జయక్రీస్తు ముందు వెళ్ళుచు - జయమందు నడిపించును
జయగీతములు మనము పాదెదము - జయ జండా యెత్తుదము
జయము హల్లెలుయా – తన (యేసు) నామముకు

1. తల్లి మరచినా నేను మరువను - దిక్కులేకుండ మిమ్ము విడువనని
అభయమిచ్చి నన్ను ఆదరించును - యెప్పుడు నాకు మంచియేగా

||జయ||

2. కాపరి లేని గొర్రెలకు - మంచి కాపరి యేసేగా
మనోహర స్వరమున్ వెంబడించిన - నీతి మార్గము చూపించు

||జయ||

3. శత్రువుకోట పడగొట్టగా - సత్యము నిత్యము నిలబడగా
సాతాను సేనా భయపడగా - స్తుతిగీతము పాడుదము

||జయ||

4. ముడతయు కళంకము పోగొట్ట - ప్రభువు మనలను కడుగునుగా (2)
రాకడలో ఎత్తబడువారుగా - యేసుతో పోవుదము (2)

||జయ||

5. ప్రభువునందు మృతినొందిన - ప్రజలు ధన్యులనియెను
ప్రయాసములు మాని వారు - విశ్రాంతి నొందెదరు

||జయ||

245

ప : సొంతమైపోవాలి నా యేసుకు - మిళితమై పోవాలి నా ప్రియునితో
సొంతమై మిళితమై యేసుతో ఏకమై
ఎగిరి వెళ్లి పోవాలి నా రాజుతో - లీనమై పోవాలి ఆ ప్రేమలో

1. నా ప్రియుడు నా కొరకు చేతులు చాచి - నా వరుడు కలువరిలో
బలియాయెను
బలి అయిన వానికే నా జీవితం - అర్పించుకొనుటే నా ధర్మము

ధర్మము.. ధర్మము.. యేసుతో జీవితం ||
సొంతమై||

2. పరదేశిగా నేను వచ్చానిలా - తన ప్రేమ కీర్తిని చాటాలని
ప్రియుని కోసమే బ్రతికెదను - కాపాడుకొందును సౌశీల్యము
ప్రభువు కోసమే బ్రతికెదను - కాపాడుకొందును నా సాక్ష్యము
యేసుతో జీవితం పరమున శాశ్వతం ||
సొంతమై||

246

ప : సోలిపోవలదు మనస్సా సోలిపోవలదు
నిను గని పిలచిన దేవుడు విడిచిపోతాడా (2)

1. ఇక్కట్టులు ఇబ్బందులు నిన్ను - చుట్టుముట్టిననూ (2)
ప్రియుడు నిన్ను చేరదీసిన - ఆనందం కాదా (2) ||
సోలి||

2. శోధనలను జయించినచో - భాగ్యవంతుడవు (2)
జీవ కిరీటం మోయువేళ - ఎంతో సంతోషము (2) ||
సోలి||

3. వాక్కు ఇచ్చిన దేవుని నీవు - పాడి కొనియాడు (2)
తీర్చి దిద్దే ఆత్మ నిమ్మని - చేర ప్రార్థించు (2) ||
సోలి||

247

ప : హల్లెలూయ స్తుతి మహిమ
ఎల్లప్పుడు దేవుని కిచ్చెదము (2)
ఆ... హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా (2)

1. అల సైన్యములకు అధిపతియైన - ఆ దేవుని స్తుతించెదము (2)
అల సంద్రములను దాటించిన - ఆ యేసయ్యను స్తుతించెదము (2)
||హల్లెలూయ||

2. ఆకాశమునుండి మన్నాను పంపిన - దేవుని స్తుతించెదము (2)
బండనుండి మధుర జలమును పంపిన - ఆ యేసయ్యను స్తుతించెదము (2)
||హల్లెలూయ||

పల్లవులు

248

గొప్పదేవుడు మనకున్నాడు ||4||
గొప్ప నామము యేసు నామము ||4||
గొప్ప వాక్యము మనకున్నది ||4||
గొప్ప నిరీక్షణ మనకున్నది ||4||
చప్పట్లు కొట్టి స్తుతించెదము ||4||

హల్లెలూయా హల్లెలూయా ||4||

ప : శ్రీ యేసుతోనొక చిన్న మాట చిక్కుదీర్చును ॥2॥
ఏ బాధ యందైనా - ఏ కష్టమందైనా - శ్రీ యేసుతోనొక చిన్నమాట చిక్కు దీర్చును

1. నా మిత్రులిపుడు శత్రువులైన తరిమినానేమి - ఒకప్పుడు నాతో బాగున్న వారట్లులేకున్న - నా యేసు కెరిగింతున్ నాకిచ్చు ఆదరణ
శ్రీ యేసుతో నొక చిన్న మాట చిక్కు దీర్చును
||శ్రీ యేసు||

2. అంధకార బంధురంబవు రేయందైనా - ఎన్ని కష్ట దుఃఖ బాధల్ నన్ను నోకినా నా యేసు కెరిగింతున్ నాకిచ్చు ఆదరణ - శ్రీ యేసుతో నొక చిన్న మాట చిక్కు దీర్చును
||శ్రీ యేసు||

249

ప : చుట్టాబీడీ సిగరెట్టు - నరకములోనికి నిను నెట్టు - కల్లుసారా గంజాయి నరకములోనికి నిను నెట్టు - బీరు సారా గంజాయి - నరకములోనికి నిను నెట్టు - కన్నులు తెరచి కనిపెట్టు - నీ జీవితమంతా కంపు కొట్టు
చుట్టాబీడీ ....

1. సరదాగానే మొదలుపెట్టి - మానేస్తానని ఒట్టు పెట్టి
కోరిక దయ్యం నిన్ను పట్టి - కాల్చేస్తావు పెట్టెకి పెట్టి

చుట్టాబీడీ ....||చుట్టాబీడీ||

2. గుప్పుగుప్పున పీల్చేస్తావు - గుండె కాయనే కాల్చేస్తావు

మరణం వస్తే ఏంచేస్తావు - నరకబాధనే రుచి చూస్తావు

చుట్టాబీడీ ....||చుట్టాబీడీ||

3. మానేయాలని అనుకుంటే - మోక్షంలో చేరాలంటే

ఉన్నది యేసుని మార్గం ఒకటే - రక్షణ దొరుకును నమ్మికంటే

చుట్టాబీడీ .... ||చుట్టాబీడీ||

250

రండి వెళ్ళెదం నా తండ్రి ఇంటికి - నా తండ్రి ఇంటికి నా తండ్రి ఇంటికి

రండి వెళ్ళెదం - నా తండ్రి ఇంటికి – అక్కడానందమానందమే

1. యేసే మార్గము - నా తండ్రి ఇంటికి - అక్కడానందమానందమే ||

రండి||

2. యేసే ద్వారము - నా తండ్రి ఇంటికి - అక్కడానందమానందమే ||

రండి||

3. యేసే కాపరి - నా తండ్రి ఇంటికి – అక్కడానందమానందమే ||

రండి||

4. దుఃఖమే లేదు - నా తండ్రి ఇంటిలో – అక్కడానందమానందమే ||

రండి||

5. చీకటే లేదు - నా తండ్రి ఇంటిలో – అక్కడానందమానందమే ||

రండి||

6. మరణమే లేదు - నా తండ్రి ఇంటిలో – అక్కడానందమానందమే ||

రండి||

7. కరువేమి లేదు - నా తండ్రి ఇంటిలో – అక్కడానందమానందమే ||

రండి||

8. యేసుని స్తుతింతుము - నా తండ్రి ఇంటిలో – అక్కడానందమానందమే

||రండి||

యేసుక్రీస్తు నామములోనే రక్షణ కలుగును.

అపో. కా 4 : 12

క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులును, ప్రవక్తలును వేసిన పునాది మీద నిజమైన సంఘము ఆదిలో కట్టబడియున్నది.

ఎఫేసీ 2 : 20

వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయ నేరడు. ఈ పునాది యేసుక్రీస్తే.

1 కొరింథీ 3 : 11

పరిశుద్ధులగు అపోస్తులులకు ఒక్కసారే అప్పగించబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెను. యూదా 1 : 3

సర్వ సత్య బోధ ఇదిగో (పరిశుద్ధాత్మ బోధ)

1. మారు మనస్సు పొందుట
2. ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుట
3. పరిశుద్ధాత్మ అను వరమును పొందుట
4. మూర్ఖులకు ఈతరము వారికి వేరై రక్షణ పొందుట
5. అపోస్తుల బోధయందును, సహవాసము నందును ఉండుట
6. రొట్టె విరుచుట అను ప్రభు రాత్రి భోజనం నందు పాలు పొందుట
7. ప్రార్థన చేయుటయందు ఎడతెగక ఉండుట

అపో. కా 2 : 37 - 42

మెస్సీయా రాకడకై సిద్ధపడుడి

(మత్తయి 24 : 44 → లూకా 21 : 34 - 36)

మెస్సీయా త్వరగా రానైయున్నాడు, సత్య వాక్యమును గైకొనుడి

అపోస్తుల బోధను అనుసరించుడి, పరిశుద్ధులుగా జీవించుడి

ప్రార్థన యందు మెలకువతో కనిపెట్టుడి, సర్వ సత్య బోధతో వధువు సంఘములో చేర్చబడుడి

క్రీస్తు శ్రమలలో పరిపూర్ణులై ఎత్తబడుటకు సిద్ధపడుడి.

ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై ఉండును గాక !

MESSIAH KINGDOM GOSPEL CHURCH

YEDITHA – 533234, MANDAPETA MANDAL, E || G || Dt,

PASTOR. N. JOSEPH, CELL: 9866704437